Here we will deal with equations with linear expressions in one variable only. Such equations are known as **linear equations in one variable**. The simple equations which you studied in the earlier classes were all of this type.

Let us briefly revise what we know:

(a) *An algebraic equation is an equality involving variables*. It has an *equality sign*. The expression on the left of the equality sign is the *Left Hand Side* (LHS). The expression on the right of the equality sign is the *Right Hand Side* (RHS).



# ఏక చరరాశిలో రేఖీయ సమీకరణాలు

అధ్యాయం 2

D3K9K1

## 2.1 పరిచయం

**బీజీయ సమాసాలు** మరియు **సమీకరణాల** గురించి కింది తరగతులలో మనం తెలుసుకున్నాం.

ఇప్పటి వరకు మనకు తెలిసిన సమాసాలకు కొన్ని ఉదాహరణలు:

$$5x,\ 2x - 3,\ 3x + y,\ 2xy + 5,\ xyz + x + y + z,\ x^2 + 1,\ y + y^2$$

సమీకరణాలకు కొన్ని ఉదాహరణలు: $5x = 25$, $2x - 3 = 9$, $2y + \frac{5}{2} = \frac{37}{2}$, $6z + 10 = -2$

సమాసాలలో లేని 'సమానత్వపు గుర్తు (=) ను సమీకరణాలలో ఉపయోగిస్తాం అనే విషయాన్ని మనం గుర్తుకు తెచ్చుకోవాలి.

పైన ఇవ్వబడిన సమాసాలలో చాలావాటిలో ఒకటి కంటే ఎక్కువ చరరాశులున్నాయి. ఉదాహరణకు $2xy + 5$ లో రెండు చరరాశులున్నాయి. అయితే మనం సమీకరణాలను రూపొందించడానికి సమాసాలలో ఒకే చరరాశికి పరిమితం అవుతాం. అంతేకాక, మనం ఉపయోగించే సమాసాలు రేఖీయం. అనగా సమాసంలోని చరరాశి యొక్క గరిష్ఠ ఘాతాంకం 1.

$$2x,\ 2x + 1,\ 3y - 7,\ 12 - 5z,\ \frac{5}{4}(x - 4) + 10 \text{ లు రేఖీయ సమాసాలు}$$

$x^2 + 1$, $y + y^2$, $1 + z + z^2 + z^3$ (చరరాశి యొక్క గరిష్ఠ ఘాతాంకం $> 1$) లు రేఖీయ సమాసాలు **కావు**.

ప్రస్తుతం మనం ఒకే చరరాశి గల రేఖీయ సమీకరణాలను గూర్చి చర్చిద్దాం. అటువంటి సమీకరణాలను **ఏక చరరాశిలో రేఖీయ సమీకరణాలు** అంటారు. గత తరగతులలో మనం నేర్చుకున్న సామాన్య సమీకరణాలన్నీ ఇలాంటివే.

మనం నేర్చుకున్న విషయాలను సంక్షిప్తంగా గుర్తుచేసుకుందాం:

(a) *చరరాశులతో కూడిన సమానత్వాన్ని బీజీయ సమీకరణం అంటారు.* ఇది సమానత్వపు గుర్తును కలిగి ఉంటుంది. సమానత్వపు గుర్తుకు ఎడమవైపున ఉన్న సమాసాన్ని ఎడమ చేతివైపు (LHS) అని, కుడివైపున ఉన్న సమాసాన్ని కుడిచేతివైపు (RHS) అని అంటారు.



(b) In an equation the *values of the expressions on the LHS and RHS are equal*. This happens to be *true* only for certain values of the variable. These values are the **solutions** of the equation.

> $x = 5$ is the solution of the equation $2x - 3 = 7$. For $x = 5$,
> LHS $= 2 \times 5 - 3 = 7 =$ RHS
> On the other hand $x = 10$ is not a solution of the equation. For $x = 10$, LHS $= 2 \times 10 - 3 = 17$. This is not equal to the RHS

(c) *How to find the solution of an equation?*

We assume that the two sides of the equation are balanced. We perform the same mathematical operations on both sides of the equation, so that the balance is not disturbed. A few such steps give the solution.




## 2.2 Solving Equations which have Linear Expressions on one Side and Numbers on the other Side

Let us recall the technique of solving equations with some examples. Observe the solutions; they can be any rational number.

**Example 1:** Find the solution of $2x - 3 = 7$

**Solution:**

**Step 1** Add 3 to both sides.

$$2x - 3 + 3 = 7 + 3 \qquad \text{(The balance is not disturbed)}$$

or $$2x = 10$$

**Step 2** Next divide both sides by 2.

$$\frac{2x}{2} = \frac{10}{2}$$

or $$x = 5 \qquad \text{(required solution)}$$

**Example 2:** Solve $2y + 9 = 4$

**Solution:** Transposing 9 to RHS

$$2y = 4 - 9$$

or $$2y = -5$$

Dividing both sides by 2, $$y = \frac{-5}{2} \qquad \text{(solution)}$$

*To check the answer*: LHS $= 2\left(\frac{-5}{2}\right) + 9 = -5 + 9 = 4 =$ RHS (as required)

Do you notice that the solution $\left(\frac{-5}{2}\right)$ is a rational number? In Class VII, the equations we solved did not have such solutions.

(b) ఒక సమీకరణంలో *LHS, RHS* లలో ఉన్న సమాసాల విలువలు సమానం. చరరాశి యొక్క కొన్ని ఖచ్చితమైన విలువలకి మాత్రమే ఇది సాధ్యం. ఆ విలువలను సమీకరణానికి **సాధనలు** అంటారు.

> $x = 5$ అనేది $2x - 3 = 7$ సమీకరణమునకు సాధన.
> $x = 5$ వద్ద
> LHS $= 2 \times 5 - 3 = 7 =$ RHS
> మరొక విధంగా $x = 10$ అనేది సమీకరణం యొక్క సాధన కాదు. $x = 10$ వద్ద LHS $= 2 \times 10 - 3 = 17$.
> ఇది RHS కు సమానం కాదు.

(c) *ఒక సమీకరణానికి సాధన ఎలా కనుక్కుంటాం?*
సమీకరణానికి ఇరువైపులా సమానం అని అనుకుందాం. ఒక సమీకరణానికి ఇరువైపులా ఒకే రకమైన గణిత పరిక్రియలను చేస్తే ఆ సమీకరణం యొక్క సమానత్వం మారదు. ఇటువంటి కొన్ని సోపానాల ద్వారా సాధన కనుక్కుంటాం.




## 2.2 ఒక వైపున రేఖీయ సమాసం, మరోవైపున సంఖ్యలు గల సమీకరణాలను సాధించడం

సమీకరణాలను ఎలా సాధించాలో కొన్ని ఉదాహరణల ద్వారా గుర్తుకు తెచ్చుకుందాం. వాటి సాధనలు గమనించండి. అవి ఏవైన అకరణీయ సంఖ్యలు కావచ్చు.

**ఉదాహరణ 1:** $2x - 3 = 7$ యొక్క సాధనను కనుక్కోండి.

**సాధన:**

**సోపానం 1** ఇరు వైపులా 3ను కూడగా

$$2x - 3 + 3 = 7 + 3 \quad \text{(సమానత్వం మారదు)}$$

లేదా $$2x = 10$$

**సోపానం 2** ఇరు వైపులా 2 చే భాగించగా

$$\frac{2x}{2} = \frac{10}{2}$$

లేదా $$x = 5 \quad \text{(కావలసిన సాధన)}$$

**ఉదాహరణ 2:** $2y + 9 = 4$ ను సాధించుము.

**సాధన:** 9ని RHS కు పక్షాంతరం చేయగా

$$2y = 4 - 9$$

లేదా $$2y = -5$$

2చే ఇరు వైపులా భాగించగా, $$y = \frac{-5}{2} \quad \text{(సాధన)}$$

*సమాధానాన్ని సరిచూచుట:* LHS $= 2\left(\frac{-5}{2}\right) + 9 = -5 + 9 = 4 =$ RHS (కావలసినది)

సాధన $\left(\frac{-5}{2}\right)$ ఒక అకరణీయ సంఖ్య అని గమనించారా? 7వ తరగతిలో, మనం సాధించిన సమీకరణాలలో ఇటువంటి సాధనలు లేవు.

**Example 3:** Solve $\frac{x}{3}+\frac{5}{2} = -\frac{3}{2}$

**Solution:** Transposing $\frac{5}{2}$ to the RHS, we get $\frac{x}{3} = \frac{-3}{2}-\frac{5}{2}=-\frac{8}{2}$

or $\frac{x}{3} = -4$

Multiply both sides by 3, $x = -4 \times 3$

or $x = -12$ (solution)

***Check***: LHS $= -\frac{12}{3}+\frac{5}{2} = -4+\frac{5}{2} = \frac{-8+5}{2} = \frac{-3}{2} =$ RHS (as required)

Do you now see that the coefficient of a variable in an equation need not be an integer?

**Example 4:** Solve $\frac{15}{4} - 7x = 9$

**Solution:** We have $\frac{15}{4} - 7x = 9$

or $-7x = 9 - \frac{15}{4}$ (transposing $\frac{15}{4}$ to R H S)

or $-7x = \frac{21}{4}$

or $x = \frac{21}{4\times(-7)}$ (dividing both sides by – 7)

or $x = -\frac{3\times 7}{4\times 7}$

or $x = -\frac{3}{4}$ (solution)

***Check***: LHS $= \frac{15}{4}-7\left(\frac{-3}{4}\right) = \frac{15}{4}+\frac{21}{4} = \frac{36}{4} = 9 =$ RHS (as required)

## EXERCISE 2.1



Solve the following equations.

**1.** $x - 2 = 7$ **2.** $y + 3 = 10$ **3.** $6 = z + 2$

**4.** $\frac{3}{7}+x=\frac{17}{7}$ **5.** $6x = 12$ **6.** $\frac{t}{5}=10$

**7.** $\frac{2x}{3}=18$ **8.** $1.6 = \frac{y}{1.5}$ **9.** $7x - 9 = 16$

**ఉదాహరణ 3:** $\frac{x}{3}+\frac{5}{2} = -\frac{3}{2}$ ను సాధించండి.

**సాధన:** $\frac{5}{2}$ ను RHS కు పక్షాంతరం చేయగా, $\frac{x}{3} = \frac{-3}{2}-\frac{5}{2}=-\frac{8}{2}$

లేదా $\frac{x}{3} = -4$

3చే ఇరు వైపులా గుణించగా, $x = -4 \times 3$

లేదా $x = -12$ (సాధన)

**సరిచూచుట:** LHS $= -\frac{12}{3}+\frac{5}{2} = -4+\frac{5}{2} = \frac{-8+5}{2} = \frac{-3}{2} =$ RHS (కావలసినది)

ఒక సమీకరణంలో చరరాశి యొక్క గుణకం పూర్ణసంఖ్య కానవసరం లేదని నీవు గమనించావా?

**ఉదాహరణ 4:** $\frac{15}{4} - 7x = 9$ ను సాధించుము.

**సాధన:** $\frac{15}{4} - 7x = 9$

లేదా $-7x = 9 - \frac{15}{4}$ ($\frac{15}{4}$ ను R H Sకు పక్షాంతరం చేయగా)

లేదా $-7x = \frac{21}{4}$

లేదా $x = \frac{21}{4\times(-7)}$ (ఇరు వైపులా – 7చే భాగించగా)

లేదా $x = -\frac{3\times 7}{4\times 7}$

లేదా $x = -\frac{3}{4}$ (సాధన)

**సరిచూచుట:** LHS $= \frac{15}{4} - 7\left(\frac{-3}{4}\right) = \frac{15}{4}+\frac{21}{4} = \frac{36}{4} = 9 =$ RHS (కావలసినది)

## అభ్యాసం 2.1



క్రింది సమీకరణాలను సాధించండి.

**1.** $x - 2 = 7$ **2.** $y + 3 = 10$ **3.** $6 = z + 2$

**4.** $\frac{3}{7}+x=\frac{17}{7}$ **5.** $6x = 12$ **6.** $\frac{t}{5}=10$

**7.** $\frac{2x}{3}=18$ **8.** $1.6 = \frac{y}{1.5}$ **9.** $7x - 9 = 16$

**10.** $14y - 8 = 13$ **11.** $17 + 6p = 9$ **12.** $\frac{x}{3} + 1 = \frac{7}{15}$

## 2.3 Some Applications

We begin with a simple example.

Sum of two numbers is 74. One of the numbers is 10 more than the other. What are the numbers?

We have a puzzle here. We do not know either of the two numbers, and we have to find them. We are given two conditions.

(i) One of the numbers is 10 more than the other.

(ii) Their sum is 74.

We already know from Class VII how to proceed. If the smaller number is taken to be $x$, the larger number is 10 more than $x$, i.e., $x + 10$. The other condition says that the sum of these two numbers $x$ and $x + 10$ is 74.

This means that $x + (x + 10) = 74$.

or $2x + 10 = 74$

Transposing 10 to RHS, $2x = 74 - 10$

or $2x = 64$

Dividing both sides by 2, $x = 32$. This is one number.

The other number is $x + 10 = 32 + 10 = 42$

The desired numbers are 32 and 42. (Their sum is indeed 74 as given and also one number is 10 more than the other.)

We shall now consider several examples to show how useful this method is.

**Example 5:** What should be added to twice the rational number $\frac{-7}{3}$ to get $\frac{3}{7}$?

**Solution:** Twice the rational number $\frac{-7}{3}$ is $2 \times \left(\frac{-7}{3}\right) = \frac{-14}{3}$. Suppose $x$ added to this number gives $\frac{3}{7}$; i.e.,

$$x + \left(\frac{-14}{3}\right) = \frac{3}{7}$$

or $$x - \frac{14}{3} = \frac{3}{7}$$

or $$x = \frac{3}{7} + \frac{14}{3} \qquad \left(\text{transposing } \frac{14}{3} \text{ to RHS}\right)$$

$$= \frac{(3 \times 3) + (14 \times 7)}{21} = \frac{9 + 98}{21} = \frac{107}{21}.$$

**10.** $14y - 8 = 13$ **11.** $17 + 6p = 9$ **12.** $\frac{x}{3} + 1 = \frac{7}{15}$

## 2.3. కొన్ని అనువర్తనాలు

ఒక చిన్న ఉదాహరణతో మొదలు పెడదాం.

రెండు సంఖ్యల మొత్తం 74. వీటిలో ఒక సంఖ్య మరో సంఖ్యకన్నా 10 ఎక్కువ. ఆ రెండు సంఖ్యలు ఏవి?

ఇక్కడ ఒక చిక్కు ప్రశ్న ఇవ్వబడినది. ఈ సమస్యలోని రెండు సంఖ్యలూ మనకు తెలియదు. వాటిని కనుక్కోవడానికి మనకు రెండు షరతులు ఇవ్వబడ్డాయి.

(i) ఒక సంఖ్య మరో సంఖ్య కన్నా 10 ఎక్కువ.

(ii) వాటి మొత్తం 74.

దీనిని ఎలా సాధించాలో మనం 7వ తరగతిలో తెలుసుకొని ఉన్నాం. చిన్న సంఖ్యను $x$ అనుకుంటే. పెద్ద సంఖ్య $x$ కంటే 10 ఎక్కువ అనగా $x + 10$. మరో షరతు ప్రకారం ఆ రెండు సంఖ్యల మొత్తం $x + x + 10$, 74 కు సమానం.

అనగా $x + (x + 10) = 74$.

లేదా $2x + 10 = 74$

10ని RHS కు పక్షాంతరం చేయగా, $2x = 74 - 10$

లేదా $2x = 64$

ఇరు వైపులా 2చే భాగించగా, $x = 32$. రెండింటిలో ఇది ఒక సంఖ్య

$x + 10 = 32 + 10 = 42$ ఇది మరోసంఖ్య.

కావలసిన సంఖ్యలు 32 మరియు 42 (వాటి మొత్తం సమస్యలో ఇచ్చిన ప్రకారం 74 మరియు ఒక సంఖ్య మరో సంఖ్య కన్నా 10 ఎక్కువ).

ఈ పద్ధతి ఎంత ఉపయోగకరమో చూపడానికి మరికొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం.

**ఉదాహరణ 5:** $\frac{3}{7}$ రావడానికి అకరణీయ సంఖ్య $\frac{-7}{3}$ యొక్క రెట్టింపునకు ఎంత కలపాలి?

**సాధన :** అకరణీయ సంఖ్య $\frac{-7}{3}$ యొక్క రెట్టింపు $2 \times \left(\frac{-7}{3}\right) = \frac{-14}{3}$. ఈ సంఖ్యకు $x$ కలిపినట్లయితే $\frac{3}{7}$ వస్తుంది. అంటే,

$$x + \left(\frac{-14}{3}\right) = \frac{3}{7}$$

లేదా $$x - \frac{14}{3} = \frac{3}{7}$$

లేదా $$x = \frac{3}{7} + \frac{14}{3}$$ ($\frac{14}{3}$ ను RHS కు పక్షాంతరం చేయగా)

$$= \frac{(3 \times 3) + (14 \times 7)}{21} = \frac{9 + 98}{21} = \frac{107}{21}.$$

Thus $\frac{107}{21}$ should be added to $2\times\left(\frac{-7}{3}\right)$ to give $\frac{3}{7}$.

**Example 6:** The perimeter of a rectangle is 13 cm and its width is $2\frac{3}{4}$ cm. Find its length.

**Solution:** Assume the length of the rectangle to be $x$ cm.



The perimeter of the rectangle = 2 × (length + width)

$$= 2 \times \left(x + 2\frac{3}{4}\right)$$

$$= 2\left(x + \frac{11}{4}\right)$$

The perimeter is given to be 13 cm. Therefore,

$$2\left(x + \frac{11}{4}\right) = 13$$

or $$x + \frac{11}{4} = \frac{13}{2} \quad \text{(dividing both sides by 2)}$$

or $$x = \frac{13}{2} - \frac{11}{4}$$

$$= \frac{26}{4} - \frac{11}{4} = \frac{15}{4} = 3\frac{3}{4}$$

The length of the rectangle is $3\frac{3}{4}$ cm.

**Example 7:** The present age of Sahil's mother is three times the present age of Sahil. After 5 years their ages will add to 66 years. Find their present ages.

**Solution:** Let Sahil's present age be $x$ years.

We could also choose Sahil's age 5 years later to be $x$ and proceed. Why don't you try it that way?

| | Sahil | Mother | Sum |
|---|---|---|---|
| **Present age** | $x$ | $3x$ | |
| **Age 5 years later** | $x + 5$ | $3x + 5$ | $4x + 10$ |

It is given that this sum is 66 years.

Therefore, $$4x + 10 = 66$$

This equation determines Sahil's present age which is $x$ years. To solve the equation,

ఈవిధంగా $\frac{3}{7}$ రావడానికి $2 \times \left(\frac{-7}{3}\right)$ కి $\frac{107}{21}$ ని కలపాలి

**ఉదాహరణ 6:** ఒక దీర్ఘచతురస్ర చుట్టుకొలత 13 సెం.మీ. దాని వెడల్పు $2\frac{3}{4}$ సెం.మీ. అయిన దాని పొడవును కనుక్కోండి.

**సాధన:** దీర్ఘచతురస్ర పొడవు $x$ సెం.మీ. అనుకుందాం.

దీర్ఘచతురస్ర చుట్టుకొలత = 2 × (పొడవు + వెడల్పు)

$$= 2 \times (x + 2\frac{3}{4})$$

$$= 2\left(x + \frac{11}{4}\right)$$



చుట్టుకొలత 13సెం.మీ. ఇవ్వబడింది. కాబట్టి,

$$2\left(x + \frac{11}{4}\right) = 13$$

లేదా $$x + \frac{11}{4} = \frac{13}{2}$$ (ఇరు వైపులా 2చే భాగించగా)

లేదా $$x = \frac{13}{2} - \frac{11}{4}$$

$$= \frac{26}{4} - \frac{11}{4} = \frac{15}{4} = 3\frac{3}{4}$$

దీర్ఘచతురస్ర పొడవు $3\frac{3}{4}$ సెం.మీ.

**ఉదాహరణ 7:** సాహిల్ తల్లి ప్రస్తుత వయస్సు సాహిల్ ప్రస్తుత్త వయస్సుకు మూడు రెట్లు. 5 సంవత్సరాల తర్వాత వారి వయస్సుల మొత్తం 66 సంవత్సరాలు. వారి ప్రస్తుత వయస్సులు కనుగొనండి.

**సాధన:** సాహిల్ ప్రస్తుత వయస్సు $x$ సంవత్సరాలు అనుకుందాం.

5 సం॥ తర్వాత సాహిల్ యొక్క వయస్సు $x$ సం॥ అనుకొని కూడా చేయగలం. ఆ పద్ధతిలో నీవు ప్రయత్నించ గలవా?

| | సాహిల్ | తల్లి | మొత్తం |
|---|---|---|---|
| ప్రస్తుత వయస్సు | $x$ | $3x$ | |
| 5సం॥ తరువాత వయస్సు | $x + 5$ | $3x + 5$ | $4x + 10$ |

వయస్సుల మొత్తం 66 సం॥ అని ఇవ్వబడినది.

కాబట్టి, $$4x + 10 = 66$$

ఈ సమీకరణం సాహిల్ ప్రస్తుత వయస్సు $x$ సం॥లుగా నిర్ణయిస్తుంది. ఈ సమీకరణం సాధించవలెనన్న,

we transpose 10 to RHS,

$$4x = 66 - 10$$

or $$4x = 56$$

or $$x = \frac{56}{4} = 14 \qquad \text{(solution)}$$

Thus, Sahil's present age is 14 years and his mother's age is 42 years. (You may easily check that 5 years from now the sum of their ages will be 66 years.)

**Example 8:** Bansi has 3 times as many two-rupee coins as he has five-rupee coins. If he has in all a sum of ` 77, how many coins of each denomination does he have?

**Solution:** Let the number of five-rupee coins that Bansi has be $x$. Then the number of two-rupee coins he has is 3 times $x$ or $3x$.

The amount Bansi has:

(i) from 5 rupee coins, ` $5 \times x =$ ` $5x$

(ii) from 2 rupee coins, ` $2 \times 3x =$ ` $6x$

Hence the total money he has = ` $11x$




But this is given to be ` 77; therefore,

$$11x = 77$$

or $$x = \frac{77}{11} = 7$$

Thus, number of five-rupee coins = $x = 7$

and number of two-rupee coins = $3x = 21$ (solution)

(You can check that the total money with Bansi is ` 77.)

**Example 9:** The sum of three consecutive multiples of 11 is 363. Find these multiples.

**Solution:** If $x$ is a multiple of 11, the next multiple is $x + 11$. The next to this is $x + 11 + 11$ or $x + 22$. So we can take three consecutive multiples of 11 as $x$, $x + 11$ and $x + 22$.




It is given that the sum of these consecutive multiples of 11 is 363. This will give the following equation:

$$x + (x + 11) + (x + 22) = 363$$

or $$x + x + 11 + x + 22 = 363$$

or $$3x + 33 = 363$$

or $$3x = 363 - 33$$

or $$3x = 330$$

Alternatively, we may think of the multiple of 11 immediately before $x$. This is $(x - 11)$. Therefore, we may take three consecutive multiples of 11 as $x - 11$, $x$, $x + 11$.

In this case we arrive at the equation

$$(x - 11) + x + (x + 11) = 363$$

or $$3x = 363$$

మనం 10ని RHS కు పక్షాంతరం చేయగా

$$4x = 66 - 10$$

లేదా $4x = 56$

లేదా $x = \frac{56}{4} = 14$ (సాధన)

ఆ విధంగా సాహిల్ యొక్క ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అతని తల్లి వయస్సు 42 సంవత్సరాలు. (5 సంవత్సరాల తర్వాత వారి వయస్సుల మొత్తం 66 సంవత్సరాలు అని సులభంగా సరిచూసుకోగలం)

**ఉదాహరణ 8:** బన్సీ వద్ద గల ఐదు రూపాయల నాణేలకు మూడు రెట్లు రెండు రూపాయల నాణేలు ఉన్నాయి. అతని వద్ద మొత్తం సొమ్ము ` 77 అయిన ఒక్కొక్క రకం నాణేలు ఎన్ని ఉన్నాయి?

**సాధన:** బన్సీ వద్ద ఉన్న ఐదు రూపాయల నాణేల సంఖ్య $x$ అనుకుందాం. అప్పుడు అతని వద్ద ఉన్న రెండు రూపాయల నాణేల సంఖ్య $x$ కు 3 రెట్లు లేదా $3x$.

బన్సీ వద్ద గల సొమ్ము:

(i) ` 5 నాణేల ద్వారా $5 \times x$ = ` $5x$

(ii) ` 2 నాణేల ద్వారా ` $2 \times 3x$ = ` $6x$

కనుక అతని వద్దగల మొత్తం సొమ్ము = ` $11x$




కానీ ఇది ` 77 అని ఇవ్వబడింది. కావున

$$11x = 77$$

లేదా $x = \frac{77}{11} = 7$

ఆవిధంగా, ఐదు రూపాయల నాణేల సంఖ్య = $x = 7$

మరియు, రెండు రూపాయల నాణేల సంఖ్య = $3x = 21$ (సాధన)

(బన్సీ వద్ద గల మొత్తం సొమ్ము ` 77 అని మనం సరిచూసుకోగలం.)

**ఉదాహరణ 9:** 11 యొక్క మూడు వరుస గుణిజాల మొత్తం 363. ఆ గుణిజాలను కనుక్కోండి.

**సాధన:** 11 యొక్క ఒక గుణిజం $x$ అయితే, దాని తరువాతి గుణిజం $x + 11$. దీని తరువాతి గుణిజం $x + 11 + 11$ లేదా $x + 22$. కావున 11 యొక్క మూడు వరుస గుణిజాలను మనం $x$, $x + 11$, $x + 22$గా తీసుకోవచ్చు..




11 యొక్క ఈ మూడు వరుస గుణిజాల మొత్తం 363 అని ఇవ్వబడింది. దీని నుండి కింది సమీకరణం వస్తుంది.

$$x + (x + 11) + (x + 22) = 363$$

లేదా $x + x + 11 + x + 22 = 363$

లేదా $3x + 33 = 363$

లేదా $3x = 363 - 33$

లేదా $3x = 330$

ప్రత్యామ్నాయంగా, $x$ కు ముందు గల 11 యొక్క గుణిజాన్ని $(x - 11)$ అనుకోవచ్చు. కావున 11 యొక్క మూడు వరుస గుణిజాలను $x - 11, x, x + 11$ గా తీసుకోవచ్చు. ఈ సందర్భంలో మనం

$$(x - 11) + x + (x + 11) = 363$$

లేదా $3x = 363$

అనే సమీకరణాన్ని పొందగలం.

or $$x = \frac{330}{3}$$

$$= 110$$

Hence, the three consecutive multiples are 110, 121, 132 (answer).

or $x = \frac{363}{3} = 121$. Therefore,

$x = 121$, $x - 11 = 110$, $x + 11 = 132$

Hence, the three consecutive multiples are 110, 121, 132.

We can see that we can adopt different ways to find a solution for the problem.

**Example 10:** The difference between two whole numbers is 66. The ratio of the two numbers is 2 : 5. What are the two numbers?

**Solution:** Since the ratio of the two numbers is 2 : 5, we may take one number to be $2x$ and the other to be $5x$. (Note that $2x : 5x$ is same as 2 : 5.)

The difference between the two numbers is $(5x - 2x)$. It is given that the difference is 66. Therefore,

$$5x - 2x = 66$$

or $$3x = 66$$

or $$x = 22$$

Since the numbers are $2x$ and $5x$, they are $2 \times 22$ or 44 and $5 \times 22$ or 110, respectively.

The difference between the two numbers is $110 - 44 = 66$ as desired.

**Example 11:** Deveshi has a total of ` 590 as currency notes in the denominations of ` 50, ` 20 and ` 10. The ratio of the number of ` 50 notes and ` 20 notes is 3:5. If she has a total of 25 notes, how many notes of each denomination she has?

**Solution:** Let the number of ` 50 notes and ` 20 notes be $3x$ and $5x$, respectively.

But she has 25 notes in total.

Therefore, the number of ` 10 notes $= 25 - (3x + 5x) = 25 - 8x$

The amount she has

from ` 50 notes : $3x \times 50 =$ ` $150x$

from ` 20 notes : $5x \times 20 =$ ` $100x$

from ` 10 notes : $(25 - 8x) \times 10 =$ ` $(250 - 80x)$

Hence the total money she has $= 150x + 100x + (250 - 80x) =$ ` $(170x + 250)$

But she has ` 590. Therefore, $170x + 250 = 590$

or $$170x = 590 - 250 = 340$$

or $$x = \frac{340}{170} = 2$$

The number of ` 50 notes she has $= 3x$

$$= 3 \times 2 = 6$$

The number of ` 20 notes she has $= 5x = 5 \times 2 = 10$

The number of ` 10 notes she has $= 25 - 8x$

$$= 25 - (8 \times 2) = 25 - 16 = 9$$



లేదా $x = \frac{330}{3}$

$= 110$

అందువల్ల, ఆ వరుస మూడు గుణిజాలు 110, 121, 132 అవుతాయి (జవాబు).

> లేదా $x = \frac{363}{3} = 121$. కావున,
> $x = 121,\ x - 11 = 110,\ x + 11 = 132$
> అందువలన, ఆ వరుస మూడు గుణిజాలు 110, 121, 132 అవుతాయి.

సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడానికి వివిధ మార్గాలను అవలంబించవచ్చని మనం చూడవచ్చు.

**ఉదాహరణ 10:** రెండు పూర్ణాంకాల మధ్య భేదం 66. ఆ రెండు సంఖ్యల నిష్పత్తి 2 : 5. అయిన ఆ రెండు సంఖ్యలు ఏవి?

**సాధన:** రెండు సంఖ్యల నిష్పత్తి 2 : 5 కావున అందులో ఒక సంఖ్య $2x$ అనీ, మరో సంఖ్య $5x$ అనీ తీసుకోవచ్చు. ($2x : 5x$, 2 : 5లు ఒకటే అని గమనించగలం)

ఆ రెండు సంఖ్యల భేదం $5x - 2x$. ఈ బేధం 66 అని ఇవ్వబడింది. కావున,

$$5x - 2x = 66$$

లేదా $3x = 66$

లేదా $x = 22$

ఆ రెండు సంఖ్యలు $2x$ మరియు $5x$, కావున అవి $2 \times 22$ లేదా 44 మరియు $5 \times 22$ లేదా 110.

కావలసిన విధంగా, ఆ రెండు సంఖ్యల భేదం $110 - 44 = 66$ అవుతుంది.

**ఉదాహరణ 11:** దేవేషీకి వద్ద ` 590 విలువగల సొమ్ము ` 50, ` 20 మరియు ` 10 నోట్ల రూపంలో ఉంది. ` 50 నోట్లకు ` 20 నోట్లకు గల నిష్పత్తి 3:5. ఆమె వద్ద మొత్తం 25 నోట్లు ఉన్నచో ఒక్కోరకం నోట్లు ఆమె వద్ద ఎన్ని ఉన్నాయి?

**సాధన:** ` 50 నోట్ల సంఖ్య మరియు ` 20 నోట్ల సంఖ్య వరుసగా $3x$, $5x$ అనుకుందాం. కానీ ఆమె వద్ద గల మొత్తం నోట్లు 25.

అందువలన ` 10 నోట్ల సంఖ్య $= 25 - (3x + 5x) = 25 - 8x$

ఆమె వద్ద గల సొమ్ము

` 50 నోట్ల ద్వారా : $3x \times 50 =$ ` $150x$

` 20 నోట్ల ద్వారా : $5x \times 20 =$ ` $100x$

` 10 నోట్ల ద్వారా : $(25 - 8x) \times 10 =$ ` $(250 - 80x)$

కావున ఆమె వద్ద గల మొత్తం సొమ్ము $= 150x + 100x + (250 - 80x) =$ ` $(170x + 250)$

కానీ ఆమె వద్ద ` 590 ఉంది. కావున $170x + 250 = 590$

లేదా $170x = 590 - 250 = 340$

లేదా $x = \frac{340}{170} = 2$

ఆమె వద్ద గల ` 50 నోట్లు $= 3x$

$= 3 \times 2 = 6$

ఆమె వద్ద గల ` 20 నోట్లు $= 5x = 5 \times 2 = 10$

ఆమె వద్ద గల ` 10 నోట్లు $= 25 - 8x$

$= 25 - (8 \times 2) = 25 - 16 = 9$



## EXERCISE 2.2



1. If you subtract $\frac{1}{2}$ from a number and multiply the result by $\frac{1}{2}$, you get $\frac{1}{8}$. What is the number?
2. The perimeter of a rectangular swimming pool is 154 m. Its length is 2 m more than twice its breadth. What are the length and the breadth of the pool?
3. The base of an isosceles triangle is $\frac{4}{3}$ cm. The perimeter of the triangle is $4\frac{2}{15}$ cm. What is the length of either of the remaining equal sides?
4. Sum of two numbers is 95. If one exceeds the other by 15, find the numbers.
5. Two numbers are in the ratio 5:3. If they differ by 18, what are the numbers?
6. Three consecutive integers add up to 51. What are these integers?
7. The sum of three consecutive multiples of 8 is 888. Find the multiples.
8. Three consecutive integers are such that when they are taken in increasing order and multiplied by 2, 3 and 4 respectively, they add up to 74. Find these numbers.
9. The ages of Rahul and Haroon are in the ratio 5:7. Four years later the sum of their ages will be 56 years. What are their present ages?
10. The number of boys and girls in a class are in the ratio 7:5. The number of boys is 8 more than the number of girls. What is the total class strength?
11. Baichung's father is 26 years younger than Baichung's grandfather and 29 years older than Baichung. The sum of the ages of all the three is 135 years. What is the age of each one of them?
12. Fifteen years from now Ravi's age will be four times his present age. What is Ravi's present age?
13. A rational number is such that when you multiply it by $\frac{5}{2}$ and add $\frac{2}{3}$ to the product, you get $-\frac{7}{12}$. What is the number?




14. Lakshmi is a cashier in a bank. She has currency notes of denominations ` 100, ` 50 and ` 10, respectively. The ratio of the number of these notes is 2:3:5. The total cash with Lakshmi is ` 4,00,000. How many notes of each denomination does she have?
15. I have a total of ` 300 in coins of denomination ` 1, ` 2 and ` 5. The number of ` 2 coins is 3 times the number of ` 5 coins. The total number of coins is 160. How many coins of each denomination are with me?
16. The organisers of an essay competition decide that a winner in the competition gets a prize of ` 100 and a participant who does not win gets a prize of ` 25. The total prize money distributed is ` 3,000. Find the number of winners, if the total number of participants is 63.

## అభ్యాసం - 2.2



1. నీవు ఒక సంఖ్య నుంచి $\frac{1}{2}$ ను తీసివేసి ఫలితాన్ని $\frac{1}{2}$ తో గుణిస్తే $\frac{1}{8}$ వస్తుంది. ఆ సంఖ్య ఏది?
2. ఒక దీర్ఘచతురస్రాకార ఈత కొలను చుట్టుకొలత 154మీ. దాని పొడవు వెడల్పు యొక్క రెట్టింపుకన్నా 2మీ. ఎక్కువ. ఈత కొలను యొక్క పొడవు, వెడల్పులెంత?
3. ఒక సమద్విబాహు త్రిభుజ భూమి $\frac{4}{3}$ సెం.మీ. త్రిభుజ చుట్టుకొలత $4\frac{2}{15}$ సెం.మీ. మిగిలిన రెండు సమాన భుజాలలో ఒక దాని పొడవు ఎంత?
4. రెండు సంఖ్యల మొత్తం 95. ఒక సంఖ్య మరో సంఖ్య కన్నా 15 ఎక్కువ. అయిన ఆ సంఖ్యలను కనుగొనండి.
5. రెండు సంఖ్యలు 5:3 నిష్పత్తిలో ఉన్నాయి. వాటి భేదం 18 అయిన ఆ సంఖ్యలేవి?
6. మూడు వరుస పూర్ణసంఖ్యల మొత్తం 51 అయిన ఆ పూర్ణసంఖ్యలు ఏవి?
7. 8 యొక్క మూడు వరుస గుణిజాల మొత్తం 888. ఆ గుణిజాలను కనుగొనండి.
8. ఆరోహణ క్రమంలో మూడు వరుస పూర్ణ సంఖ్యలను తీసుకుని వాటిని వరుసగా 2, 3, 4లతో గుణించి కూడగా 74 వస్తుంది. ఆ సంఖ్యలను కనుగొనండి.
9. రాహుల్ మరియు హరూన్ ల వయస్సులు 5:7 నిష్పత్తిలో ఉన్నాయి. నాలుగు సంవత్సరాల తరువాత వారి వయస్సుల మొత్తం 56సంవత్సరాలు. వారి ప్రస్తుత వయస్సులు ఎంత?
10. ఒక తరగతిలో బాలురు, బాలికలు 7:5 నిష్పత్తిలో ఉన్నారు. బాలుర సంఖ్య బాలికల సంఖ్య కన్నా 8 ఎక్కువ. తరగతిలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?
11. బైచుంగ్ తండ్రి, బైచుంగ్ తాత కన్నా 26సం॥ చిన్న మరియు బైచుంగ్ కన్నా 29 సం॥ పెద్ద. ఆ ముగ్గురి వయస్సుల మొత్తం 135 సంవత్సరాలు. వారి ఒక్కొక్కరి వయస్సులు ఎంత?
12. 15 సం॥ తర్వాత రవి వయస్సు అతని ప్రస్తుత వయస్సుకు నాలుగు రెట్లు. రవి ప్రస్తుత వయస్సు ఎంత?
13. ఒక అకరణీయ సంఖ్యను $\frac{5}{2}$ తో గుణించి ఆ లబ్దానికి $\frac{2}{3}$ ని కూడితే $-\frac{7}{12}$ వస్తుంది. ఆ సంఖ్య ఏది?




14. బ్యాంకు క్యాషియర్ లక్ష్మి వద్ద ` 100, ` 50, ` 10 విలువ గల నోట్లు ఉన్నాయి. ఈ నోట్ల నిష్పత్తి 2:3:5. లక్ష్మి వద్ద గల మొత్తం సొమ్ము ` 4,00,000. ఆమె వద్ద ఒక్కో రకం నోట్లు ఎన్ని ఉన్నాయి?
15. నా వద్ద ` 300 సొమ్ము ` 1, ` 2 మరియు ` 5 నాణేల రూపంలో ఉన్నాయి. `2 నాణేల సంఖ్య ` 5 నాణేల సంఖ్యకు 3 రెట్లు, మొత్తం నాణేల సంఖ్య 160. ఒక్కోరకం నాణేలు నావద్ద ఎన్ని ఉన్నాయి?
16. ఒక వ్యాసరచన పోటీలో గెలిచిన వారికి ` 100, గెలవని వారికి ` 25 ఇవ్వాలని నిర్వాహకులు నిర్ణయించారు. బహుమతులకై పంచవలసిన మొత్తం ` 3,000. పోటీలో మొత్తం పాల్గొన్న వారు 63 మంది అయితే గెలుపొందినవారి సంఖ్య ఎంత?

## 2.4 Solving Equations having the Variable on both Sides

An equation is the equality of the values of two expressions. In the equation $2x - 3 = 7$, the two expressions are $2x - 3$ and 7. In most examples that we have come across so far, the RHS is just a number. But this need not always be so; both sides could have expressions with variables. For example, the equation $2x - 3 = x + 2$ has expressions with a variable on both sides; the expression on the LHS is $(2x - 3)$ and the expression on the RHS is $(x + 2)$.

- We now discuss how to solve such equations which have expressions with the variable on both sides.

**Example 12:** Solve $2x - 3 = x + 2$

**Solution:** We have

$$2x = x + 2 + 3$$

or $$2x = x + 5$$

or $$2x - x = x + 5 - x \quad \text{(subtracting } x \text{ from both sides)}$$

or $$x = 5 \quad \text{(solution)}$$

Here we subtracted from both sides of the equation, not a number (constant), but a term involving the variable. We can do this as variables are also numbers. Also, note that subtracting $x$ from both sides amounts to transposing $x$ to LHS.

**Example 13:** Solve $5x + \frac{7}{2} = \frac{3}{2}x - 14$

**Solution:** Multiply both sides of the equation by 2. We get

$$2 \times \left(5x + \frac{7}{2}\right) = 2 \times \left(\frac{3}{2}x - 14\right)$$

$$(2 \times 5x) + \left(2 \times \frac{7}{2}\right) = \left(2 \times \frac{3}{2}x\right) - (2 \times 14)$$

or $$10x + 7 = 3x - 28$$

or $$10x - 3x + 7 = -28 \quad \text{(transposing } 3x \text{ to LHS)}$$

or $$7x + 7 = -28$$

or $$7x = -28 - 7$$

or $$7x = -35$$

or $$x = \frac{-35}{7}$$ or $$x = -5 \quad \text{(solution)}$$

## 2.4 ఇరు వైపులా చరరాశులు గల సమీకరణాల సాధన

రెండు సమాసాల విలువల సమానత్వమే సమీకరణం. $2x - 3 = 7$ సమీకరణంలోని రెండు సమాసాలు $2x - 3$ మరియు 7. ఇప్పటి వరకు మనం చూసిన ఉదాహరణలలో RHSలో సంఖ్య మాత్రమే ఉంది. కానీ ఎల్లప్పుడూ ఇలానే ఉండాల్సిన అవసరం లేదు. రెండు వైపులా చరరాశులతో కూడిన సమాసాలు ఉండవచ్చు. ఉదాహరణకు $2x - 3 = x + 2$ సమీకరణంలో రెండు వైపులా చరరాశులతో కూడిన సమాసాలు ఉన్నాయి. అవి LHS లో $(2x - 3)$ మరియు RHS లో $(x + 2)$.

- రెండు వైపులా చరరాశులతో కూడిన సమాసాలు గల సమీకరణాలను ఎలా సాధించాలో మనం చర్చిద్దాం.

**ఉదాహరణ 12:** $2x - 3 = x + 2$ ను సాధించుము.

**సాధన:** ఈ విధంగా

$$2x = x + 2 + 3$$

లేదా $2x = x + 5$

లేదా $2x - x = x + 5 - x$ (ఇరు వైపులా $x$ ను తీసివేయగా)

లేదా $x = 5$ (సాధన)

ఇక్కడ మనం సమీకరణం యొక్క ఇరువైపులా, సంఖ్య (స్థిరరాశి)ని కాకుండా, చరరాశితో కూడిన పదాన్ని తీసివేశాం. చరరాశులు కూడా సంఖ్యలే కావున మనం ఇలా చేయగలం. $x$ ని ఇరు వైపులా తీసివేయడమనేది, $x$ ను LHS కు పక్షాంతరం చెందించడం అవుతుందని గమనించాలి.

**ఉదాహరణ 13:** $5x + \frac{7}{2} = \frac{3}{2}x - 14$ ను సాధించుము.

**సాధన:** సమీకరణంను ఇరు వైపులా 2 చే గుణించగా

$$2 \times \left(5x + \frac{7}{2}\right) = 2 \times \left(\frac{3}{2}x - 14\right)$$

$$(2 \times 5x) + \left(2 \times \frac{7}{2}\right) = \left(2 \times \frac{3}{2}x\right) - (2 \times 14)$$

లేదా $10x + 7 = 3x - 28$

లేదా $10x - 3x + 7 = -28$ ($3x$ ను LHS కు పక్షాంతరం చేయగా)

లేదా $7x + 7 = -28$

లేదా $7x = -28 - 7$

లేదా $7x = -35$

లేదా $x = \frac{-35}{7}$ లేదా $x = -5$ (సాధన)

## EXERCISE 2.3



Solve the following equations and check your results.

1. $3x = 2x + 18$
2. $5t - 3 = 3t - 5$
3. $5x + 9 = 5 + 3x$
4. $4z + 3 = 6 + 2z$
5. $2x - 1 = 14 - x$
6. $8x + 4 = 3(x - 1) + 7$
7. $x = \frac{4}{5}(x + 10)$
8. $\frac{2x}{3} + 1 = \frac{7x}{15} + 3$
9. $2y + \frac{5}{3} = \frac{26}{3} - y$
10. $3m = 5m - \frac{8}{5}$

## 2.5 Some More Applications

**Example 14:** The digits of a two-digit number differ by 3. If the digits are interchanged, and the resulting number is added to the original number, we get 143. What can be the original number?

**Solution:** Take, for example, a two-digit number, say, 56. It can be written as $56 = (10 \times 5) + 6$.

If the digits in 56 are interchanged, we get 65, which can be written as $(10 \times 6) + 5$.

Let us take the two digit number such that the digit in the units place is $b$. The digit in the tens place differs from $b$ by 3. Let us take it as $b + 3$. So the two-digit number is $10(b + 3) + b = 10b + 30 + b = 11b + 30$.

With interchange of digits, the resulting two-digit number will be

$$10b + (b + 3) = 11b + 3$$

Could we take the tens place digit to be $(b - 3)$? Try it and see what solution you get.

If we add these two two-digit numbers, their sum is

$$(11b + 30) + (11b + 3) = 11b + 11b + 30 + 3 = 22b + 33$$

It is given that the sum is 143. Therefore, $22b + 33 = 143$

or $22b = 143 - 33$

or $22b = 110$

or $b = \frac{110}{22}$

or $b = 5$

Remember, this is the solution when we choose the tens digits to be 3 more than the unit's digits. What happens if we take the tens digit to be $(b - 3)$?

The units digit is 5 and therefore the tens digit is $5 + 3$ which is 8. The number is 85.

***Check:*** On interchange of digits the number we get is 58. The sum of 85 and 58 is 143 as given.

The statement of the example is valid for both 58 and 85 and both are correct answers.



## అభ్యాసం 2.3

క్రింది సమీకరణాలను సాధించండి మరియు ఫలితాలను సరిచూడండి.

1. $3x = 2x + 18$
2. $5t - 3 = 3t - 5$
3. $5x + 9 = 5 + 3x$
4. $4z + 3 = 6 + 2z$
5. $2x - 1 = 14 - x$
6. $8x + 4 = 3(x - 1) + 7$
7. $x = \frac{4}{5}(x + 10)$
8. $\frac{2x}{3} + 1 = \frac{7x}{15} + 3$
9. $2y + \frac{5}{3} = \frac{26}{3} - y$
10. $3m = 5m - \frac{8}{5}$

## 2.5 మరికొన్ని అనువర్తనాలు

**ఉదాహరణ 14:** ఒక రెండంకెల సంఖ్యలోని అంకెల భేదం 3. అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్యను ఆ సంఖ్యకు కలిపితే 143 వస్తుంది. ఆ సంఖ్య ఏది?

**సాధన:** ఉదాహణకు రెండంకెల సంఖ్య 56ను తీసుకుందాం. దీనిని $56 = (10 \times 5) + 6$గా వ్రాయగలం. 56లోని అంకెలను తారుమారు చేయగా 65 వస్తుంది. దీనిని $(10 \times 6) + 5$ గా రాయవచ్చు.

ఒకట్ల స్థానంలో $b$ గల రెండంకెల సంఖ్యను తీసుకుందాం. పదుల స్థానంలోని అంకెకు, $b$ కు తేడా 3. దానిని $b + 3$ అనుకుందాం. కావున ఆ రెండంకెల సంఖ్య $10(b+3) + b = 10b+30+b = 11b+30$.

అంకెలను తరుమారు చేయగా వచ్చే సంఖ్య

$$10b + (b + 3) = 11b + 3$$

> పదుల స్థానంలోని అంకె $(b - 3)$గా తీసుకోవచ్చా? ప్రయత్నించి మీ సాధనను పరిశీలించండి.

ఈ రెండు సంఖ్యలను కూడగా వచ్చే మొత్తం

$$(11b + 30) + (11b + 3) = 11b + 11b + 30 + 3 = 22b + 33$$

ఈ మొత్తం 143 అని ఇవ్వబడింది. కావున, $22b + 33 = 143$

లేదా $22b = 143 - 33$

లేదా $22b = 110$

లేదా $b = \frac{110}{22}$

లేదా $b = 5$

> పదుల స్థానంలోని అంకె ఒకట్ల స్థానంలోని అంకె కన్నా 3 ఎక్కువ అని అనుకున్నప్పుడు వచ్చే సాధన ఇది. పదుల స్థానంలోని అంకె $b–3$ గా తీసుకుంటే ఏం జరుగుతుంది?

ఒకట్ల స్థానంలోని అంకె 5 మరియు పదుల స్థానంలోని అంకె $5 + 3 = 8$, ఆ సంఖ్య 85

**సరిచూచుట:** అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్య 58. 85 మరియు 58ల మొత్తం 143.

> ఉదాహరణలోని దత్తాంశం 58, 85 రెండింటికీ సరైనదే.

**Example 15:** Arjun is twice as old as Shriya. Five years ago his age was three times Shriya's age. Find their present ages.

**Solution:** Let us take Shriya's present age to be $x$ years.

Then Arjun's present age would be $2x$ years.

Shriya's age five years ago was $(x - 5)$ years.

Arjun's age five years ago was $(2x - 5)$ years.

It is given that Arjun's age five years ago was three times Shriya's age.

Thus, $2x - 5 = 3(x - 5)$

or $2x - 5 = 3x - 15$

or $15 - 5 = 3x - 2x$

or $10 = x$

So, Shriya's present age $= x = 10$ years.

Therefore, Arjun's present age $= 2x = 2 \times 10 = 20$ years.

## EXERCISE 2.4



1. Amina thinks of a number and subtracts $\frac{5}{2}$ from it. She multiplies the result by 8. The result now obtained is 3 times the same number she thought of. What is the number?
2. A positive number is 5 times another number. If 21 is added to both the numbers, then one of the new numbers becomes twice the other new number. What are the numbers?
3. Sum of the digits of a two-digit number is 9. When we interchange the digits, it is found that the resulting new number is greater than the original number by 27. What is the two-digit number?
4. One of the two digits of a two digit number is three times the other digit. If you interchange the digits of this two-digit number and add the resulting number to the original number, you get 88. What is the original number?
5. Shobo's mother's present age is six times Shobo's present age. Shobo's age five years from now will be one third of his mother's present age. What are their present ages?
6. There is a narrow rectangular plot, reserved for a school, in Mahuli village. The length and breadth of the plot are in the ratio 11:4. At the rate ₹ 100 per metre it will cost the village panchayat ₹ 75000 to fence the plot. What are the dimensions of the plot?
7. Hasan buys two kinds of cloth materials for school uniforms, shirt material that costs him ₹ 50 per metre and trouser material that costs him ₹ 90 per metre.

**ఉదాహరణ 15:** అర్జున్ వయసు శ్రీయ వయసుకు రెట్టింపు. 5 సం॥ క్రితం అతని వయసు శ్రీయ వయసుకు మూడు రెట్లు. వారి ప్రస్తుత వయస్సులు కనుక్కోండి.

**సాధన:** శ్రీయ ప్రస్తుత వయస్సు $x$ సంవత్సరాలు అనుకుందాం.

అప్పుడు అర్జున్ ప్రస్తుత వయస్సు $2x$ సంవత్సరాలు అవుతుంది.

5 సం॥ల క్రితం శ్రీయ వయస్సు $(x - 5)$ సం॥

5 సం॥ల క్రితం అర్జున్ వయస్సు $(2x - 5)$ సం॥

5 సం॥ల క్రితం అర్జున్ వయసు శ్రీయ వయసుకు మూడు రెట్లు అని ఇవ్వబడింది.

దీని నుంచి, $2x - 5 = 3(x - 5)$

లేదా $2x - 5 = 3x - 15$

లేదా $15 - 5 = 3x - 2x$

లేదా $10 = x$

కావున, శ్రీయ ప్రస్తుత వయస్సు $= x = 10$ సంవత్సరాలు

$\therefore$ అర్జున్ ప్రస్తుత వయస్సు $= 2x = 2 \times 10 = 20$ సంవత్సరాలు

## అభ్యాసం 2.4



1. అమీన ఒక సంఖ్యను తలచుకొని దాని నుంచి $\frac{5}{2}$ ను తీసివేసి వచ్చిన ఫలితాన్ని 8చే గుణించింది. ఇపుడు వచ్చిన ఈ ఫలితం తను తలచుకున్న సంఖ్యకు 3 రెట్లు అయిన ఆ సంఖ్య ఏది?

2. ఒక ధన సంఖ్య మరో సంఖ్యకు 5 రెట్లు. ఈ రెండు సంఖ్యలకూ 21ని కలిపిన వచ్చే రెండు సంఖ్యలలోని ఒక సంఖ్య మరొక సంఖ్యకు రెట్టింపు. ఆ సంఖ్యలేవి?

3. ఒక రెండంకెల సంఖ్యలోని అంకెల మొత్తం 9. అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్య ఆ సంఖ్య కన్నా 27 ఎక్కువ. ఆ రెండంకెల సంఖ్య ఏది?

4. ఒక రెండంకెల సంఖ్యలోని ఒక అంకె మరో అంకెకు మూడు రెట్లు. ఈ రెండంకెల సంఖ్యలోని అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్యను ఆ సంఖ్యకు కలిపితే 88 వస్తుంది. ఆ సంఖ్య ఏది?

5. షోబో తల్లి వయస్సు షోబో ప్రస్తుత వయస్సుకు ఆరు రెట్లు. ఐదు సంవత్సరాల తర్వాత షోబో వయస్సు అతని తల్లి యొక్క ప్రస్తుత వయస్సులో $\frac{1}{3}$ వ వంతు అయితే వారి ప్రస్తుత వయస్సులు ఎంత?

6. మహులి గ్రామంలో ఒక పాఠశాలకు కేటాయించిన దీర్ఘచతురస్రాకార స్థలం యొక్క పొడవు, వెడల్పులు 11:4. నిష్పత్తిలో ఉన్నాయి. గ్రామ పంచాయితీవారు కంచె వేయుటకు మీటరుకు ₹100 చొప్పున ₹ 75000 ఖర్చు చేసిన, ఆ స్థలం కొలతలు కనుగొనండి?

7. చొక్కా గుడ్డ మీటరు ₹50, ప్యాంట్ గుడ్డ మీటరు ₹90 చొప్పున హసన్ రెండు రకాల స్కూల్ యూనిఫామ్



For every 3 meters of the shirt material he buys 2 metres of the trouser material. He sells the materials at 12% and 10% profit respectively. His total sale is ` 36,600. How much trouser material did he buy?

8. Half of a herd of deer are grazing in the field and three fourths of the remaining are playing nearby. The rest 9 are drinking water from the pond. Find the number of deer in the herd.
9. A grandfather is ten times older than his granddaughter. He is also 54 years older than her. Find their present ages.
10. Aman's age is three times his son's age. Ten years ago he was five times his son's age. Find their present ages.

## 2.6 Reducing Equations to Simpler Form

**Example 16:** Solve $\frac{6x+1}{3}+1=\frac{x-3}{6}$

**Solution:** Multiplying both sides of the equation by 6,

> Why 6? Because it is the smallest multiple (or LCM) of the given denominators.

$$\frac{6\,(6x+1)}{3}+6\times 1=\frac{6(x-3)}{6}$$

or $2\,(6x+1)+6=x-3$

or $12x+2+6=x-3$ (opening the brackets )

or $12x+8=x-3$

or $12x-x+8=-3$

or $11x+8=-3$

or $11x=-3-8$

or $11x=-11$

or $x=-1$ (required solution)

***Check:*** LHS $=\frac{6(-1)+1}{3}+1=\frac{-6+1}{3}+1=\frac{-5}{3}+\frac{3}{3}=\frac{-5+3}{3}=\frac{-2}{3}$

RHS $=\frac{(-1)-3}{6}=\frac{-4}{6}=\frac{-2}{3}$

LHS = RHS. (as required)

**Example 17:** Solve $5x-2\,(2x-7)=2\,(3x-1)+\frac{7}{2}$

**Solution:** Let us open the brackets,

LHS $=5x-4x+14=x+14$

బట్టలు కొనాలి. ప్రతి 3మీ. చొక్కా గుడ్డకు 2మీ. ప్యాంట్ కొనాలి. అతను ఆ బట్టలను వరుసగా 12%, 10% లాభాలకు అమ్మాలి. అతని అమ్మకం మొత్తం ` 36,600 అయిన అతను కొన్న ప్యాంట్ బట్ట ఎంత?



8. ఒక జింకల గుంపులో సగం పొలంలో మేస్తున్నాయి మరియు మిగిలిన వాటిలో నాలుగులో మూడవ వంతు ఆడుకుంటున్నాయి. మిగిలిన 9 జింకలు కొలనులో నీరు త్రాగుతున్నాయి. గుంపులోని జింకల సంఖ్యను కనుగొనండి.
9. తాతగారి వయస్సు తన మనవరాలి వయస్సుకు పదిరెట్లు. అతను అమె కంటే 54 సంవత్సరాలు పెద్దవాడు. వారి ప్రస్తుత వయస్సులు కనుగొనండి.
10. అమన్ వయస్సు అతని కొడుకు వయస్సుకి మూడు రెట్లు. 10 సంవత్సరాల క్రితం అతని వయస్సు కొడుకు వయస్సుకు 5 రెట్లు. వారి ప్రస్తుత వయస్సులను కనుగొనండి.

## 2.6 సమీకరణాలను సరళరూపంలోకి మార్చుట

**ఉదాహరణ 16:** సాధించుము $\frac{6x+1}{3}+1=\frac{x-3}{6}$

**సాధన:** సమీకరణాన్ని ఇరు వైపులా 6చే గుణించగా

> 6 ఎందుకు? ఇది హారముల యొక్క కనిష్ట సామాన్య గుణిజం (క.సా.గు).

$$\frac{6\,(6x+1)}{3}+6\times 1=\frac{6(x-3)}{6}$$

లేదా $2\,(6x + 1) + 6 = x - 3$

లేదా $12x + 2 + 6 = x - 3$ (బ్రాకెట్‌లను తొలగించగా)

లేదా $12x + 8 = x - 3$

లేదా $12x - x + 8 = -3$

లేదా $11x + 8 = -3$

లేదా $11x = -3 - 8$

లేదా $11x = -11$

లేదా $x = -1$ (కావలసిన సాధన)

**సరిచూచుట:** $\text{LHS} = \frac{6(-1)+1}{3}+1=\frac{-6+1}{3}+1=\frac{-5}{3}+\frac{3}{3}=\frac{-5+3}{3}=\frac{-2}{3}$

$$\text{RHS} = \frac{(-1)-3}{6}=\frac{-4}{6}=\frac{-2}{3}$$

LHS = RHS. (కావలసినది)

**ఉదాహరణ 17:** సాధించుము $5x - 2\,(2x - 7) = 2\,(3x - 1) + \frac{7}{2}$

**సాధన:** బ్రాకెట్‌లను తొలగించగా,

$$\text{LHS} = 5x - 4x + 14 = x + 14$$



$$\text{RHS} = 6x - 2 + \frac{7}{2} = 6x - \frac{4}{2} + \frac{7}{2} = 6x + \frac{3}{2}$$

The equation is $x + 14 = 6x + \frac{3}{2}$

or $\quad 14 = 6x - x + \frac{3}{2}$

or $\quad 14 = 5x + \frac{3}{2}$

or $\quad 14 - \frac{3}{2} = 5x \qquad$ (transposing $\frac{3}{2}$)

or $\quad \frac{28-3}{2} = 5x$

or $\quad \frac{25}{2} = 5x$

or $\quad x = \frac{25}{2} \times \frac{1}{5} = \frac{5 \times 5}{2 \times 5} = \frac{5}{2}$

Did you observe how we simplified the form of the given equation? Here, we had to multiply both sides of the equation by the LCM of the denominators of the terms in the expressions of the equation.

Therefore, required solution is $x = \frac{5}{2}$.

***Check***: LHS $= 5 \times \frac{5}{2} - 2\left(\frac{5}{2} \times 2 - 7\right)$

$$= \frac{25}{2} - 2(5-7) = \frac{25}{2} - 2(-2) = \frac{25}{2} + 4 = \frac{25+8}{2} = \frac{33}{2}$$

$$\text{RHS} = 2\left(\frac{5}{2} \times 3 - 1\right) + \frac{7}{2} = 2\left(\frac{15}{2} - \frac{2}{2}\right) + \frac{7}{2} = \frac{2 \times 13}{2} + \frac{7}{2}$$

$$= \frac{26+7}{2} = \frac{33}{2} = \text{LHS}. \quad \text{(as required)}$$

Note, in this example we brought the equation to a simpler form by opening brackets and combining like terms on both sides of the equation.

## EXERCISE 2.5



Solve the following linear equations.

**1.** $\frac{x}{2} - \frac{1}{5} = \frac{x}{3} + \frac{1}{4}$ **2.** $\frac{n}{2} - \frac{3n}{4} + \frac{5n}{6} = 21$ **3.** $x + 7 - \frac{8x}{3} = \frac{17}{6} - \frac{5x}{2}$

$$\text{RHS} = 6x - 2 + \frac{7}{2} = 6x - \frac{4}{2} + \frac{7}{2} = 6x + \frac{3}{2}$$



సమీకరణం $x + 14 = 6x + \frac{3}{2}$

లేదా $14 = 6x - x + \frac{3}{2}$

లేదా $14 = 5x + \frac{3}{2}$

లేదా $14 - \frac{3}{2} = 5x$ ($\frac{3}{2}$ ను పక్షాంతరం చెందించగా)

లేదా $\frac{28-3}{2} = 5x$

లేదా $\frac{25}{2} = 5x$

లేదా $x = \frac{25}{2} \times \frac{1}{5} = \frac{5 \times 5}{2 \times 5} = \frac{5}{2}$




కనుక, కావలసిన సాధన $x = \frac{5}{2}$.

**సరిచూచుట:** $\text{LHS} = 5 \times \frac{5}{2} - 2\left(\frac{5}{2} \times 2 - 7\right)$

$$= \frac{25}{2} - 2(5-7) = \frac{25}{2} - 2(-2) = \frac{25}{2} + 4 = \frac{25+8}{2} = \frac{33}{2}$$

$$\text{RHS} = 2\left(\frac{5}{2} \times 3 - 1\right) + \frac{7}{2} = 2\left(\frac{15}{2} - \frac{2}{2}\right) + \frac{7}{2} = \frac{2 \times 13}{2} + \frac{7}{2}$$

$$= \frac{26+7}{2} = \frac{33}{2} = \text{LHS}.$$ (సరిపోయినది).




## అభ్యాసం 2.5

క్రింది రేఖీయ సమీకరణాలను సాధించండి.



**1.** $\frac{x}{2} - \frac{1}{5} = \frac{x}{3} + \frac{1}{4}$ **2.** $\frac{n}{2} - \frac{3n}{4} + \frac{5n}{6} = 21$ **3.** $x + 7 - \frac{8x}{3} = \frac{17}{6} - \frac{5x}{2}$

**4.** $\frac{x-5}{3} = \frac{x-3}{5}$ **5.** $\frac{3t-2}{4} - \frac{2t+3}{3} = \frac{2}{3} - t$ **6.** $m - \frac{m-1}{2} = 1 - \frac{m-2}{3}$

Simplify and solve the following linear equations.

**7.** $3(t - 3) = 5(2t + 1)$ **8.** $15(y - 4) - 2(y - 9) + 5(y + 6) = 0$

**9.** $3(5z - 7) - 2(9z - 11) = 4(8z - 13) - 17$

**10.** $0.25(4f - 3) = 0.05(10f - 9)$

## 2.7 Equations Reducible to the Linear Form

**Example 18:** Solve $\frac{x+1}{2x+3} = \frac{3}{8}$

**Solution:** Observe that the equation is not a linear equation, since the expression on its LHS is not linear. But we can put it into the form of a linear equation. We multiply both sides of the equation by $(2x + 3)$,

$$\left(\frac{x+1}{2x+3}\right) \times (2x+3) = \frac{3}{8} \times (2x+3)$$

Note that $2x + 3 \neq 0$ (Why?)

Notice that $(2x + 3)$ gets cancelled on the LHS We have then,

$$x + 1 = \frac{3(2x+3)}{8}$$

We have now a linear equation which we know how to solve.
Multiplying both sides by 8

$$8(x + 1) = 3(2x + 3)$$

This step can be directly obtained by 'cross-multiplication' $\frac{x+1}{2x+3} \nearrow\!\!\!\!\nwarrow \frac{3}{8}$

or $8x + 8 = 6x + 9$

or $8x = 6x + 9 - 8$

or $8x = 6x + 1$

or $8x - 6x = 1$

or $2x = 1$

or $x = \frac{1}{2}$

The solution is $x = \frac{1}{2}$.

***Check :*** Numerator of LHS $= \frac{1}{2} + 1 = \frac{1+2}{2} = \frac{3}{2}$

Denominator of LHS $= 2x + 3 = 2 \times \frac{1}{2} + 3 = 1 + 3 = 4$

4. $\frac{x-5}{3}=\frac{x-3}{5}$ 5. $\frac{3t-2}{4}-\frac{2t+3}{3}=\frac{2}{3}-t$ 6. $m-\frac{m-1}{2}=1-\frac{m-2}{3}$

కింది రేఖీయ సమీకరణాలను సూక్ష్మీకరించి సాధించండి.

7. $3(t-3) = 5(2t+1)$ 8. $15(y-4) -2(y-9) + 5(y+6) = 0$

9. $3(5z-7) - 2(9z-11) = 4(8z-13) - 17$

10. $0.25(4f-3) = 0.05(10f-9)$

## 2.7 రేఖీయ రూపంలోకి మార్చగలిగే సమీకరణాలు

**ఉదాహరణ 18:** సాధించుము $\frac{x+1}{2x+3}=\frac{3}{8}$

**సాధన:** ఈ సమీకరణం రేఖీయ సమీకరణం కాదు. ఎందుకంటే LHS వైపున ఉన్న సమాసం రేఖీయం కాదు. కానీ దీనిని రేఖీయ రూపంలోకి మార్చగలం. సమీకరణమును ఇరువైపులా $2x+3$చే గుణించగా.

$$\left(\frac{x+1}{2x+3}\right)\times(2x+3) = \frac{3}{8}\times(2x+3)$$

> గమనించండి
> $2x+3\neq 0$ (ఎందుకు?)

LHS వైపున $(2x+3)$ ను కొట్టివేయగా, అప్పుడు,

$$x+1=\frac{3(2x+3)}{8}$$

ఇప్పుడు మనకు సాధించుట తెలిసిన రేఖీయ సమీకరణం ఉంది.

ఇరు వైపులా 8చే గుణించగా

$$8(x+1) = 3(2x+3)$$

లేదా $8x + 8 = 6x + 9$

లేదా $8x = 6x + 9 - 8$

లేదా $8x = 6x + 1$

లేదా $8x - 6x = 1$

లేదా $2x = 1$

లేదా $x = \frac{1}{2}$

> అడ్డ గుణకారం చేయడం ద్వారా ఈ సోపానాన్ని మనం నేరుగా పొందగలం.
> $\frac{x+1}{2x+3} \nearrow\!\!\!\!\swarrow \frac{3}{8}$

సాధన $x=\frac{1}{2}$.

***సరిచూచుట:*** LHS యొక్క లవం $=\frac{1}{2}+1=\frac{1+2}{2}=\frac{3}{2}$

LHS యొక్క హారం $= 2x+3 = 2\times\frac{1}{2}+3 = 1+3 = 4$

LHS = numerator ÷ denominator = $\frac{3}{2} \div 4 = \frac{3}{2} \times \frac{1}{4} = \frac{3}{8}$

LHS = RHS.

**Example 19:** Present ages of Anu and Raj are in the ratio 4:5. Eight years from now the ratio of their ages will be 5:6. Find their present ages.

**Solution:** Let the present ages of Anu and Raj be $4x$ years and $5x$ years respectively.

After eight years. Anu's age = $(4x + 8)$ years;

After eight years, Raj's age = $(5x + 8)$ years.

Therefore, the ratio of their ages after eight years = $\frac{4x+8}{5x+8}$

This is given to be 5 : 6

Therefore, $\frac{4x+8}{5x+8} = \frac{5}{6}$

Cross-multiplication gives $6(4x + 8) = 5(5x + 8)$

or $24x + 48 = 25x + 40$

or $24x + 48 - 40 = 25x$

or $24x + 8 = 25x$

or $8 = 25x - 24x$

or $8 = x$

Therefore, Anu's present age = $4x = 4 \times 8 = 32$ years

Raj's present age = $5x = 5 \times 8 = 40$ years

## EXERCISE 2.6



Solve the following equations.

1. $\frac{8x-3}{3x} = 2$
2. $\frac{9x}{7-6x} = 15$
3. $\frac{z}{z+15} = \frac{4}{9}$
4. $\frac{3y+4}{2-6y} = \frac{-2}{5}$
5. $\frac{7y+4}{y+2} = \frac{-4}{3}$
6. The ages of Hari and Harry are in the ratio 5:7. Four years from now the ratio of their ages will be 3:4. Find their present ages.
7. The denominator of a rational number is greater than its numerator by 8. If the numerator is increased by 17 and the denominator is decreased by 1, the number obtained is $\frac{3}{2}$. Find the rational number.

LHS = లవము ÷ హారము = $\frac{3}{2} \div 4 = \frac{3}{2} \times \frac{1}{4} = \frac{3}{8}$

LHS = RHS.

**ఉదాహరణ 19:** అను మరియు రాజ్‌ల ప్రస్తుత వయస్సులు 4:5 నిష్పత్తిలో ఉన్నాయి. 8 సంవత్సరాల తర్వాత వారి వయస్సుల నిష్పత్తి 5:6 అయిన వారి ప్రస్తుత వయస్సులు కనుగొనండి.

**సాధన:** అను మరియు రాజ్‌ల ప్రస్తుత వయస్సులు వరుసగా $4x$ సం॥ మరియు $5x$ సం॥ అనుకుందాం.

8 సంవత్సరాల తర్వాత అను వయస్సు = $(4x + 8)$ సంవత్సరాలు

8 సంవత్సరాల తర్వాత రాజ్ వయస్సు = $(5x + 8)$ సంవత్సరాలు

8 సంవత్సరాల తర్వాత వారి వయస్సుల నిష్పత్తి $= \frac{4x+8}{5x+8}$ ఇది $5:6$ అని ఇవ్వబడింది.

కావున $\frac{4x+8}{5x+8} = \frac{5}{6}$

అడ్డ గుణకారం చేయగా $6(4x + 8) = 5(5x + 8)$

లేదా $24x + 48 = 25x + 40$

లేదా $24x + 48 - 40 = 25x$

లేదా $24x + 8 = 25x$

లేదా $8 = 25x - 24x$

లేదా $8 = x$

కావున, అను ప్రస్తుత వయస్సు = $4x = 4 \times 8 = 32$ సంవత్సరాలు

రాజ్ ప్రస్తుత వయస్సు = $5x = 5 \times 8 = 40$ సంవత్సరాలు

## అభ్యాసం 2.6



క్రింది సమీకరణాలు సాధించండి.

**1.** $\frac{8x-3}{3x} = 2$ **2.** $\frac{9x}{7-6x} = 15$ **3.** $\frac{z}{z+15} = \frac{4}{9}$

**4.** $\frac{3y+4}{2-6y} = \frac{-2}{5}$ **5.** $\frac{7y+4}{y+2} = \frac{-4}{3}$

**6.** హరి మరియు హ్యారీ ల వయస్సులు 5:7 నిష్పత్తిలో ఉన్నాయి. నాలుగు సంవత్సరాల తర్వాత వారి వయస్సుల నిష్పత్తి 3:4. వారి ప్రస్తుత వయస్సులు కనుగొనండి.

**7.** ఒక అకరణీయ సంఖ్య యొక్క హారము దాని లవం కంటే 8 ఎక్కువ. లవాన్ని 17 ఎక్కువ చేసి, హారాన్ని 1 తగ్గించిన వచ్చే సంఖ్య $\frac{3}{2}$ అయితే ఆ అకరణీయ సంఖ్యను కనుగొనండి.

## WHAT HAVE WE DISCUSSED?

1. An algebraic equation is an equality involving variables. It says that the value of the expression on one side of the equality sign is equal to the value of the expression on the other side.
2. The equations we study in Classes VI, VII and VIII are linear equations in one variable. In such equations, the expressions which form the equation contain only one variable. Further, the equations are linear, i.e., the highest power of the variable appearing in the equation is 1.
3. A linear equation may have for its solution any rational number.
4. An equation may have linear expressions on both sides. Equations that we studied in Classes VI and VII had just a number on one side of the equation.
5. Just as numbers, variables can, also, be transposed from one side of the equation to the other.
6. Occasionally, the expressions forming equations have to be simplified before we can solve them by usual methods. Some equations may not even be linear to begin with, but they can be brought to a linear form by multiplying both sides of the equation by a suitable expression.
7. The utility of linear equations is in their diverse applications; different problems on numbers, ages, perimeters, combination of currency notes, and so on can be solved using linear equations.



## మనం ఏమి చర్చించుకున్నాం?

1. చరరాశులతో కూడిన సమానత్వమే బీజీయ సమీకరణం. ఒక వైపున గల సమాసం యొక్క విలువ, మరోవైపున గల సమాసం యొక్క విలువకు సమానం అనే విషయాన్ని ఇది తెలియచేస్తుంది.
2. 6, 7, 8 తరగతులలో మనం నేర్చుకున్నవి ఏక చరరాశిలో రేఖీయసమీకరణాలు. ఇటువంటి సమీకరణాలలో సమీకరణాన్ని ఏర్పరచే సమాసాలు ఒక చరరాశిని మాత్రమే కలిగి ఉంటాయి. అంతే గాక ఈ సమీకరణాలు రేఖీయాలు, అంటే సమీకరణంలోని చరరాశి యొక్క గరిష్ట ఘాతాంకం '1'.
3. ఒక రేఖీయ సమీకరణం యొక్క సాధన ఏ అకరణీయ సంఖ్య అయినా కావచ్చు.
4. సమీకరణంలో రెండు వైపులా రేఖీయ సమాసం ఉండవచ్చు. ఒక వైపున సంఖ్య మాత్రమే ఉన్న సమీకరణాలను మనం 6, 7 తరగతులలో నేర్చుకున్నాం.
5. సంఖ్యల లాగానే చరరాశులు కూడా సమీకరణాలలో ఒక వైపు నుంచి మరోవైపుకు పక్షాంతరం చెందుతాయి.
6. తరచుగా, సమాసములతో ఏర్పడు సమీకరణములను సాధారణ పద్ధతులలో సాధించుటకు ముందుగా, వాటిని సూక్ష్మీకరించవలెను. కొన్ని సమీకరణములు మొదట్లో రేఖీయం కానప్పటికి, ఆ సమీకరణాలను రెండు వైపులా తగిన సమాసంతో గుణించటం ద్వారా, రేఖీయ రూపంలోకి తేవచ్చును.
7. రేఖీయ సమీకరణాల యొక్క ఉపయోగం విభిన్న సందర్భాలలో ఉంటుంది. సంఖ్యలు, వయస్సులు, చుట్టుకొలత, రకరకాల నగదు సంయోగాలు మొదలైన వివిధ సమస్యలను రేఖీయ సమీకరణాలను ఉపయోగించి సాధించవచ్చు.



# Understanding Quadrilaterals

CHAPTER 3

0852CH03

## 3.1 Introduction

You know that the paper is a model for a **plane surface**. When you join a number of points without lifting a pencil from the paper (and without retracing any portion of the drawing other than single points), you get a **plane curve**.

Try to recall different varieties of curves you have seen in the earlier classes.

Match the following: (Caution! A figure may match to more than one type).

| Figure | Type |
|---|---|
| (1)  | (a) Simple closed curve |
| (2)  | (b) A closed curve that is not simple |
| (3)  | (c) Simple curve that is not closed |
| (4)  | (d) Not a simple curve |

Compare your matchings with those of your friends. Do they agree?

## 3.2 Polygons

A simple closed curve made up of only line segments is called a **polygon**.



**Curves that are polygons**



**Curves that are not polygons**

# చతుర్భుజాలను అవగాహన చేసుకోవడం

అధ్యాయం
3

X7T7P6

## 3.1 పరిచయం

కాగితం అనేది **సమతలమునకు** ఒక నమూనా అని మీకు తెలుసు. ఒక కాగితంపై పెన్సిల్‌ను ఎత్తకుండా (ఆ పటంలో ఏ రేఖయినా తిరిగి అదే రేఖపై గీయకుండా ఒకే బిందువు వద్ద ఖండించబడే విధంగా) గీయబడే పటం ఒక **సమతల వక్రరేఖ** అవుతుంది.
క్రింది తరగతులలో మీరు చూసిన వివిధ రకాల వక్రరేఖలను జ్ఞాపకం చేసుకోవడానికి ప్రయత్నించండి క్రింది వాటిని జతపరచండి: (గమనిక! ఒక పటం ఒకటి కంటే ఎక్కువ రకాలతో జతపరచవచ్చును).

చతురస్రం భుజములన్నీ సమానంగా కలిగిన ఒక దీర్ఘ చతురస్రం.

దీని అర్థం చతురస్రం అనేది దీర్ఘచతురస్రం యొక్క లక్షణాలన్నింటిని కలిగి ఉండి వాటితోపాటు భుజాల కొలతలు సమానం అనే ప్రత్యేక లక్షణాన్ని కలిగి ఉంటుంది.

చతురస్రంలో, దీర్ఘచతురస్రంలో వలే కర్ణాలు సమానం.

దీర్ఘచతురస్రంలో కర్ణాలు ఒకదానికొకటి లంబంగా ఉండవలసిన అవసరంలేదు, (గమనించండి).




BELT ఒక చతురస్రం, $BE = EL = LT = TB$
$\angle B, \angle E, \angle L, \angle T$ లు లంబకోణాలు

$BL = ET$ మరియు $\overline{BL} \perp \overline{ET}$.

$OB = OL$ మరియు $OE = OT$.

In a square the diagonals.

(i) bisect one another (square being a parallelogram)
(ii) are of equal length (square being a rectangle) and
(iii) are perpendicular to one another.

Hence, we get the following property.

**Property:** *The diagonals of a square are perpendicular bisectors of each other.*

## DO THIS

Take a square sheet, say PQRS (Fig 3.42).

Fold along both the diagonals. Are their mid-points the same?

Check if the angle at O is 90° by using a set-square.

This verifies the property stated above.



Fig 3.42



We can justify this also by arguing logically:

ABCD is a square whose diagonals meet at O (Fig 3.43).

OA = OC (Since the square is a parallelogram)

By SSS congruency condition, we now see that

$\Delta$ AOD $\cong$ $\Delta$ COD (How?)

Therefore, $m\angle AOD = m\angle COD$

These angles being a linear pair, each is right angle.



Fig 3.43

## EXERCISE 3.4



1. State whether True or False.
   (a) All rectangles are squares
   (b) All rhombuses are parallelograms
   (c) All squares are rhombuses and also rectangles
   (d) All squares are not parallelograms.
   (e) All kites are rhombuses.
   (f) All rhombuses are kites.
   (g) All parallelograms are trapeziums.
   (h) All squares are trapeziums.
2. Identify all the quadrilaterals that have.
   (a) four sides of equal length (b) four right angles
3. Explain how a square is.
   (i) a quadrilateral (ii) a parallelogram (iii) a rhombus (iv) a rectangle
4. Name the quadrilaterals whose diagonals.
   (i) bisect each other (ii) are perpendicular bisectors of each other (iii) are equal
5. Explain why a rectangle is a convex quadrilateral.
6. ABC is a right-angled triangle and O is the mid point of the side opposite to the right angle. Explain why O is equidistant from A, B and C. (The dotted lines are drawn additionally to help you).



చతురస్రంలోని కర్ణాలు.

(i) పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయి. (చతురస్రం ఒక సమాంతర చతుర్భుజం కనుక)

(ii) సమానంగా ఉంటాయి (చతురస్రం ఒక దీర్ఘచతురస్రం కనుక) మరియు

(iii) పరస్పరం లంబంగా ఉంటాయి.

కావున, మనము ఈ క్రింది ధర్మాన్ని పొందగలుగుతాము.

**ధర్మం :** *చతురస్రంలో కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి*

## ఇవి చేయండి

ఒక చతురస్రాకారపు అట్ట PQRS ను తీసుకోండి. (పటము 3.42) వాటి కర్ణముల వెంబడి మడవండి. దాని మధ్య బిందువు ఒకటేనా? O బిందువు వద్ద కోణము 90° ఉందునట్లు మూల మట్టమునుపయోగించి సరిచూడండి.

ఇది పైన చెప్పిన ధర్మాన్ని సరిచూస్తుంది.






పటం 3.42

ఈ ధర్మాన్ని తార్కికంగా కూడా సమర్థించవచ్చు:

ABCD చతురస్రములో కర్ణాలు O బిందువు వద్ద కలుస్తాయి. (పటం 3.43).

OA =OC (చతురస్రము ఒక సమాంతర చతుర్భుజం కావున)

భు.భు.భు సర్వసమానత్వ నియమం నుండి

$$\Delta AOD \cong \Delta COD \quad \text{(ఎలా?)}$$

అందువలన, $m\angle AOD = m\angle COD$

అయితే ఈ కోణాలు రేఖీయ ద్వయం కావడం వలన, ప్రతీ కోణం లంబకోణం.




పటం 3.43

## అభ్యాసం 3.4



**1.** క్రింది ఇచ్చిన వాక్యాలు సత్యమో, అసత్యమో తెల్పండి.

(a) దీర్ఘచతురస్రాలన్నీ, చతురస్రాలు

(b) సమ చతుర్భుజాలన్నీ సమాంతర చతుర్భుజాలు.

(c) చతురస్రాలన్నీ సమచతుర్భుజాలు మరియు దీర్ఘచతురస్రాలు.

(d) చతురస్రాలన్నీ సమాంతర చతుర్భుజాలు కావు.

(e) గాలి పటాలన్నీ సమచతుర్భుజాలు.

(f) సమచతుర్భుజములన్నీ గాలిపటాలు.

(g) సమాంతర చతుర్భుజాలన్నీ సమలంబ చతుర్భుజాలు.

(h) చతురస్రాలన్నీ సమలంబ చతుర్భుజాలు.

**2.** క్రింది ధర్మాలను కలిగి ఉన్న చతుర్భుజాలను గుర్తించండి

(a) 4 భుజాలు సమానం (b) 4 లంబ కోణాలు

**3.** చతురస్రము క్రింది వాటికి ఎలా సరిపోతుందో వివరించండి

(i) చతుర్భుజము (ii) సమాంతర చతుర్భుజం (iii) సమచతుర్భుజం (iv) దీర్ఘచతురస్రం

**4.** కర్ణాల ఆధారంగా కింది చతుర్భుజాలను పేర్కొనండి.

(i) పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయి.

(ii) పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి (iii) సమానంగా ఉంటాయి.

**5.** దీర్ఘచతురస్రము ఒక కుంభాకార చతుర్భుజము కావడానికి కారణాలు వివరించండి.

**6.** ABC అనునది ఒక లంబకోణ త్రిభుజం. లంబకోణానికి అభిముఖ భుజం యొక్క మధ్య బిందువు O. A, B మరియు C లకు O బిందువు ఎందుకు సమాన దూరంలో ఉంటుందో వివరించండి.

(సహాయము కొరకు చుక్కల గీతలు గీయబడినవి).





## THINK, DISCUSS AND WRITE

1. A mason has made a concrete slab. He needs it to be rectangular. In what different ways can he make sure that it is rectangular?
2. A square was defined as a rectangle with all sides equal. Can we define it as rhombus with equal angles? Explore this idea.
3. Can a trapezium have all angles equal? Can it have all sides equal? Explain.

## WHAT HAVE WE DISCUSSED?

| Quadrilateral | Properties |
|---|---|
| **Parallelogram:** A quadrilateral with each pair of opposite sides parallel.   | (1) Opposite sides are equal.<br>(2) Opposite angles are equal.<br>(3) Diagonals bisect one another. |
| **Rhombus:** A parallelogram with sides of equal length.   | (1) All the properties of a parallelogram.<br>(2) Diagonals are perpendicular to each other. |
| **Rectangle:** A parallelogram with a right angle.   | (1) All the properties of a parallelogram.<br>(2) Each of the angles is a right angle.<br>(3) Diagonals are equal. |
| **Square:** A rectangle with sides of equal length.   | All the properties of a parallelogram, rhombus and a rectangle. |
| **Kite:** A quadrilateral with exactly two pairs of equal consecutive sides   | (1) The diagonals are perpendicular to one another<br>(2) One of the diagonals bisects the other.<br>(3) In the figure $m\angle B = m\angle D$ but $m\angle A \neq m\angle C$. |



## ఆలోచించి, చర్చించి, రాయండి

1. ఒక తాపీమేస్త్రి కాంక్రీటు శ్లాబును తయారు చేశాడు. అతనికి అది ఒక దీర్ఘచతురస్రాకారములో ఉండాలి. ఏయే విధానాల ద్వారా అది దీర్ఘచతురస్రాకారమని నిర్ధారించుకుంటాడు?
2. ఒక చతురస్రము సమాన భుజాలు కలిగిన దీర్ఘచతురస్రమని నిర్వచించబడింది. దానిని సమాన కోణాలు కలిగిన సమచతుర్భుజమని నిర్వచించగలవా? మీ ఆలోచలనను విశదీకరించండి.
3. ఒక సమలంబ చతుర్భుజంలో అన్ని కోణాలు సమానమా? అన్ని భుజాలు సమానంగా ఉంటాయా? వివరించండి.

## మనం ఏమి చర్చించుకున్నాం?

| చతుర్భుజం | ధర్మాలు |
|---|---|
| **సమాంతర చతుర్భుజము:** ప్రతి ఎదురెదురు భుజాల జతలు సమాంతరంగా గల చతుర్భుజం   | (1) ఎదురెదురు భుజాలు సమానం. (2) ఎదురెదురు కోణాలు సమానం. (3) కర్ణములు పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయి. |
| **సమ చతుర్భుజం:** భుజాలన్నీ సమానంగా గల సమాంతర చతుర్భుజం   | (1) సమాంతర చతుర్భుజ ధర్మాలన్నీ వర్తించును. (2) కర్ణములు పరస్పరం లంబంగా ఉంటాయి. |
| **దీర్ఘచతురస్రం:** లంబకోణం గల సమాంతర చతుర్భుజం   | (1) సమాంతర చతుర్భుజ ధర్మాలన్నీ వర్తించును. (2) ప్రతి కోణం లంబకోణం. (3) కర్ణములు సమానం. |
| **చతురస్రం:** భుజాలన్నీ సమానంగా గల దీర్ఘచతురస్రం   | సమాంతర చతుర్భుజం, సమచతుర్భుజం మరియు దీర్ఘచతురస్రం ధర్మాలన్నీ వర్తించును. |
| **గాలిపటం:** ఖచ్చితంగా రెండు జతల వరుస భుజాలు సమానంగా గల చతుర్భుజం.   | (1) కర్ణాలు పరస్పరం లంబంగా ఉంటాయి. (2) ఒక కర్ణం మరొక కర్ణమును సమద్విఖండన చేస్తుంది. (3) ప్రక్క పటంలో $m\angle B = m\angle D$ కానీ $m\angle A \neq m\angle C$. |

# Practical Geometry

CHAPTER 4

0852CH04

## 4.1 Introduction

You have learnt how to draw triangles in Class VII. We require three measurements (of sides and angles) to draw a unique triangle.

Since three measurements were enough to draw a triangle, a natural question arises whether four measurements would be sufficient to draw a unique four sided closed figure, namely, a quadrilateral.

### DO THIS





Fig 4.1

Take a pair of sticks of equal lengths, say 10 cm. Take another pair of sticks of equal lengths, say, 8 cm. Hinge them up suitably to get a rectangle of length 10 cm and breadth 8 cm.

This rectangle has been created with the 4 available measurements.



Fig 4.2

Now just push along the breadth of the rectangle. Is the new shape obtained, still a rectangle (Fig 4.2)? Observe that the rectangle has now become a parallelogram. Have you altered the lengths of the sticks? No! The measurements of sides remain the same.



Fig 4.3

Give another push to the newly obtained shape in a different direction; what do you get? You again get a parallelogram, which is altogether different (Fig 4.3), yet the four measurements remain the same.

This shows that 4 measurements of a quadrilateral cannot determine it uniquely. Can 5 measurements determine a quadrilateral uniquely? Let us go back to the activity!

అధ్యాయం 4

# ప్రయోగాత్మక జ్యామితి

G4X6T3

## 4.1 పరిచయం

7వ తరగతిలో త్రిభుజ నిర్మాణం గురించి నేర్చుకున్నారు. ఏకైక త్రిభుజాన్ని నిర్మించడానికి మనకు మూడు కొలతలు (భుజములు మరియు కోణములు) అవసరం.

త్రిభుజ నిర్మాణానికి మూడు కొలతలు సరిపోతాయి. కనుక నాలుగు భుజాలు కలిగిన ఏకైక సరళ సంవృత పటాన్ని అంటే చతుర్భుజాన్ని నిర్మించడానికి నాలుగు కొలతలు సరిపోతాయా అనే సహజమైన ప్రశ్న వస్తుంది.

### ఇవి చేయండి



ఒక జత 10 సెం.మీ. పొడవు గల పుల్లలు మరియు మరొక జత 8 సెం.మీ. పొడవు గల పుల్లలు తీసుకోండి. ఈ నాలుగు పుల్లలను 10 సెం.మీ. పొడవు, 8 సెం.మీ. వెడల్పు గల దీర్ఘ చతురస్రాకారంలో ఉండేవిధంగా అమర్చి కట్టండి.



పటం 4.1

ఇచ్చిన 4 కొలతల నుండి ఈ దీర్ఘచతురస్రం ఏర్పడింది.

ఇప్పుడు ఈ దీర్ఘ చతురస్రం యొక్క వెడల్పు వెంబడి నొక్కండి. కొత్తగా ఏర్పడిన ఆకారం దీర్ఘ చతురస్రంగానే (పటం 4.2) ఉందా? ఇప్పుడు దీర్ఘచతురస్రం, సమాంతర చతుర్భుజంగా మారడాన్ని గమనించండి. పుల్లల కొలతలు మార్చారా? లేదు! వాటి కొలతలు అలాగే ఉన్నాయి.



పటం 4.2

ఇదే విధంగా ఈ సమాంతర చతుర్భుజాన్ని మరొక వైపుకు నొక్కండి. ఏం గమనించారు ? మరలా మరొక విధమైన సమాంతర చతుర్భుజం (పటం 4.3) ఏర్పడింది. ఇప్పుడు కూడా కొలతలు అలాగే ఉన్నాయి.



పటం 4.3

దీన్ని బట్టి ఒక ఏకైక చతుర్భుజ నిర్మాణానికి 4 కొలతలు సరిపోవని తెలుస్తున్నది. 5 కొలతలు ఒక ఏకైక చతుర్భుజానికి సరిపోతాయా? దీనిని తెలుసుకోవడానికి మరలా మొదటి కృత్యాన్ని చేద్దాం.

You have constructed a rectangle with two sticks each of length 10 cm and other two sticks each of length 8 cm. Now introduce another stick of length equal to BD and tie it along BD (Fig 4.4). If you push the breadth now, does the shape change? No! It cannot, without making the figure open. The introduction of the fifth stick has fixed the rectangle uniquely, i.e., there is no other quadrilateral (with the given lengths of sides) possible now.



Fig 4.4

Thus, we observe that five measurements can determine a quadrilateral uniquely. But will any five measurements (of sides and angles) be sufficient to draw a unique quadrilateral?



## THINK, DISCUSS AND WRITE

Arshad has five measurements of a quadrilateral ABCD. These are AB = 5 cm, ∠A = 50°, AC = 4 cm, BD = 5 cm and AD = 6 cm. Can he construct a unique quadrilateral? Give reasons for your answer.

## 4.2 Constructing a Quadrilateral

We shall learn how to construct a unique quadrilateral given the following measurements:

- When four sides and one diagonal are given.
- When two diagonals and three sides are given.
- When two adjacent sides and three angles are given.
- When three sides and two included angles are given.
- When other special properties are known.

Let us take up these constructions one-by-one.

### 4.2.1 When the lengths of four sides and a diagonal are given

We shall explain this construction through an example.

**Example 1:** Construct a quadrilateral PQRS where PQ = 4 cm, QR = 6 cm, RS = 5 cm, PS = 5.5 cm and PR = 7 cm.

**Solution:** [A rough sketch will help us in visualising the quadrilateral. We draw this first and mark the measurements.] (Fig 4.5)



Fig 4.5

10 సెం.మీ. పొడవు గల ఒక జత పుల్లలు మరియు 8 సెం.మీ. పొడవు గల మరొక జత పుల్లలతో ఒక దీర్ఘచతురస్రం ఏర్పరిచితిరి. ఇప్పుడు కర్ణం BD పొడవుకు సమానమైన మరొక పుల్లను కర్ణం BD మీద ఉంచి కట్టండి (పటం 4.4). ఇప్పుడు దీర్ఘచతురస్రం యొక్క వెడల్పు వెంబడి నొక్కండి. ఆకారం మారిందా? లేదు. ఈ పటంలోని పుల్లలను వేరు చేస్తే తప్ప ఇది సాధ్యపడదు. ఐదవ పుల్లను ఉంచడం ద్వారా దీర్ఘ చతుర్రసం మరే ఇతర చతుర్భుజంగా మారకుండా ఏకైకంగా ఉంది. అనగా (ఇచ్చిన కొలతలతో) వేరే ఏ ఇతర చతుర్భుజము ఇప్పుడు సాధ్యం కాదు.



పటం 4.4

అందువలన, ఒక ఏకైక చతుర్భుజాన్ని నిర్మించడానికి 5 కొలతలు అవసరమవుతుందని మనం గమనించాము. అయితే ఏవైనా 5 కొలతలతో (భుజాలు మరియు కోణములు) ఏకైక చతుర్భుజ నిర్మాణం సాధ్యమవుతుందా?



**ఆలోచించి, చర్చించి, రాయండి**

అర్షద్‌కు ABCD చతుర్భుజం యొక్క 5 కొలతలు ఇవ్వబడ్డాయి. అవి AB = 5 సెం.మీ, $\angle A = 50°$, AC = 4 సెం.మీ, BD = 5 సెం.మీ మరియు AD = 6 సెం.మీ. ఈ కొలతలతో అతను ఏకైక చతుర్భుజాన్ని నిర్మించగలడా? మీ జవాబుకు తగిన కారణాలు తెలపండి?

## 4.2 చతుర్భుజాలను నిర్మించడం

మనం ఇప్పుడు క్రింది ఇచ్చిన కొలతలతో ఏకైక చతుర్భుజాలను నిర్మించడం ఎలాగో తెలుసుకుందాం:

- నాలుగు భుజాలు మరియు ఒక కర్ణం కొలత ఇచ్చినప్పుడు
- రెండు కర్ణాలు మరియు మూడు భుజాలు ఇచ్చినప్పుడు
- రెండు ఆసన్న భుజాలు మరియు మూడు కోణాలు ఇచ్చినప్పుడు
- మూడు భుజాలు మరియు వాటి మధ్య రెండు కోణాలు ఇచ్చినప్పుడు
- ఇతర ప్రత్యేక ధర్మాలు తెలిసినపుడు

వీటి నిర్మాణాల గురించి ఒక్కొక్కటిగా నేర్చుకుందాం.

### 4.2.1 నాలుగు భుజాలు మరియు ఒక కర్ణం కొలత ఇచ్చినప్పుడు

ఈ నిర్మాణాన్ని ఒక ఉదాహరణ ద్వారా వివరిద్దాం.

**ఉదాహరణ 1:** PQ= 4 సెం.మీ., QR= 6 సెం.మీ., RS = 5 సెం.మీ, PS = 5.5 సెం.మీ. మరియు PR = 7 సెం.మీ. కొలతలతో PQRS చతుర్భుజం నిర్మించండి.

**సాధన:** [కావలసిన చతుర్భుజాన్ని గీయడానికి మనకు దాని చిత్తు పటం సహాయపడుతుంది. మొదట ఒక చిత్తుపటం గీచి కొలతలు గుర్తించాలి.] (పటం 4.5)



పటం 4.5

**Step 1** From the rough sketch, it is easy to see that ΔPQR can be constructed using SSS construction condition. Draw ΔPQR (Fig 4.6).




Fig 4.6

**Step 2** Now, we have to locate the fourth point S. This 'S' would be on the side opposite to Q with reference to PR. For that, we have two measurements.

S is 5.5 cm away from P. So, with P as centre, draw an arc of radius 5.5 cm. (The point S is somewhere on this arc!) (Fig 4.7).




Fig 4.7

**Step 3** S is 5 cm away from R. So with R as centre, draw an arc of radius 5 cm (The point S is somewhere on this arc also!) (Fig 4.8).




Fig 4.8



**సోపానం 1** చిత్తుపటం నుండి భు.భు.భు. నియమం సహాయంతో $\Delta PQR$ను సులభంగా నిర్మించవచ్చు. $\Delta PQR$ ను నిర్మించండి (పటం 4.6).




**పటం 4.6**

**సోపానం 2** ఇప్పుడు మనం నాల్గవ బిందువు S ను గుర్తించాలి. 'S' బిందువు, PR భుజము దృష్ట్యా Q బిందువుకు అభిముఖంగా ఉంటుంది. దీనిని గుర్తించడానికి మనకు రెండు కొలతలు ఉన్నాయి.
S బిందువు P నుండి 5.5 సెం.మీ. దూరంలో ఉంది. కనుక P కేంద్రంగా 5.5 సెం.మీ. వ్యాసార్ధంతో ఒక చాపరేఖను గీయాలి. (S బిందువు ఈ చాపరేఖపై ఏదో ఒకచోట ఉంటుంది!) (పటం 4.7).




**పటం 4.7**

**సోపానం 3** S బిందువు R నుండి 5 సెం.మీ. దూరంలో ఉంది. కనుక R కేంద్రంగా 5 సెం.మీ వ్యాసార్ధంతో ఒక చాపరేఖను గీయాలి. (S బిందువు ఈ చాపరేఖపై కూడా ఏదో ఒక చోట ఉంటుంది!) (పటం 4.8).




**పటం 4.8**



**Step 4** S should lie on both the arcs drawn. So it is the point of intersection of the two arcs. Mark S and complete PQRS. PQRS is the required quadrilateral (Fig 4.9).




Fig 4.9



## THINK, DISCUSS AND WRITE

(i) We saw that 5 measurements of a quadrilateral can determine a quadrilateral uniquely. Do you think any five measurements of the quadrilateral can do this?

(ii) Can you draw a parallelogram BATS where BA = 5 cm, AT = 6 cm and AS = 6.5 cm? Why?

(iii) Can you draw a rhombus ZEAL where ZE = 3.5 cm, diagonal EL = 5 cm? Why?

(iv) A student attempted to draw a quadrilateral PLAY where PL = 3 cm, LA = 4 cm, AY = 4.5 cm, PY = 2 cm and LY = 6 cm, but could not draw it. What is the reason?
[**Hint:** Discuss it using a rough sketch].



## EXERCISE 4.1

1. Construct the following quadrilaterals.

(i) Quadrilateral ABCD.
AB = 4.5 cm
BC = 5.5 cm
CD = 4 cm
AD = 6 cm
AC = 7 cm

(ii) Quadrilateral JUMP
JU = 3.5 cm
UM = 4 cm
MP = 5 cm
PJ = 4.5 cm
PU = 6.5 cm

(iii) Parallelogram MORE
OR = 6 cm
RE = 4.5 cm
EO = 7.5 cm

(iv) Rhombus BEST
BE = 4.5 cm
ET = 6 cm

**సోపానం 4:** S బిందువు గీచిన రెండు చాపరేఖలపై ఉండాలి కాబట్టి అది రెండు చాపరేఖల ఖండన బిందువు. దానిని S బిందువుగా గుర్తించాలి మరియు PQRS ను పూర్తి చేయాలి. ఇప్పుడు PQRS మనకు కావలసిన చతుర్భుజం (పటం 4.9).




**పటం 4.9**



## ఆలోచించి, చర్చించి, రాయండి

(i) 5 కొలతలతో ఏకైక చతుర్భుజాన్ని నిర్మించవచ్చని తెలుసుకున్నాం. ఏవైనా 5 కొలతలతో ఈ ఏకైక చతుర్భుజం నిర్మించడం సాధ్యమని నీవు అనుకుంటున్నావా?

(ii) BA = 5 సెం.మీ, AT = 6 సెం.మీ మరియు AS = 6.5 సెం.మీ ఉండునట్లు సమాంతర చతుర్భుజం BATS నిర్మించగలరా ? ఏవిధంగా?

(iii) ZE = 3.5 సెం.మీ , కర్ణం EL = 5 సెం.మీ గల రాంబస్ ZEAL ను నిర్మించగలరా? ఏవిధంగా?

(iv) ఒక విద్యార్థి PL = 3 సెం.మీ , LA = 4 సెం.మీ, AY = 4.5 సెం.మీ, PY = 2 సెం.మీ మరియు LY = 6 సెం.మీ. ఉండునట్లు చతుర్భుజం PLAY ను నిర్మించడానికి ప్రయత్నించాడు. అయితే అది సాధ్యం కాలేదు. కారణమేమి? [**సూచన:** ఒక చిత్తుపటం సహాయంతో చర్చించండి].



## అభ్యాసం - 4.1

**1.** కింది చతుర్భుజాలు నిర్మించండి.

(i) చతుర్భుజం ABCD
AB = 4.5 సెం.మీ.
BC = 5.5 సెం.మీ.
CD = 4 సెం.మీ.
AD = 6 సెం.మీ.
AC = 7 సెం.మీ.

(ii) చతుర్భుజం JUMP
JU = 3.5 సెం.మీ.
UM = 4 సెం.మీ.
MP = 5 సెం.మీ.
PJ = 4.5 సెం.మీ.
PU = 6.5 సెం.మీ.

(iii) సమాంతర చతుర్భుజం MORE
OR = 6 సెం.మీ.
RE = 4.5 సెం.మీ.
EO = 7.5 సెం.మీ.

(iv) రాంబస్ BEST
BE = 4.5 సెం.మీ.
ET = 6 సెం.మీ.

### 4.2.2 When two diagonals and three sides are given

When four sides and a diagonal were given, we first drew a triangle with the available data and then tried to locate the fourth point. The same technique is used here.

**Example 2:** Construct a quadrilateral ABCD, given that BC = 4.5 cm, AD = 5.5 cm, CD = 5 cm the diagonal AC = 5.5 cm and diagonal BD = 7 cm.

**Solution:**

Here is the rough sketch of the quadrilateral ABCD (Fig 4.10). Studying this sketch, we can easily see that it is possible to draw Δ ACD first (How?).



Fig 4.10

**Step 1** Draw Δ ACD using SSS construction (Fig 4.11). (We now need to find B at a distance of 4.5 cm from C and 7 cm from D).



Fig 4.11

**Step 2** With D as centre, draw an arc of radius 7 cm. (B is somewhere on this arc) (Fig 4.12).



Fig 4.12

**Step 3** With C as centre, draw an arc of radius 4.5 cm (B is somewhere on this arc also) (Fig 4.13).



Fig 4.13

### 4.2.2 రెండు కర్ణాలు మరియు మూడు భుజాలు ఇచ్చినప్పుడు

నాలుగు భుజాలు మరియు ఒక కర్ణం ఇచ్చినప్పుడు మొదట అనుకూలంగా ఉండే కొలతలతో ఒక త్రిభుజం నిర్మించి, ఆ తరువాత నాల్గవ బిందువును గుర్తించడానికి ప్రయత్నించాము. అదే విధానాన్ని ఇక్కడ కూడా అనుసరిస్తాం.

**ఉదాహరణ 2:** BC = 4.5 సెం.మీ, AD = 5.5 సెం.మీ, CD = 5 సెం.మీ కర్ణం AC = 5.5 సెం.మీ మరియు కర్ణం BD =7 సెం.మీ ఉండునట్లు ABCD చతుర్భుజాన్ని నిర్మించండి?

**సాధన:**

ఇక్కడున్న చిత్తుపటంతో చతుర్భుజం ABCD ఉంది (పటం 4.10). దీని నుండి మొదట $\Delta$ACD నిర్మించవచ్చని సులభంగా తెలుసుకోవచ్చును (ఎలా?).



పటం 4.10

**సోపానం 1:** భు.భు.భు. నిర్మాణం ఆధారంగా $\Delta$ACD నిర్మించాలి (పటం 4.11). (ఇప్పుడు C బిందువు నుండి 4.5 సెం.మీ. మరియు D బిందువు నుండి 7 సెం.మీ. దూరంలో ఉన్న B బిందువును కనుగొనాలి).



పటం 4.11

**సోపానం 2:** D కేంద్రంగా 7 సెం.మీ. వ్యాసార్థంతో ఒక చాపరేఖను గీయాలి. (B బిందువు ఈ చాపరేఖ పై ఏదో ఒక చోట ఉంటుంది) (పటం 4.12).



పటం 4.12

**సోపానం 3:** C కేంద్రంగా 4.5 సెం.మీ వ్యాసార్థంతో ఒక చాపరేఖను గీయాలి . (B బిందువు ఈ చాపరేఖపై ఏదో ఒక చోట ఉంటుంది) (పటం 4.13).



పటం 4.13

**Step 4** Since B lies on both the arcs, B is the point intersection of the two arcs. Mark B and complete ABCD. ABCD is the required quadrilateral (Fig 4.14).




Fig 4.14



## THINK, DISCUSS AND WRITE

1. In the above example, can we draw the quadrilateral by drawing Δ ABD first and then find the fourth point C?
2. Can you construct a quadrilateral PQRS with PQ = 3 cm, RS = 3 cm, PS = 7.5 cm, PR = 8 cm and SQ = 4 cm? Justify your answer.

## EXERCISE 4.2

**1.** Construct the following quadrilaterals.

(i) quadrilateral LIFT

LI = 4 cm

IF = 3 cm

TL = 2.5 cm

LF = 4.5 cm

IT = 4 cm

(ii) Quadrilateral GOLD

OL = 7.5 cm

GL = 6 cm

GD = 6 cm

LD = 5 cm

OD = 10 cm

(iii) Rhombus BEND

BN = 5.6 cm

DE = 6.5 cm

### 4.2.3 When two adjacent sides and three angles are known

As before, we start with constructing a triangle and then look for the fourth point to complete the quadrilateral.

**Example 3:** Construct a quadrilateral MIST where MI = 3.5 cm, IS = 6.5 cm, ∠M = 75°, ∠I = 105° and ∠S = 120°.

**సోపానం 4** B బిందువు గీచిన రెండు చాపరేఖలపై ఉంటుంది కనుక ఆ రెండు చాపరేఖల ఖండన బిందువు అవుతుంది.
B బిందువును గుర్తించి ABCD ని పూర్తి చేయాలి. ఇప్పుడు ABCD మనకు కావలసిన చతుర్భుజం అగును (పటం 4.14).




**పటం 4.14**

## ఆలోచించి, చర్చించి, రాయండి



1. పై ఉదాహరణలో, మొదట $\Delta$ ABD ని నిర్మించి, తరువాత నాల్గవ బిందవు C ని కనుగొనడం ద్వారా చతుర్భుజం నిర్మించడం సాధ్యమా?
2. PQ=3 సెం.మీ, RS=3 సెం.మీ., PS=7.5 సెం.మీ., PR=8 సెం.మీ. మరియు SQ=4 సెం.మీ.గా ఉండునట్లు PQRS చతుర్భుజంను నిర్మించడం సాధ్యమా? మీ సమాధానాన్ని సమర్థించండి.

## అభ్యాసం 4.2

**1.** కింది చతుర్భుజాలు నిర్మించండి.

(i) చతుర్భుజం LIFT
LI = 4 సెం.మీ.
IF = 3 సెం.మీ.
TL = 2.5 సెం.మీ.
LF = 4.5 సెం.మీ.
IT = 4 సెం.మీ.

(ii) చతుర్భుజం GOLD
OL = 7.5 సెం.మీ.
GL = 6 సెం.మీ.
GD = 6 సెం.మీ.
LD = 5 సెం.మీ.
OD = 10 సెం.మీ.

(iii) రాంబస్ BEND
BN = 5.6 సెం.మీ.
DE = 6.5 సెం.మీ.

### 4.2.3 రెండు ఆసన్న భుజాలు మరియు మూడు కోణాలు ఇచ్చినప్పుడు

ఇంతకు ముందువలే, ఇక్కడ కూడా మనం మొదట ఒక త్రిభుజం నిర్మించిన తరువాత నాల్గవ బిందువును కనుగొని చతుర్భుజాన్ని పూర్తిచేద్దాం.

**ఉదాహరణ 3:** MI = 3.5 సెం.మీ., IS = 6.5 సెం.మీ., $\angle M = 75°$, $\angle I = 105°$ మరియు $\angle S = 120°$ గల MIST చతుర్భుజంను నిర్మించండి.

## Solution:

Here is a rough sketch that would help us in deciding our steps of construction. We give only hints for various steps (Fig 4.15).




Fig 4.15

**Step 1** How do you locate the points? What choice do you make for the base and what is the first step? (Fig 4.16)




Fig 4.16



**Step 2** Make $\angle ISY = 120°$ at S (Fig 4.17).




Fig 4.17

## సాధన:

ఈ నిర్మాణంలో వివిధ సోపానాలు నిర్ధారించడానికి చిత్తుపటం మనకు సహాయపడుతుంది. వివిధ సోపానాలకు మనం సూచనలు మాత్రమే ఇస్తున్నాం (పటం 4.15).




పటం 4.15

**సోపానం 1** బిందువులను ఎలా గుర్తిస్తారు? దేనిని భూమిగా ఎంపిక చేసుకోవాలి మరియు మొదటి సోపానం ఏది? (పటం 4.16).




పటం 4.16



**సోపానం 2** బిందువు S వద్ద $\angle ISY = 120°$ కోణం గీయండి (పటం 4.17).




పటం 4.17

**Step 3** Make ∠IMZ = 75° at M. (where will SY and MZ meet?) Mark that point as T. We get the required quadrilateral MIST (Fig 4.18).




**Fig 4.18**



## THINK, DISCUSS AND WRITE

1. Can you construct the above quadrilateral MIST if we have 100° at M instead of 75°?
2. Can you construct the quadrilateral PLAN if PL = 6 cm, LA = 9.5 cm, ∠P = 75°, ∠L =150° and ∠A = 140°? (**Hint:** Recall angle-sum property).
3. In a parallelogram, the lengths of adjacent sides are known. Do we still need measures of the angles to construct as in the example above?



## EXERCISE 4.3

**1.** Construct the following quadrilaterals.

(i) Quadrilateral MORE
MO = 6 cm
OR = 4.5 cm
∠M = 60°
∠O = 105°
∠R = 105°

(ii) Quadrilateral PLAN
PL = 4 cm
LA = 6.5 cm
∠P = 90°
∠A = 110°
∠N = 85°

(iii) Parallelogram HEAR
HE = 5 cm
EA = 6 cm
∠R = 85°

(iv) Rectangle OKAY
OK = 7 cm
KA = 5 cm

**సోపానం 3** బిందువు M వద్ద $\angle IMZ = 75°$ కోణం గీయండి. (SY మరియు MZ ఎక్కడ ఖండించుకుంటున్నాయి) ఈ ఖండన బిందువు Tగా గుర్తించాలి. ఇప్పుడు మనకు కావలసిన చతుర్భుజం MIST ఏర్పడుతుంది (పటం 4.18).




**పటం 4.18**



## ఆలోచించి, చర్చించి, రాయండి

1. పై చతుర్భుజం MIST లో M వద్ద 75° కోణం బదులు 100° ఉంటే దానిని నిర్మించడం సాధ్యమేనా?
2. PL=6సెం.మీ., LA=9.5సెం.మీ., $\angle P=75°$, $\angle L=150°$ మరియు $\angle A=140°$ ఉండునట్లు చతుర్భుజం PLAN నిర్మించగలరా? (**సూచన:** కోణాల మొత్తం ధర్మాన్ని గుర్తుకు తెచ్చుకోండి).
3. ఒక సమాంతర చతుర్భుజంలో దాని ఆసన్న భుజాలు తెలిసినప్పటికీ పై ఉదాహరణలో నిర్మాణం చేయడానికి కోణాల కొలతలు కూడా అవసరమా?



## అభ్యాసం 4.3

**1.** కింది చతుర్భుజాలు నిర్మించండి.

(i) చతుర్భుజం MORE
MO = 6 సెం.మీ.
OR = 4.5 సెం.మీ.
$\angle M = 60°$
$\angle O = 105°$
$\angle R = 105°$

(ii) చతుర్భుజం PLAN
PL = 4 సెం.మీ.
LA = 6.5 సెం.మీ.
$\angle P = 90°$
$\angle A = 110°$
$\angle N = 85°$

(iii) సమాంతర చతుర్భుజం HEAR
HE = 5 సెం.మీ.
EA = 6 సెం.మీ.
$\angle R = 85°$

(iv) దీర్ఘచతురస్రం OKAY
OK = 7 సెం.మీ.
KA = 5 సెం.మీ.

### 4.2.4 When three sides and two included angles are given

Under this type, when you draw a rough sketch, note carefully the "included" angles in particular.

**Example 4:** Construct a quadrilateral ABCD, where AB = 4 cm, BC = 5 cm, CD = 6.5 cm and ∠B = 105° and ∠C = 80°.

**Solution:**

We draw a rough sketch, as usual, to get an idea of how we can start off. Then we can devise a plan to locate the four points (Fig 4.19).



Fig 4.19

**Step 1** Start with taking BC = 5 cm on B. Draw an angle of 105° along BX. Locate A 4 cm away on this. We now have B, C and A (Fig 4.20).



Fig 4.20

**Step 2** The fourth point D is on CY which is inclined at 80° to BC. So make ∠BCY = 80° at C on BC (Fig 4.21).



Fig 4.21



### 4.2.4 మూడు భుజాలు మరియు వాటి మధ్య రెండు కోణాలు ఇచ్చినప్పుడు

ఈ విధమైన నిర్మాణంలో మొదట గీచిన చిత్తుపటంలో ఇవ్వబడిన భుజాల మధ్య కోణాలను జాగ్రత్తగా గమనించాలి.

**ఉదాహరణ4:** AB = 4 సెం.మీ, BC = 5 సెం.మీ., CD=6.5సెం.మీ. మరియు $\angle B = 105°$ మరియు $\angle C = 80°$ గా ఉండునట్లు చతుర్భుజం ABCD ను నిర్మించండి.



**పటం 4.19**

**సాధన:**

ఇంతకు ముందులాగే, ఒక చిత్తుపటం గీచి ప్రారంభిస్తాం. తరువాత మనం నాలుగు బిందువులను గుర్తించడానికి అనుసరించాల్సిన పద్ధతిని రూపొందించాం (పటం 4.19).

**సోపానం 1** B తో ప్రారంభించి BC = 5 సెం.మీ. ఒక రేఖా ఖండం గీయాలి. BX వెంబడి 105° కోణంను గీయండి. దానిపై B నుండి 4 సెం.మీ. దూరంలో A బిందువును గుర్తించాలి. ఇప్పుడు మనకు B, C మరియు A బిందువులు ఉన్నాయి (పటం 4.20).



**పటం 4.20**

**సోపానం 2** నాల్గవ బిందువు D, BC తో 80° కోణం చేస్తూ CY పైన ఉంటుంది. కాబట్టి BC పై C వద్ద $\angle BCY = 80°$ కోణంను నిర్మించాలి (పటం 4.21).



**పటం 4.21**



**Step 3** D is at a distance of 6.5 cm on CY. With C as centre, draw an arc of length 6.5 cm. It cuts CY at D (Fig 4.22).



Fig 4.22

**Step 4** Complete the quadrilateral ABCD. ABCD is the required quadrilateral (Fig 4.23).



Fig 4.23



## THINK, DISCUSS AND WRITE

1. In the above example, we first drew BC. Instead, what could have been be the other starting points?
2. We used some five measurements to draw quadrilaterals so far. Can there be different sets of five measurements (other than seen so far) to draw a quadrilateral? The following problems may help you in answering the question.
   (i) Quadrilateral ABCD with AB = 5 cm, BC = 5.5 cm, CD = 4 cm, AD = 6 cm and $\angle B = 80°$.
   (ii) Quadrilateral PQRS with PQ = 4.5 cm, $\angle P = 70°$, $\angle Q = 100°$, $\angle R = 80°$ and $\angle S = 110°$.

   Construct a few more examples of your own to find sufficiency/insufficiency of the data for construction of a quadrilateral.

**సోపానం 3** CY పై 6.5 సెం.మీ దూరంలో D వుంటుంది. C కేంద్రంగా 6.5 సెం.మీ. పొడవుగల చాపాన్ని గీయాలి. అది CY ను D వద్ద ఖండించినది (పటం 4.22).




**పటం 4.22**

**సోపానం 4** ఇప్పుడు ABCD చతుర్భుజాన్ని పూర్తి చేయండి. ఇదే మనకు కావలసిన ABCD చతుర్భుజం (పటం 4.23).




**పటం 4.23**



## ఆలోచించి, చర్చించి, రాయండి

1. పై ఉదాహరణలో మొదట BC ని గీశాం. దానికి బదులు వేరే బిందువుల నుండి ప్రారంభిస్తే ఏమయ్యేది?
2. చతుర్భుజ నిర్మాణం కొరకు మనం ఇప్పటి వరకు ఐదు కొలతలు ఉపయోగించాం. వేరే ఏదైనా ఐదు కొలతలు (ఇప్పటి వరకు మనం చూడని వేరే కొలతలు) ఉపయోగించుకొని మనం చతుర్భుజం నిర్మించగలమా? ఈ ప్రశ్నకు సమాధానమివ్వడానికి కింది సమస్యలు సహాయపడతాయి.
   (i) AB = 5 సెం.మీ., BC = 5.5 సెం.మీ., CD = 4 సెం.మీ., AD = 6 సెం.మీ. మరియు $\angle B = 80°$ ఉండునట్లు చతుర్భుజం ABCD.
   (ii) PQ = 4.5 సెం.మీ., $\angle P = 70°$, $\angle Q = 100°$, $\angle R = 80°$ మరియు $\angle S = 110°$ ఉండునట్లు చతుర్భుజం PQRS.

చతుర్భుజ నిర్మాణానికి ఇచ్చిన కొలతలు సరిపోతాయా, సరిపోవా అని తెలుసుకోవడానికి మీరే మరికొన్ని ఉదాహరణలు తీసుకొని గీయండి.

## EXERCISE 4.4



**1.** Construct the following quadrilaterals.

(i) Quadrilateral DEAR
DE = 4 cm
EA = 5 cm
AR = 4.5 cm
$\angle E = 60°$
$\angle A = 90°$

(ii) Quadrilateral TRUE
TR = 3.5 cm
RU = 3 cm
UE = 4 cm
$\angle R = 75°$
$\angle U = 120°$

## 4.3 Some Special Cases

To draw a quadrilateral, we used 5 measurements in our work. Is there any quadrilateral which can be drawn with less number of available measurements? The following examples examine such special cases.

**Example 5:** Draw a square of side 4.5 cm.

**Solution:** Initially it appears that only one measurement has been given. Actually we have many more details with us, because the figure is a special quadrilateral, namely a square. We now know that each of its angles is a right angle. (See the rough figure) (Fig 4.24)

This enables us to draw $\Delta$ ABC using SAS condition. Then D can be easily located. Try yourself now to draw the square with the given measurements.




**Fig 4.24**

**Example 6:** Is it possible to construct a rhombus ABCD where AC = 6 cm and BD = 7 cm? Justify your answer.

**Solution:** Only two (diagonal) measurements of the rhombus are given. However, since it is a rhombus, we can find more help from its properties.

The diagonals of a rhombus are perpendicular bisectors of one another.

So, first draw AC = 7 cm and then construct its perpendicular bisector. Let them meet at 0. Cut off 3 cm lengths on either side of the drawn bisector. You now get B and D.

Draw the rhombus now, based on the method described above (Fig 4.25).




**Fig 4.25**

### TRY THESE

1. How will you construct a rectangle PQRS if you know only the lengths PQ and QR?
2. Construct the kite EASY if AY = 8 cm, EY = 4 cm and SY = 6 cm (Fig 4.26). Which properties of the kite did you use in the process?




**Fig 4.26**

## అభ్యాసం 4.4



**1.** కింది చతుర్భుజాలు నిర్మించండి.

(i) చతుర్భుజం DEAR
DE = 4 సెం.మీ.
EA = 5 సెం.మీ.
AR = 4.5 సెం.మీ.
$\angle E = 60°$
$\angle A = 90°$

(ii) చతుర్భుజం TRUE
TR = 3.5 సెం.మీ.
RU = 3 సెం.మీ.
UE = 4 సెం.మీ.
$\angle R = 75°$
$\angle U = 120°$

## 4.3 కొన్ని ప్రత్యేక సందర్భాలు

మనం ఇప్పటివరకు ఒక చతుర్భుజాన్ని నిర్మించడానికి 5 కొలతలు ఉపయోగించాము. 5 కంటే తక్కువ కొలతలు ఇచ్చినపుడు మనం ఏదైనా చతుర్భుజాన్ని నిర్మించగలమా? క్రింది ఉదాహరణలు అలాంటి కొన్ని ప్రత్యేక సందర్భాలను వివరిస్తున్నాయి.

**ఉదాహరణ 5 :** 4.5 సెం.మీ. భుజం గల చతురస్రం నిర్మించండి.




**పటం 4.24**

**సాధన :** మనకు సమస్యలో ఒకే ఒక కొలత 4.5 సెం.మీ ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. కానీ నిజానికి మనకు ఇంకా ఎక్కువ వివరాలు తెలుస్తాయి. ఎందుకనగా మనం నిర్మించబోయేది ఒక ప్రత్యేకమైన చతుర్భుజం. అదొక 'చతురస్రం'. అందులో ప్రతి కోణం లంబకోణం అవుతుంది. చిత్తుపటం చూడండి (పటం 4.24).
దీని వలన మనకు భు. కో. భు. నియమం ద్వారా $\Delta$ ABC ను నిర్మించడానికి వీలవుతుంది. తరువాత నాల్గవ బిందువు D ను సులభంగా గుర్తించవచ్చును. ఇప్పుడు చతురస్రాన్ని మీరే గీయడానికి ప్రయత్నించండి.

**ఉదాహరణ 6 :** AC = 6 సెం.మీ మరియు BD = 7 సెం.మీ ఉండునట్లు ABCD రాంబస్ నిర్మించడం సాధ్యమేనా? మీ సమాధానాన్ని సమర్థించండి.

**సాధన :** కావలసిన రాంబస్ యొక్క రెండు (కర్ణాల) కొలతలు మాత్రం ఇవ్వబడ్డాయి. అయితే అది రాంబస్ అయినందున దాని ధర్మాల నుండి ఎక్కువ వివరాలను పొందవచ్చును. రాంబస్ లో కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి.




**పటం 4.25**

అందువలన, మొదట AC = 7 సెం.మీ. రేఖాఖండం గీయాలి. తరువాత AC భుజానికి లంబసమద్విఖండన రేఖ గీచి, ఖండన బిందువు 'O'ను గుర్తించాలి. 'O' కేంద్రంగా లంబసమద్విఖండన రేఖపై ఇరువైపులా 3సెం.మీ. వ్యాసార్థంతో చాపరేఖలు గీచి, ఖండన బిందువులు B, D లను గుర్తించాలి.
ఇప్పుడు పైన తెలిపిన విధంగా రాంబస్‌ను నిర్మించండి (పటం 4.25).

### ప్రయత్నించండి

1. PQ మరియు QR భుజాల పొడవులు మాత్రమే తెలిసినపుడు PQRS దీర్ఘచతురస్రాన్ని ఎలా నిర్మిస్తారు?
2. AY= 8 సెం.మీ, EY = 4 సెం.మీ. మరియు SY = 6 సెం.మీ. ఉండునట్లు గాలిపటం EASY ను నిర్మించండి (పటం 4.26)? ఈ ప్రక్రియలో మీరు గాలిపటం యొక్క ఏయే ధర్మాలు ఉపయోగించారు?




**పటం 4.26**



## EXERCISE 4.5

Draw the following.

1. The square READ with RE = 5.1 cm.
2. A rhombus whose diagonals are 5.2 cm and 6.4 cm long.
3. A rectangle with adjacent sides of lengths 5 cm and 4 cm.
4. A parallelogram OKAY where OK = 5.5 cm and KA = 4.2 cm. Is it unique?

## WHAT HAVE WE DISCUSSED?

1. Five measurements can determine a quadrilateral uniquely.
2. A quadrilateral can be constructed uniquely if the lengths of its four sides and a diagonal is given.
3. A quadrilateral can be constructed uniquely if its two diagonals and three sides are known.
4. A quadrilateral can be constructed uniquely if its two adjacent sides and three angles are known.
5. A quadrilateral can be constructed uniquely if its three sides and two included angles are given.





## అభ్యాసం 4.5

క్రింది చతుర్భుజాలు నిర్మించండి.

1. RE = 5.1 సెం.మీ. భుజం గల చతురస్రం READ.
2. 6.4 సెం.మీ. మరియు 5.2 సెం.మీ. కర్ణాలు గల రాంబస్
3. ఆసన్న భుజాల పొడవులు 5 సెం.మీ. మరియు 4 సెం.మీ. గల దీర్ఘచతురస్రం
4. OK = 5.5 సెం.మీ. మరియు KA = 4.2 సెం.మీ. ఉండునట్లు సమాంతర చతుర్భుజం OKAY ఇది ఏకైకమా?

## మనం ఏమి చర్చించుకున్నాం?

1. ఏకైక చతుర్భుజ నిర్మాణానికి ఐదు కొలతలు అవసరం.
2. నాలుగు భుజాలు మరియు ఒక కర్ణం కొలత ఇచ్చినప్పుడు ఏకైక చతుర్భుజాన్ని నిర్మించవచ్చు.
3. రెండు కర్ణాలు మరియు మూడు భుజాలు ఇచ్చినప్పుడు ఏకైక చతుర్భుజాన్ని నిర్మించవచ్చు.
4. రెండు ఆసన్న భుజాలు మరియు మూడు కోణాలు ఇచ్చినప్పుడు ఏకైక చతుర్భుజాన్ని నిర్మించవచ్చు.
5. మూడు భుజాలు మరియు వాటి మధ్య కోణాలు ఇచ్చినప్పుడు ఏకైక చతుర్భుజాన్ని నిర్మించవచ్చు.



# Data Handling

CHAPTER 5

0852CH05

## 5.1 Looking for Information



In your day-to-day life, you might have come across information, such as:

(a) Runs made by a batsman in the last 10 test matches.

(b) Number of wickets taken by a bowler in the last 10 ODIs.

(c) Marks scored by the students of your class in the Mathematics unit test.

(d) Number of story books read by each of your friends etc.

The information collected in all such cases is called **data**. Data is usually collected in the context of a situation that we want to study. For example, a teacher may like to know the average height of students in her class. To find this, she will write the heights of all the students in her class, organise the data in a systematic manner and then interpret it accordingly.

Sometimes, data is represented **graphically** to give a clear idea of what it represents. Do you remember the different types of graphs which we have learnt in earlier classes?

**1. A Pictograph:** Pictorial representation of data using symbols.




(i) How many cars were produced in the month of July?

(ii) In which month were maximum number of cars produced?

# దత్తాంశ నిర్వహణ

అధ్యాయం
5

L5B6J9

## 5.1. సమాచార సేకరణ



నిత్య జీవితంలో మీరు ఈ క్రింది విధమైన సమాచార వివరాలు చూసే ఉంటారు.

(a) ఒక బ్యాట్స్ మెన్ గత 10 టెస్టులలో చేసిన పరుగులు.

(b) ఒక బౌలర్ గత 10 వన్డే మ్యాచులలో తీసిన వికెట్లు.

(c) మీ తరగతిలోని విద్యార్థులు గణిత యూనిట్ పరీక్షలో సాధించిన మార్కులు

(d) మీ స్నేహితులలో ప్రతి ఒక్కరు చదివిన కథల పుస్తకాల సంఖ్య మొదలైనవి.

పై అన్ని సందర్భాలలో సేకరించిన సమాచారాన్ని **దత్తాంశం** అని అంటారు. మనం అధ్యయనం చేస్తున్న సందర్భానికి అనుగుణంగా దత్తాంశాన్ని సేకరించడం జరుగుతుంది.
ఉదాహరణకు, ఒక ఉపాధ్యాయురాలు తన తరగతిలోని పిల్లల సరాసరి ఎత్తు కనుగొనాలి అనుకున్నారు దాని కొరకు ఆమె తన తరగతిలోని విద్యార్థులందరి ఎత్తులను రాసుకొని దానిని క్రమబద్ధమైన విధానంలో నిర్వహిస్తారు మరియు దానికి అనుగుణమైన వివరణ ఇస్తారు.

ఒక్కొక్కసారి దత్తాంశాన్ని స్పష్టంగా ప్రదర్శించుటకు వాటిని **రేఖాచిత్ర రూపం**లో చూపిస్తారు. క్రింది తరగతులలో మీరు నేర్చుకున్న వివిధ రకాల గ్రాఫులు గుర్తున్నాయా?

1. **పటచిత్రం:** దత్తాంశాన్ని గుర్తులు (బొమ్మలు) రూపంలో ప్రదర్శించుట

 = 100 కార్లు ← ఒక గుర్తు వంద కార్లను చూపుతుంది.

| | | |
|---|---|---|
| జూలై |  | = 250  అనేది వందలో అర్ధభాగం సూచించును |
| ఆగష్టు |  | = 300 |
| సెప్టెంబర్ |  | = ? |

(i) జూలై నెలలో ఎన్ని కార్లు ఉత్పత్తి చేయబడ్డాయి?

(ii) ఏ నెలలో ఎక్కువ కార్లు ఉత్పత్తి చేయబడ్డాయి?

2. **A bar graph:** A display of information using bars of uniform width, their heights being proportional to the respective values.




(i) What is the information given by the bar graph?

(ii) In which year is the increase in the number of students maximum?

(iii) In which year is the number of students maximum?

(iv) State whether true or false:

'The number of students during 2005-06 is twice that of 2003-04.'

3. **Double Bar Graph:** A bar graph showing two sets of data simultaneously. It is useful for the comparison of the data.




(i) What is the information given by the double bar graph?

(ii) In which subject has the performance improved the most?

(iii) In which subject has the performance deteriorated?

(iv) In which subject is the performance at par?

**2. కమ్మీ రేఖాచిత్రం (దిమ్మె రేఖాచిత్రం):** ఒకే వెడల్పు కలిగి, వాటి దత్తాంశాలకు అనుపాతంలో ఎత్తులను కలిగి ఉండే కమ్మీల రూపంలో సమాచారాన్ని చూపించే చిత్రాలు.




కమ్మీల ఎత్తులు, ప్రతి విభాగం యొక్క పరిమాణంను తెలియజేయును.

కమ్మీలు సమాన వెడల్పు కలిగి ఉండి, వాటి మధ్య సమాన ఖాళీలను కలిగి ఉంటాయి.

(i) ఈ కమ్మీ రేఖాచిత్రం తెలియజేస్తున్న సమాచారం ఏమిటి?

(ii) ఏ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యలోని పెరుగుదల గరిష్ఠంగా ఉంది?

(iii) ఏ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉంది?

(iv) ఈ క్రింది వాక్యం తప్పో, ఒప్పో తెలపండి.

'2005-06లోని విద్యార్థుల సంఖ్య, 2003-04లోని విద్యార్థుల సంఖ్యకు రెట్టింపు.'

**3. జంట కమ్మీ రేఖా చిత్రం:** రెండు రకాల దత్తాంశ వివరాలను ఒకేసారి చూపించే కమ్మీ చిత్రం. రెండు రకాల దత్తాంశ వివరాలను పోల్చడానికి ఇది ఉపయోగపడును.




(i) పై జంట కమ్మీ రేఖాచిత్రం తెలియజేస్తున్న సమాచారం ఏమిటి?

(ii) ఏ విషయం నందు ప్రతిభలో అత్యధిక పెరుగుదల ఉంది?

(iii) ఏ విషయం నందు ప్రతిభ క్షీణించింది?

(iv) ఏ విషయం నందు విద్యార్థుల ప్రతిభ నిలకడగా ఉంది?

## THINK, DISCUSS AND WRITE

If we change the position of any of the bars of a bar graph, would it change the information being conveyed? Why?



## TRY THESE

Draw an appropriate graph to represent the given information.

1.

| Month | July | August | September | October | November | December |
|---|---|---|---|---|---|---|
| Number of watches sold | 1000 | 1500 | 1500 | 2000 | 2500 | 1500 |

2.

| Children who prefer | School A | School B | School C |
|---|---|---|---|
| Walking | 40 | 55 | 15 |
| Cycling | 45 | 25 | 35 |

3. Percentage wins in ODI by 8 top cricket teams.

| Teams | From Champions Trophy to World Cup-06 | Last 10 ODI in 07 |
|---|---|---|
| South Africa | 75% | 78% |
| Australia | 61% | 40% |
| Sri Lanka | 54% | 38% |
| New Zealand | 47% | 50% |
| England | 46% | 50% |
| Pakistan | 45% | 44% |
| West Indies | 44% | 30% |
| India | 43% | 56% |

## 5.2 Organising Data

Usually, data available to us is in an unorganised form called **raw data**. To draw meaningful inferences, we need to organise the data systematically. For example, a group of students was asked for their favourite subject. The results were as listed below:

Art, Mathematics, Science, English, Mathematics, Art, English, Mathematics, English, Art, Science, Art, Science, Science, Mathematics, Art, English, Art, Science, Mathematics, Science, Art.

Which is the most liked subject and the one least liked?

## ఆలోచించి, చర్చించి, రాయండి

కమ్మీ రేఖా చిత్రంలో ఏదైనా కమ్మీ యొక్క స్థానాన్ని మార్చినట్లయితే, అది తెలియజేస్తున్న సమాచారంలో మార్పు జరుగుతుందా? ఎందుకు?



## ప్రయత్నించండి

ఇచ్చిన వివరాలకు సరైన కమ్మీ రేఖా చిత్రాలను గీయండి.

1.

| నెల | జూలై | ఆగష్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ |
|---|---|---|---|---|---|---|
| అమ్మిన గడియారాల సంఖ్య | 1000 | 1500 | 1500 | 2000 | 2500 | 1500 |

2.

| పిల్లల ఎంపిక | పాఠశాల A | పాఠశాల B | పాఠశాల C |
|---|---|---|---|
| నడక | 40 | 55 | 15 |
| సైకిల్ తొక్కడం | 45 | 25 | 35 |

3. 8 అత్యుత్తమ క్రికెట్ జట్లు ODI లలో సాధించిన విజయాల శాతం

| జట్లు | ఛాంపియన్స్ ట్రోఫీ నుండి ప్రపంచ కప్ – 2006 వరకు | 2007లో గత 10 ODI లు |
|---|---|---|
| దక్షిణాఫ్రికా | 75% | 78% |
| ఆస్ట్రేలియా | 61% | 40% |
| శ్రీలంక | 54% | 38% |
| న్యూజిలాండ్ | 47% | 50% |
| ఇంగ్లాండ్ | 46% | 50% |
| పాకిస్తాన్ | 45% | 44% |
| వెస్టిండీస్ | 44% | 30% |
| ఇండియా | 43% | 56% |

## 5.2 దత్తాంశ నిర్వహణ

సాధారణంగా మనకు అందుబాటులో గల, క్రమపద్ధతిలో లేని సమాచారమును **ముడి దత్తాంశము** అని అంటారు. అర్థవంత విశ్లేషణ కొరకు ముడి దత్తాంశమును క్రమపద్ధతిలో అమర్చుకోవాలి. ఉదాహరణకు, కొంత మంది విద్యార్థులను వారికి ఇష్టమైన విషయం ఏదో అడగడం జరిగింది. ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

కళలు, గణితం, విజ్ఞానం, ఆంగ్లం, గణితం, కళలు, ఆంగ్లం, గణితం, ఆంగ్లం, కళలు, విజ్ఞానం, కళలు, విజ్ఞానం, విజ్ఞానం, గణితం, కళలు, ఆంగ్లం, కళలు, విజ్ఞానం, గణితం, విజ్ఞానం, కళలు.

ఎక్కువ మంది ఇష్టపడే విషయం మరియు తక్కువ మంది ఇష్టపడే విషయం ఏది?

It is not easy to answer the question looking at the choices written haphazardly. We arrange the data in Table 5.1 using tally marks.

**Table 5.1**

| Subject | Tally Marks | Number of Students |
|---|---|---|
| Art | ~~\|\|\|\|~~ \|\| | 7 |
| Mathematics | ~~\|\|\|\|~~ | 5 |
| Science | ~~\|\|\|\|~~ \| | 6 |
| English | \|\|\|\| | 4 |

The number of tallies before each subject gives the number of students who like that particular subject.

This is known as the **frequency** of that subject.

**Frequency gives the number of times that a particular entry occurs**.

From Table 5.1, Frequency of students who like English is 4

Frequency of students who like Mathematics is 5

The table made is known as **frequency distribution table** as it gives the number of times an entry occurs.

**TRY THESE**



1. A group of students were asked to say which animal they would like most to have as a pet. The results are given below:
   dog, cat, cat, fish, cat, rabbit, dog, cat, rabbit, dog, cat, dog, dog, dog, cat, cow, fish, rabbit, dog, cat, dog, cat, cat, dog, rabbit, cat, fish, dog.
   Make a frequency distribution table for the same.

## 5.3 Grouping Data

The data regarding choice of subjects showed the occurrence of each of the entries several times. For example, Art is liked by 7 students, Mathematics is liked by 5 students and so on (Table 5.1). This information can be displayed graphically using a pictograph or a bargraph. Sometimes, however, we have to deal with a large data. For example, consider the following marks (out of 50) obtained in Mathematics by 60 students of Class VIII:

21, 10, 30, 22, 33, 5, 37, 12, 25, 42, 15, 39, 26, 32, 18, 27, 28, 19, 29, 35, 31, 24, 36, 18, 20, 38, 22, 44, 16, 24, 10, 27, 39, 28, 49, 29, 32, 23, 31, 21, 34, 22, 23, 36, 24, 36, 33, 47, 48, 50, 39, 20, 7, 16, 36, 45, 47, 30, 22, 17.

If we make a frequency distribution table for each observation, then the table would be too long, so, for convenience, we make groups of observations say, 0-10, 10-20 and so on, and obtain a frequency distribution of the number of observations falling in each

ముడి దత్తాంశంను చూసీ చూడగానే కావలసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం అంత సులువు కాదు. గణన చిహ్నాలను ఉపయోగించి ఈ దత్తాంశాన్ని పట్టిక 5.1లో పొందుపరుద్దాం.

**పట్టిక 5.1**

| విషయం | గణన చిహ్నాలు | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| కళలు | ~~\|\|\|\|~~ \|\| | 7 |
| గణితం | ~~\|\|\|\|~~ | 5 |
| విజ్ఞానం | ~~\|\|\|\|~~ \| | 6 |
| ఆంగ్లం | \|\|\|\| | 4 |

ప్రతి విషయానికి ఎదురుగా ఉన్న గణన చిహ్నాల సంఖ్య, ఆ విషయాన్ని ఇష్టపడే విద్యార్థుల సంఖ్యను తెలియజేస్తుంది.

దీనిని ఆ విషయపు **పౌనఃపున్యం** అంటారు.

**పౌనఃపున్యం అనేది ఆ విషయం ఎన్నిసార్లు వచ్చిందో తెలియజేస్తుంది.**

పట్టిక 5.1 నుండి, ఆంగ్లమును ఇష్టపడే వారి పౌనఃపున్యం '4'

గణితంను ఇష్టపడే వారి పౌనఃపున్యం '5'

ఈ విధమైన పట్టికను **పౌనఃపున్య విభాజన పట్టిక** అంటాము. ఇది ప్రతీ అంశం ఎన్నిసార్లు వచ్చిందో తెలుపుతుంది.

## ప్రయత్నించండి



1. కొంత మంది విద్యార్థులను, వారు దేనిని పెంపుడు జంతువుగా కలిగి ఉండటానికి ఇష్టపడతారో అడగడం జరిగింది. జవాబులు క్రింద ఇవ్వబడ్డాయి:
కుక్క, పిల్లి, పిల్లి, చేప, పిల్లి, కుందేలు, కుక్క, పిల్లి, కుందేలు, కుక్క, పిల్లి, కుక్క, కుక్క, కుక్క, పిల్లి, ఆవు, చేప, కుందేలు, కుక్క, పిల్లి, కుక్క, పిల్లి, పిల్లి, కుక్క, కుందేలు, పిల్లి, చేప, కుక్క. ఈ వివరాలకు ఒక పౌనఃపున్య విభాజన పట్టిక తయారు చేయండి.

## 5.3 దత్తాంశ వర్గీకరణ

ఒక్కొక్క విషయం ఎక్కువసార్లు రావడాన్ని ఇష్టపడే విషయాల ప్రాతిపదికన ఏర్పడిన దత్తాంశం చూపుతుంది. ఉదాహరణకు కళలను 7గురు విద్యార్థులు, గణితమును 5గురు విద్యార్థులు ఇష్టపడతారు. ఇదే విధంగా మిగిలిన విద్యార్థులు ఇష్టపడుతున్నారు (పటం 5.1). ఈ వివరాలను పట రూపంలో లేదా కమ్మీ రేఖాచిత్రం లేదా దిమ్మె రేఖాచిత్రం ద్వారా చూపవచ్చు. కొన్ని సందర్భములలో పెద్దదైన దత్తాంశంతో పని చేయవలసి ఉంటుంది. ఉదాహరణకు 8వ తరగతిలో 60 మంది విద్యార్థులు గణితంలో (50 మార్కులకు గాను) పొందిన మార్కులను పరిశీలించండి.

21, 10, 30, 22, 33, 5, 37, 12, 25, 42, 15, 39, 26, 32, 18, 27, 28, 19, 29, 35, 31, 24, 36, 18, 20, 38, 22, 44, 16, 24, 10, 27, 39, 28, 49, 29, 32, 23, 31, 21, 34, 22, 23, 36, 24, 36, 33, 47, 48, 50, 39, 20, 7, 16, 36, 45, 47, 30, 22, 17.

ప్రతి రాశిని ఉపయోగించి మనం పౌనఃపున్య విభాజన పట్టికను తయారు చేసినచో చాలా పొడవుగా ఉంటుంది. దీనిని సులభం చేయడానికి రాశులను 0–10, 10–20, ... మొదలగు సమూహాలుగా తీసుకుని, ప్రతి సమూహంలో వచ్చే పరిశీలనాంశాల సంఖ్యతో పౌనఃపున్య విభాజనాన్ని పొందవచ్చు.

group. Thus, the frequency distribution table for the above data can be.

**Table 5.2**

| Groups | Tally Marks | Frequency |
|---|---|---|
| 0-10 | \|\| | 2 |
| 10-20 | 卌 卌 | 10 |
| 20-30 | 卌 卌 卌 卌 \| | 21 |
| 30-40 | 卌 卌 卌 \|\|\|\| | 19 |
| 40-50 | 卌 \|\| | 7 |
| 50-60 | \| | 1 |
| | **Total** | **60** |

Data presented in this manner is said to be **grouped** and the distribution obtained is called **grouped frequency distribution**. It helps us to draw meaningful inferences like –

(1) Most of the students have scored between 20 and 40.

(2) Eight students have scored more than 40 marks out of 50 and so on.

Each of the groups 0-10, 10-20, 20-30, etc., is called a **Class Interval** (or briefly a class).

Observe that 10 occurs in both the classes, i.e., 0-10 as well as 10-20. Similarly, 20 occurs in classes 10-20 and 20-30. But it is not possible that an observation (say 10 or 20) can belong simultaneously to two classes. To avoid this, we adopt the convention that the common observation will belong to the higher class, i.e., 10 belongs to the class interval 10-20 (and not to 0-10). Similarly, 20 belongs to 20-30 (and not to 10-20). In the class interval, 10-20, 10 is called the **lower class limit** and 20 is called the **upper class limit**. Similarly, in the class interval 20-30, 20 is the lower class limit and 30 is the upper class limit. Observe that the difference between the upper class limit and lower class limit for each of the class intervals 0-10, 10-20, 20-30 etc., is equal, (10 in this case). This difference between the upper class limit and lower class limit is called the **width** or **size** of the class interval.

## TRY THESE



1. Study the following frequency distribution table and answer the questions given below.

**Frequency Distribution of Daily Income of 550 workers of a factory**

**Table 5.3**

| Class Interval (Daily Income in `) | Frequency (Number of workers) |
|---|---|
| 100-125 | 45 |
| 125-150 | 25 |

పై దత్తాంశం యొక్క పౌనఃపున్య విభాజన పట్టికను క్రింది విధంగా చూపవచ్చు.

**పట్టిక 5.2**

| తరగతులు | గణన చిహ్నాలు | పౌనఃపున్యం |
|---|---|---|
| 0-10 | \|\| | 2 |
| 10-20 | 𝍸 𝍸 | 10 |
| 20-30 | 𝍸 𝍸 𝍸 𝍸 \| | 21 |
| 30-40 | 𝍸 𝍸 𝍸 \|\|\|\| | 19 |
| 40-50 | 𝍸 \|\| | 7 |
| 50-60 | \| | 1 |
| | **మొత్తం** | **60** |

దత్తాంశమును పై విధంగా చూపిన దానిని **వర్గీకృత దత్తాంశ**మని, ఈ విధంగా విభజన చేయబడిన దత్తాంశమును **వర్గీకృత పౌనఃపున్య విభాజనము** అని అంటారు. ఇది ఈ క్రింది అర్థవంతమైన ప్రతిపాదనలు చేయడానికి ఉపయోగపడును.

(1) ఎక్కువ మంది విద్యార్థులు 20, 40 ల మధ్య మార్కులు పొందారు.

(2) ఎనిమిది మంది విద్యార్థులు 50కి గాను 40 కంటే ఎక్కువ మార్కులు సాధించారు మొదలైనవి.

0-10, 10-20, 20-30.......... మొదలగు సమూహాలలో ప్రతీ దానిని **తరగతి అంతరం** (లేదా సూక్ష్మంగా **తరగతి**) అంటాము.

0–10 మరియు 10–20 రెండు తరగతులలోనూ 10 వచ్చినట్లు గమనించవచ్చును. అదేవిధంగా 20 కూడా 10–20 మరియు 20–30 తరగతులలో వచ్చింది. అయితే ఒకే రాశి (10 లేదా 20) రెండు తరగతులలో ఉండడానికి అవకాశం లేదు. దీనిని అధిగమించడానికి ఈ విధమైన ఉమ్మడి రాశులను పై తరగతికి చెందినట్లుగా భావించడం ఒక సాంప్రదాయంగా తీసుకుంటాం. అనగా 10ను (0–10 తరగతిలో కాకుండా) 10–20 తరగతిలో తీసుకుందాం. అదేవిధంగా 20ను (10–20 తరగతిలో కాకుండా) 20–30 తరగతిలో తీసుకుందాం. 10–20 తరగతిలో 10ను ఆ తరగతి యొక్క **దిగువ అవధి** అనీ, 20ను **ఎగువ అవధి** అనీ అంటారు. అదే విధంగా 20–30 తరగతిలో 20ను దిగువ అవధి అనీ, 30ను ఎగువ అవధి అనీ అంటారు. 0–10, 10–20, 20–30, ... మొదలైన తరగతులలో ఒక తరగతి యొక్క ఎగువ అవధి, దిగువ అవధుల భేదం సమానము (ఈ సంధర్భంలో 10) అని గమనించండి. ఒక తరగతి యొక్క ఎగువ అవధి, దిగువ అవధుల భేదను ఆ తరగతి యొక్క **వెడల్పు** లేదా **పరిమాణం** అని అంటారు.

## ప్రయత్నించండి



1. దిగువ ఇవ్వబడిన పౌనఃపున్య విభాజన పట్టికను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **ఒక కర్మాగారంలోని 550 మంది దినసరి కార్మికుల వేతనాల పౌనఃపున్య విభాజనము క్రింది విధంగా ఉంది.**

**పట్టిక – 5.3**

| తరగతి అంతరం (రోజు కూలీ రూ.లలో) | పౌనఃపున్యం (కార్మికుల సంఖ్య) |
|---|---|
| 100-125 | 45 |
| 125-150 | 25 |



| | |
|---|---|
| 150-175 | 55 |
| 175-200 | 125 |
| 200-225 | 140 |
| 225-250 | 55 |
| 250-275 | 35 |
| 275-300 | 50 |
| 300-325 | 20 |
| **Total** | **550** |

(i) What is the size of the class intervals?
(ii) Which class has the highest frequency?
(iii) Which class has the lowest frequency?
(iv) What is the upper limit of the class interval 250-275?
(v) Which two classes have the same frequency?

2. Construct a frequency distribution table for the data on weights (in kg) of 20 students of a class using intervals 30-35, 35-40 and so on.

40, 38, 33, 48, 60, 53, 31, 46, 34, 36, 49, 41, 55, 49, 65, 42, 44, 47, 38, 39.

### 5.3.1 Bars with a difference

Let us again consider the grouped frequency distribution of the marks obtained by 60 students in Mathematics test. (Table 5.4)

**Table 5.4**

| Class Interval | Frequency |
|---|---|
| 0-10 | 2 |
| 10-20 | 10 |
| 20-30 | 21 |
| 30-40 | 19 |
| 40-50 | 7 |
| 50-60 | 1 |
| **Total** | **60** |




**Fig 5.1**

This is displayed graphically as in the adjoining graph (Fig 5.1).

Is this graph in any way different from the bar graphs which you have drawn in Class VII? Observe that, here we have represented the groups of observations (i.e., class intervals)



| | |
|---|---|
| 150-175 | 55 |
| 175-200 | 125 |
| 200-225 | 140 |
| 225-250 | 55 |
| 250-275 | 35 |
| 275-300 | 50 |
| 300-325 | 20 |
| **మొత్తం** | **550** |

(i) తరగతి అంతరాల పరిమాణం ఎంత?
(ii) ఏ తరగతి గరిష్ట పౌనఃపున్యం కలిగి ఉంది?
(iii) ఏ తరగతి కనిష్ట పౌనఃపున్యం కలిగి ఉంది?
(iv) 250-275 తరగతి ఎగువ అవధి ఎంత?
(v) ఏ రెండు తరగతులు ఒకే పౌనఃపున్యం కలిగి ఉన్నాయి?

2. 30-35,35-40,.....మొదలగు తరగతులను ఉపయోగించి క్రింది చూపిన 20 మంది విద్యార్థుల బరువుల(కి.గ్రా.లలో) వివరాలకు పౌనఃపున్య విభాజన పట్టికను తయారుచేయండి.

40, 38, 33, 48, 60, 53, 31, 46, 34, 36, 49, 41, 55, 49, 65, 42, 44, 47, 38, 39.

### 5.3.1 విభిన్న కమ్మీ రేఖా చిత్రాలు

60 మంది విద్యార్థులు గణిత పరీక్షలో పొందిన మార్కుల వర్గీకృత పౌనఃపున్య విభాజన పట్టికను మరొకసారి తీసుకుందాం (పట్టిక 5.4).

**పట్టిక 5.4**

| తరగతి అంతరం | పౌనఃపున్యం |
|---|---|
| 0-10 | 2 |
| 10-20 | 10 |
| 20-30 | 21 |
| 30-40 | 19 |
| 40-50 | 7 |
| 50-60 | 1 |
| **మొత్తం** | **60** |




**పటం 5.1**

ఇది పట రూపంలో ప్రక్కనున్న రేఖా చిత్రంలో చూపబడింది. (పటం 5.1)

ఈ రేఖాచిత్రం మీరు 7వ తరగతిలో గీచిన చిత్రాలకంటే ఏవిధంగానైనా భిన్నంగా ఉందా? ఇక్కడ పరిశీలనాంశముల సమూహాలను (తరగతి అంతరాలను)

on the horizontal axis. The **height** of the bars show the **frequency** of the class-interval. Also, there is no gap between the bars as there is no gap between the class-intervals.

The graphical representation of data in this manner is called a **histogram**.

The following graph is another histogram (Fig 5.2).




**Fig 5.2**

From the bars of this histogram, we can answer the following questions:

(i) How many teachers are of age 45 years or more but less than 50 years?

(ii) How many teachers are of age less than 35 years?

## TRY THESE

1. Observe the histogram (Fig 5.3) and answer the questions given below.




**Fig 5.3**



(i) What information is being given by the histogram?

(ii) Which group contains maximum girls?

క్షితిజ సమాంతర అక్షంపై చూపబడింది. కమ్మీల పొడవులు తరగతి అంతరం యొక్క పౌనఃపున్యములను సూచించును. అంతేగాక తరగతి అంతరముల మధ్య ఖాళీ లేనందున కమ్మీల మధ్య కూడా అంతరం లేదు.

దత్తాంశాన్ని ఈ విధంగా దిమ్మెల రూపంలో సూచించు రేఖాచిత్రాన్ని **సోపాన రేఖా చిత్రం** అంటారు. మరొక సోపాన రేఖా చిత్రం (పటం 5.2 లో) చూడండి.




**పటం 5.2**

ఈ సోపాన చిత్రం యొక్క కమ్మీల నుండి మనం కింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వవచ్చు.

(i) 45సం॥ లేదా అంత కంటే ఎక్కువ, 50సం॥ కంటే తక్కువ వయస్సు గల ఉపాధ్యాయులు ఎంత మంది?

(ii) 35 సం॥ కంటే తక్కువ వయస్సు గల ఉపాధ్యాయులు ఎంత మంది?

## ప్రయత్నించండి

1. సోపాన రేఖాచిత్రం గమనించి (పటం 5.3) క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.




**పటం 5.3**

(i) పై సోపాన రేఖాచిత్రం ఏ వివరాల్ని తెలియజేస్తుంది?

(ii) ఏ తరగతి అంతరంలో బాలికలు ఎక్కువగా ఉన్నారు?



(iii) How many girls have a height of 145 cms and more?

(iv) If we divide the girls into the following three categories, how many would there be in each?

| | |
|---|---|
| 150 cm and more | — Group A |
| 140 cm to less than 150 cm | — Group B |
| Less than 140 cm | — Group C |



## EXERCISE 5.1

**1.** For which of these would you use a histogram to show the data?

(a) The number of letters for different areas in a postman's bag.

(b) The height of competitors in an athletics meet.

(c) The number of cassettes produced by 5 companies.

(d) The number of passengers boarding trains from 7:00 a.m. to 7:00 p.m. at a station.

Give reasons for each.

**2.** The shoppers who come to a departmental store are marked as: man (M), woman (W), boy (B) or girl (G). The following list gives the shoppers who came during the first hour in the morning:

W W W G B W W M G G M M W W W W G B M W B G G M W W M M W W
W M W B W G M W W W W G W M M W W M W G W M G W M M B G G W

Make a frequency distribution table using tally marks. Draw a bar graph to illustrate it.

**3.** The weekly wages (in `) of 30 workers in a factory are.

830, 835, 890, 810, 835, 836, 869, 845, 898, 890, 820, 860, 832, 833, 855, 845, 804, 808, 812, 840, 885, 835, 835, 836, 878, 840, 868, 890, 806, 840

Using tally marks make a frequency table with intervals as 800–810, 810–820 and so on.

**4.** Draw a histogram for the frequency table made for the data in Question 3, and answer the following questions.

(i) Which group has the maximum number of workers?

(ii) How many workers earn ` 850 and more?

(iii) How many workers earn less than ` 850?

**5.** The number of hours for which students of a particular class watched television during holidays is shown through the given graph.

Answer the following.

(i) For how many hours did the maximum number of students watch TV?

(ii) How many students watched TV for less than 4 hours?

(iii) 145 సెం.మీ మరియు అంతకంటే ఎక్కువ ఎత్తుగల బాలికలు ఎందరు?

(iv) బాలికలను క్రింది మూడు భాగాలుగా విభజించినచో ప్రతి సమూహంలో ఎంత మంది బాలికలు ఉన్నారు?
150 సెం.మీ. మరియు అంతకంటే ఎక్కువ– సమూహం A
140 సెం.మీ. నుండి 150 సెం.మీ. కంటే తక్కువ– సమూహము B
140 సెం.మీ. కంటే తక్కువ – సమూహం C



## అభ్యాసం - 5.1

**1.** క్రింది ఏ సందర్భాలలో దత్తాంశమును చూపడానికి సోపాన రేఖాచిత్రం ఉపయోగిస్తారు?

(a) ఒక తపాల బంట్రోతు సంచిలో వివిధ ప్రాంతాలకు చెందిన ఉత్తరాల సంఖ్య.

(b) ఒక ఆటల పోటీలో పాల్గొంటున్న పోటీదారుల ఎత్తులు.

(c) ఐదు సంస్థలు తయారు చేసిన క్యాసెట్ల సంఖ్య.

(d) ఒక స్టేషన్‌లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు రైలు ఎక్కుతున్న ప్రయాణికుల సంఖ్య.

ప్రతీ దానికి కారణాలు చెప్పండి.

**2.** ఒక డిపార్ట్మెంటల్ స్టోర్‌కు వచ్చిన వినియోగదారుల వివరాలు క్రింది విధంగా సూచించబడ్డాయి: పురుషులు (M), స్త్రీలు (W), బాలురు (B), బాలికలు (G) ఉదయం మొదటి గంటలో వచ్చిన వివిధ వినియోగదారుల వివరాలను క్రింది జాబితా తెలియజేస్తుంది.

W W W G B W W M G G M M W W W W G B M W B G G M W W M M W W
W M W B W G M W W W W G W M M W W M W G W M G W M M B G G W

గణన చిహ్నాలను ఉపయోగించి పౌనఃపున్య విభాజన పట్టికను తయారు చేయండి. దానిని వివరించుటకు కమ్మీ రేఖా చిత్రం గీయండి.

**3.** ఒక కర్మాగారంలో పనిచేసే 30 మంది కార్మికుల వారపు భత్యం.(` లలో)

830, 835, 890, 810, 835, 836, 869, 845, 898, 890, 820, 860, 832, 833, 855, 845, 804, 808, 812, 840, 885, 835, 835, 836, 878, 840, 868, 890, 806, 840

800–810,810–820,... మొదలైన తరగతులుగా తీసుకొని, గణన చిహ్నాలను ఉపయోగించి పౌనఃపున్య విభాజన పట్టికను తయారు చేయండి.

**4.** మూడవ ప్రశ్న యొక్క పౌనఃపున్య విభాజన పట్టికకు సోపాన రేఖా చిత్రం గీచి, ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

(i) ఏ తరగతిలో గరిష్ట కార్మికులు ఉన్నారు?

(ii) ` 850 లేదా అంతకన్నా ఎక్కువ సంపాదించు కార్మికులు ఎంత మంది?

(iii) ` 850 కంటే తక్కువ సంపాదించు కార్మికులు ఎంతమంది?

**5.** ఇచ్చిన రేఖా చిత్రం ఒక తరగతిలోని విద్యార్థులు సెలవులలో ఎన్ని గంటలు TV చూశారో తెలియజేస్తుంది.

క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

(i) ఎక్కువ మంది విద్యార్థులు ఎన్ని గంటలు TV చూశారు?

(ii) నాలుగు గంటల కంటే తక్కువ సమయం TV చూసిన విద్యార్థులు ఎందరు?

(iii) How many students spent more than 5 hours in watching TV?




## 5.4 Circle Graph or Pie Chart

Have you ever come across data represented in circular form as shown (Fig 5.4)?

The time spent by a child during a day    Age groups of people in a town




**Fig 5.4**

These are called **circle graphs**. A circle graph shows the relationship between a whole and its parts. Here, the whole circle is divided into sectors. The size of each sector is proportional to the activity or information it represents.

For example, in the above graph, the proportion of the sector for hours spent in sleeping

$$= \frac{\text{number of sleeping hours}}{\text{whole day}} = \frac{8 \text{ hours}}{24 \text{ hours}} = \frac{1}{3}$$

So, this sector is drawn as $\frac{1}{3}$rd part of the circle. Similarly, the proportion of the sector

for hours spent in school $= \frac{\text{number of school hours}}{\text{whole day}} = \frac{6 \text{ hours}}{24 \text{ hours}} = \frac{1}{4}$

(iii) ఎంత మంది విద్యార్థులు 5 గంటల కంటే ఎక్కువ కాలం T.V చూడటంలో గడిపారు?




## 5.4 వృత్తరేఖా చిత్రం లేదా పై చిత్రం

పటం 5.4 లో చూపిన విధంగా వృత్తాకారంలో దత్తాంశమును చూపుటను మీరు ఎప్పుడైనా చూశారా?




(i)




(ii)

పటం – 5.4

పై పటాలను **వృత్త రేఖా చిత్రాలు** అంటారు. వృత్త రేఖా చిత్రం, మొత్తం వృత్తము మరియు దాని భాగాల మధ్య సంబంధాన్ని చూపుతుంది. ఇందులో ఒక వృత్తాన్ని సెక్టారులుగా విభజించడం జరిగింది. ప్రతి సెక్టార్ పరిమాణం, అది సూచించే కృత్యం లేదా సమాచారానికి అనుపాతంలో ఉంటుంది.

ఉదాహరణకు, పై పటంలో రోజులో నిద్ర సమయాన్ని చూపు సెక్టార్ పరిమాణం

$$= \frac{\text{నిద్రలో గడుపు గంటలు}}{\text{మొత్తం రోజు}} = \frac{8 \text{ గంటలు}}{24 \text{ గంటలు}} = \frac{1}{3}$$

అందువలన, ఈ సెక్టార్ వృత్తంలో $\frac{1}{3}$ వ భాగం గీయబడింది. అదేవిధంగా, బడిలో గడుపు సమయాన్ని

$$\text{చూపు సెక్టార్ పరిమాణం} = \frac{\text{బడిలో గడుపు గంటలు}}{\text{మొత్తం రోజు}} = \frac{6 \text{ గంటలు}}{24 \text{ గంటలు}} = \frac{1}{4}$$

So this sector is drawn $\frac{1}{4}$th of the circle. Similarly, the size of other sectors can be found.

Add up the fractions for all the activities. Do you get the total as one?

A circle graph is also called a **pie chart**.

## TRY THESE

1. Each of the following pie charts (Fig 5.5) gives you a different piece of information about your class. Find the fraction of the circle representing each of these information.




**Fig 5.5**

2. Answer the following questions based on the pie chart given (Fig 5.6 ).
   (i) Which type of programmes are viewed the most?
   (ii) Which two types of programmes have number of viewers equal to those watching sports channels?




Viewers watching different types of channels on T.V.

**Fig 5.6**

### 5.4.1 Drawing pie charts

The favourite flavours of ice-creams for students of a school is given in percentages as follows.

| Flavours | Percentage of students Preferring the flavours |
|---|---|
| Chocolate | 50% |
| Vanilla | 25% |
| Other flavours | 25% |

Let us represent this data in a pie chart.

The total angle at the centre of a circle is 360°. The central angle of the sectors will be

కనుక ఈ సెక్టార్ వృత్తంలో $\frac{1}{4}$వ భాగం గీయబడింది. అదే విధంగా ఇతర సెక్టారుల పరిమాణాలను కూడా కనుగొనండి. అన్ని కృత్యాల భిన్నాలను కూడండి. ఆ మొత్తం ఒకటి వచ్చిందా?

వృత్తారేఖా చిత్రాన్ని **పై - చిత్రం** అని కూడా అంటారు.

## ప్రయత్నించండి

1. క్రింది ప్రతీ వృత్తరేఖాచిత్రం (పటం 5.5) మీ తరగతికి సంబంధించిన విభిన్న విషయాల సమాచారాన్ని ఇస్తుంది. ఈ సమాచారం సూచించు వృత్తభాగాన్ని కనుగొనండి.




బాలికలు లేదా బాలురు　　పాఠశాలకు ప్రయాణించు విధానం　　గణితంపై ఇష్టం / అయిష్టం

పటం 5.5

2. ప్రక్కన ఇచ్చిన పై చార్ట్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి (పటం 5.6).
   (i) ఏ విధమైన కార్యక్రమాలు ఎక్కువగా చూశారు?
   (ii) ఏ రెండు రకాల కార్యక్రమాలను చూసే వారి సంఖ్య, క్రీడా కార్యక్రమాలను చూసే వారి సంఖ్యకు సమానం?




T.V. లో వీక్షకులు చూసే వివిధ కార్యక్రమాలు

పటం 5.6

### 5.4.1 వృత్త రేఖాచిత్రం గీయుట

ఒక పాఠశాలలో వివిధ ఐస్ క్రీమ్ రకాలను ఇష్టపడు విద్యార్థుల శాతాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| రుచి | రుచిని ఇష్టపడు విద్యార్థుల శాతం |
|---|---|
| చాక్లెట్ | 50% |
| వెనిలా | 25% |
| ఇతరం | 25% |

ఈ వివరాలను పై-చిత్రం లో చూపుదాం.

వృత్త కేంద్రం వద్ద కోణం 360°. వృత్త కేంద్రం వద్ద చేసే సెక్టార్ కోణాలన్నియు 360°లో భాగాలే.

a fraction of 360°. We make a table to find the central angle of the sectors (Table 5.5).

**Table 5.5**

| Flavours | Students in per cent preferring the flavours | In fractions | Fraction of 360° |
|---|---|---|---|
| Chocolate | 50% | $\frac{50}{100} = \frac{1}{2}$ | $\frac{1}{2}$ of 360° = 180° |
| Vanilla | 25% | $\frac{25}{100} = \frac{1}{4}$ | $\frac{1}{4}$ of 360° = 90° |
| Other flavours | 25% | $\frac{25}{100} = \frac{1}{4}$ | $\frac{1}{4}$ of 360° = 90° |

1. Draw a circle with any convenient radius. Mark its centre (O) and a radius (OA).




2. The angle of the sector for chocolate is 180°. Use the protractor to draw ∠AOB = 180°.




3. Continue marking the remaining sectors.




**Example 1:** Adjoining pie chart (Fig 5.7) gives the expenditure (in percentage) on various items and savings of a family during a month.

(i) On which item, the expenditure was maximum?

(ii) Expenditure on which item is equal to the total savings of the family?

(iii) If the monthly savings of the family is ` 3000, what is the monthly expenditure on clothes?




Fig 5.7

**Solution:**

(i) Expenditure is maximum on food.

(ii) Expenditure on Education of children is the same (i.e., 15%) as the savings of the family.

ఇప్పుడు మనం వృత్త కేంద్రం వద్ద చేసే వివిధ సెక్టార్ కోణాలను కనుగొనే పట్టికను రూపొందిద్దాం. (పట్టిక 5.5)

**పట్టిక 5.5**

| రుచి | ఇష్టపడు విద్యార్థులు (శాతంలో) | భాగాలలో | 360° లో భాగం |
|---|---|---|---|
| చాక్లెట్ | 50% | $\frac{50}{100} = \frac{1}{2}$ | $\frac{1}{2} \times 360° = 180°$ |
| వెనీలా | 25% | $\frac{25}{100} = \frac{1}{4}$ | $\frac{1}{4} \times 360° = 90°$ |
| ఇతర రుచులు | 25% | $\frac{25}{100} = \frac{1}{4}$ | $\frac{1}{4} \times 360° = 90°$ |

1. అనుకూల వ్యాసార్థముతో ఒక వృత్తమును గీయుము. వృత్త కేంద్రం (O)ను, వ్యాసార్థం (OA)లను గుర్తించండి.




2. చాక్లెట్ యొక్క సెక్టార్ కోణం 180°. కోణమానిని ఉపయోగించి $\angle AOB = 180°$ కోణం గీయండి.




3. మిగిలిన సెక్టార్ కోణములను ఇలాగే గీయండి.




**ఉదాహరణ 1:** ప్రక్కనున్న పై-చిత్రం (పటం 5.7) లో ఒక కుటుంబం యొక్క నెల ఖర్చు మరియు పొదుపులను (శాతాలలో) చూపడమైనది.

(i) దేనిపై చాలా ఎక్కువ ఖర్చు చేశారు?

(ii) ఆ కుటుంబం దేనిపై చేసిన ఖర్చు, పొదుపుకు సమానం?

(iii) ఆ కుటుంబపు నెల పొదుపు రు. 3000 అయినచో, బట్టలపై చేసిన నెల ఖర్చు ఎంత?

**సాధన:**

(i) ఆహారం కోసం చాలా ఎక్కువ ఖర్చు చేశారు.

(ii) పిల్లల విద్యకొరకు చేసిన ఖర్చు, పొదుపుకు సమానం. (అది 15%)




**పటం 5.7**

(iii) 15% represents ` 3000

Therefore, 10% represents ` $\frac{3000}{15} \times 10$ = ` 2000

**Example 2:** On a particular day, the sales (in rupees) of different items of a baker's shop are given below.

| | | |
|---|---|---|
| ordinary bread | : | 320 |
| fruit bread | : | 80 |
| cakes and pastries | : | 160 |
| biscuits | : | 120 |
| others | : | 40 |
| **Total** | **:** | **720** |

Draw a pie chart for this data.

**Solution:** We find the central angle of each sector. Here the total sale = ` 720. We thus have this table.

| Item | Sales (in `) | In Fraction | Central Angle |
|---|---|---|---|
| Ordinary Bread | 320 | $\frac{320}{720} = \frac{4}{9}$ | $\frac{4}{9} \times 360° = 160°$ |
| Biscuits | 120 | $\frac{120}{720} = \frac{1}{6}$ | $\frac{1}{6} \times 360° = 60°$ |
| Cakes and pastries | 160 | $\frac{160}{720} = \frac{2}{9}$ | $\frac{2}{9} \times 360° = 80°$ |
| Fruit Bread | 80 | $\frac{80}{720} = \frac{1}{9}$ | $\frac{1}{9} \times 360° = 40°$ |
| Others | 40 | $\frac{40}{720} = \frac{1}{18}$ | $\frac{1}{18} \times 360° = 20°$ |

Now, we make the pie chart (Fig 5.8):




**Fig 5.8**

(iii) 15% విలువ ` 3000 తో సూచించారు.

కాబట్టి, 10% విలువ ` $\frac{3000}{15} \times 10$ = ` 2000

**ఉదాహరణ 2:** ఒక నిర్దిష్టమైన రోజున ఒక బేకరీలో వివిధ పదార్థాల అమ్మకాల విలువలు (రూపాయలలో) క్రింద చూపడం అయినది.

| | |
|---|---|
| సాధారణ బ్రెడ్ | : 320 |
| ఫ్రూట్‌బ్రెడ్ | : 80 |
| కేక్‌లు మరియు పేస్ట్రీలు | : 160 |
| బిస్కట్లు | : 120 |
| ఇతరములు | : 40 |
| **మొత్తం** | **: 720** |

ఈ వివరాలకు పై–చిత్రం గీయండి.

**సాధన:** ప్రతీ సెక్టార్ యొక్క కోణమును కనుగొందాం. ఇచట మొత్తం అమ్మకం విలువ ` 720. దీని ఆధారంగా ఈ పట్టిక తయారగును.

| పదార్థం | అమ్మకాలు (`లలో) | భిన్నాలలో | కేంద్రీయ కోణం |
|---|---|---|---|
| సాధారణ బ్రెడ్ | 320 | $\frac{320}{720} = \frac{4}{9}$ | $\frac{4}{9} \times 360° = 160°$ |
| బిస్కట్లు | 120 | $\frac{120}{720} = \frac{1}{6}$ | $\frac{1}{6} \times 360° = 60°$ |
| కేక్స్ మరియు పేస్ట్రీలు | 160 | $\frac{160}{720} = \frac{2}{9}$ | $\frac{2}{9} \times 360° = 80°$ |
| ఫ్రూట్ బ్రెడ్ | 80 | $\frac{80}{720} = \frac{1}{9}$ | $\frac{1}{9} \times 360° = 40°$ |
| ఇతరములు | 40 | $\frac{40}{720} = \frac{1}{18}$ | $\frac{1}{18} \times 360° = 20°$ |

మనమిప్పుడు పై చార్ట్ గీయవచ్చు. (పటం 5.8)




పటం 5.8

## TRY THESE

Draw a pie chart of the data given below.

The time spent by a child during a day.

Sleep — 8 hours
School — 6 hours
Home work — 4 hours
Play — 4 hours
Others — 2 hours



## THINK, DISCUSS AND WRITE



Which form of graph would be appropriate to display the following data.

1. **Production of food grains of a state.**

| Year | 2001 | 2002 | 2003 | 2004 | 2005 | 2006 |
|---|---|---|---|---|---|---|
| **Production (in lakh tons)** | 60 | 50 | 70 | 55 | 80 | 85 |

2. **Choice of food for a group of people.**

| Favourite food | Number of people |
|---|---|
| North Indian | 30 |
| South Indian | 40 |
| Chinese | 25 |
| Others | 25 |
| **Total** | **120** |

3. **The daily income of a group of a factory workers.**

| Daily Income (in Rupees) | Number of workers (in a factory) |
|---|---|
| 75-100 | 45 |
| 100-125 | 35 |
| 125-150 | 55 |
| 150-175 | 30 |
| 175-200 | 50 |
| 200-225 | 125 |
| 225-250 | 140 |
| **Total** | **480** |

## ప్రయత్నించండి

క్రింది దత్తాంశమునకు పై-చిత్రం గీయండి.

ఒక పిల్లవాడు ఒక రోజులో గడుపు సమయం.

నిద్రకు — 8 గంటలు
పాఠశాలకు — 6 గంటలు
ఇంటిపనికి — 4 గంటలు
ఆటలకు — 4 గంటలు
ఇతరములు — 2 గంటలు



## ఆలోచించి, చర్చించి, రాయండి



దిగువ ఇవ్వబడిన దత్తాంశములను సూచించుటకు సరిపోవు రేఖా చిత్రములను సూచించండి.

**1. ఒక రాష్ట్రంలో ధాన్యాల ఉత్పత్తి**

| సంవత్సరం | 2001 | 2002 | 2003 | 2004 | 2005 | 2006 |
|---|---|---|---|---|---|---|
| ఉత్పత్తి (లక్షల టన్నులలో) | 60 | 50 | 70 | 55 | 80 | 85 |

**2. వివిధ ప్రజల సమూహాలు - వారికి ఇష్టమైన ఆహారం**

| ఇష్టపడే ఆహారం | ప్రజలసంఖ్య |
|---|---|
| ఉత్తర భారతదేశపు | 30 |
| దక్షిణ భారతదేశపు | 40 |
| చైనా దేశపు | 25 |
| ఇతర | 25 |
| మొత్తం | **120** |

**3. ఒక కర్మాగారంలోని కార్మికుల రోజువారీ ఆదాయం.**

| రోజువారీ ఆదాయం (రూపాయలలో) | కార్మికుల సంఖ్య (ఒక కార్మాగారంలోని) |
|---|---|
| 75-100 | 45 |
| 100-125 | 35 |
| 125-150 | 55 |
| 150-175 | 30 |
| 175-200 | 50 |
| 200-225 | 125 |
| 225-250 | 140 |
| **మొత్తం** | **480** |

## EXERCISE 5.2

**1.** A survey was made to find the type of music that a certain group of young people liked in a city. Adjoining pie chart shows the findings of this survey.




From this pie chart answer the following:

(i) If 20 people liked classical music, how many young people were surveyed?

(ii) Which type of music is liked by the maximum number of people?

(iii) If a cassette company were to make 1000 CD's, how many of each type would they make?

**2.** A group of 360 people were asked to vote for their favourite season from the three seasons rainy, winter and summer.

(i) Which season got the most votes?

(ii) Find the central angle of each sector.

(iii) Draw a pie chart to show this information.

| Season | No. of votes |
|---|---|
| Summer  | 90 |
| Rainy  | 120 |
| Winter  | 150 |

**3.** Draw a pie chart showing the following information. The table shows the colours preferred by a group of people.

| Colours | Number of people |
|---|---|
| Blue | 18 |
| Green | 9 |
| Red | 6 |
| Yellow | 3 |
| **Total** | **36** |

Find the proportion of each sector. For example, Blue is $\frac{18}{36}=\frac{1}{2}$; Green is $\frac{9}{36}=\frac{1}{4}$ and so on. Use this to find the corresponding angles.



**4.** The adjoining pie chart gives the marks scored in an examination by a student in Hindi, English, Mathematics, Social Science and Science. If the total marks obtained by the students were 540, answer the following questions.

(i) In which subject did the student score 105 marks?
(**Hint:** for 540 marks, the central angle = 360°. So, for 105 marks, what is the central angle?)

(ii) How many more marks were obtained by the student in Mathematics than in Hindi?

(iii) Examine whether the sum of the marks obtained in Social Science and Mathematics is more than that in Science and Hindi.
(**Hint:** Just study the central angles).



## అభ్యాసం 5.2




**1.** ఒక నగరంలోని యువతకు ఏ విధమైన సంగీతం ఇష్టమో అనే దాని గురించి సర్వే నిర్వహించడం జరిగింది. పక్కన గల పై-చిత్రం ఈ సర్వే ఫలితాలను చూపుతోంది.
ఈ పై-చిత్రం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.
(i) 20 మంది శాస్త్రీయ సంగీతాన్ని ఇష్టపడితే, మొత్తం ఎంత మంది యువతను సర్వే చేయడం జరిగింది?
(ii) ఎక్కువ మంది ఏ రకమైన సంగీతాన్ని ఇష్టపడుతున్నారు?
(iii) ఒక క్యాసెట్ సంస్థ 1000 CDలు ఉత్పత్తి చేస్తే ఏ రకపు సంగీతానికి ఎన్నెన్ని CDలు చేయవలసి వస్తుంది?

**2.** 360 మంది గల ఒక సమూహమును వర్షాకాలం, చలికాలం మరియు వేసవి కాలం ఈ మూడింటిలో వారికి ఇష్టమైన కాలం గురించి అడగడం జరిగినది.
(i) ఏ కాలంనకు ఎక్కువ ఓట్లు వచ్చాయి?
(ii) ప్రతీ సెక్టార్ కోణమును కనుగొనండి.
(iii) ఈ వివరాలు చూపడానికి ఒక పై-చిత్రం గీయండి.

| ఋతువు | ఓట్ల సంఖ్య |
|---|---|
| వేసవి కాలం  | 90 |
| వర్షాకాలం  | 120 |
| శీతాకాలం  | 150 |

**3.** క్రింది వివరాలకు ఒక వృత్త రేఖా చిత్రాన్ని గీయండి. వివిధ రకాల రంగులను ఇష్టపడు ప్రజల సంఖ్యను క్రింది పట్టికలో చూపడం జరిగింది.

| రంగులు | ప్రజలు |
|---|---|
| నీలం | 18 |
| ఆకుపచ్చ | 9 |
| ఎరుపు | 6 |
| పసుపు | 3 |
| **మొత్తం** | **36** |

వృత్తంలో ప్రతిసెక్టారు భాగమును కనుగొనండి.
ఉదాహరణకు నీలం $\frac{18}{36} = \frac{1}{2}$ ; ఆకుపచ్చ $\frac{9}{36} = \frac{1}{4}$
మొదలైనవి. దీనిని సరూప కోణాలు కనుగొనడానికి ఉపయోగించండి.



**4.** ప్రక్క వృత్త రేఖా చిత్రంలో ఒక విద్యార్థి హిందీ,ఆంగ్లము, గణితం, సాంఘిక శాస్త్రం, సామాన్య శాస్త్ర పరీక్షలలో సాధించిన మార్కులను ఇవ్వడం జరిగింది. విద్యార్థి సాధించిన మొత్తం మార్కులు 540 అయిన ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
(i) ఏ విషయంలో విద్యార్థి 105 మార్కులు సాధించాడు?
**(సూచన:** 540 మార్కులకు సమానమైన కేంద్రీయ కోణం $360^\circ$ అయిన 105 మార్కులకు సమానమైన కేంద్రీయ కోణం విలువ ఎంత?)
(ii) విద్యార్థికి హిందీ కంటే గణితంలో ఎన్ని ఎక్కువ మార్కులు వచ్చాయి?
(iii) గణితం మరియు సాంఘిక శాస్త్రంలో వచ్చిన మార్కులు మొత్తం, సామాన్య శాస్త్రం మరియు హిందీలో వచ్చిన మార్కులు మొత్తం కన్నా ఎక్కువ అని నిర్ధారించండి. **(సూచన:** కేవలం కేంద్రీయ కోణాలను గమనించండి).



**5.** The number of students in a hostel, speaking different languages is given below. Display the data in a pie chart.

| Language | Hindi | English | Marathi | Tamil | Bengali | Total |
|---|---|---|---|---|---|---|
| Number of students | 40 | 12 | 9 | 7 | 4 | 72 |

## 5.5 Chance and Probability




Sometimes it happens that during rainy season, you carry a raincoat every day and it does not rain for many days. However, by chance, one day you forget to take the raincoat and it rains heavily on that day.

Sometimes it so happens that a student prepares 4 chapters out of 5, very well for a test. But a major question is asked from the chapter that she left unprepared.

Everyone knows that a particular train runs in time but the day you reach well in time it is late!

You face a lot of situations such as these where you take a chance and it does not go the way you want it to. Can you give some more examples? These are examples where the chances of a certain thing happening or not happening are not equal. The chances of the train being in time or being late are not the same. When you buy a ticket which is wait listed, you do take a chance. You hope that it might get confirmed by the time you travel.

We however, consider here certain experiments whose results have an equal chance of occurring.

### 5.5.1 Getting a result

You might have seen that before a cricket match starts, captains of the two teams go out to toss a coin to decide which team will bat first.

What are the possible results you get when a coin is tossed? Of course, Head or Tail.

Imagine that you are the captain of one team and your friend is the captain of the other team. You toss a coin and ask your friend to make the call. Can you control the result of the toss? Can you get a head if you want one? Or a tail if you want that? No, that is not possible. Such an experiment is called a **random experiment**. Head or Tail are the two **outcomes** of this experiment.

**TRY THESE**

1. If you try to start a scooter, what are the possible outcomes?
2. When a die is thrown, what are the six possible outcomes?



5. ఒక వసతి గృహంలోని విద్యార్థులు వారు మాట్లాడే వివిధ భాషలను తెలియజేయు వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. దీనిని వృత్త రేఖా చిత్రంలో చూపండి.

| భాష | హిందీ | ఆంగ్లం | మరాఠి | తమిళం | బెంగాలీ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 40 | 12 | 9 | 7 | 4 | 72 |

## 5.5 అవకాశము మరియు సంభావ్యత

వర్షా కాలంలో ప్రతిరోజు రైన్ కోట్ తీసుకొని వెళుతున్నప్పటికిని ఒక్కొక్కసారి చాలా రోజులు వర్షం కురవక పోవచ్చు. అనుకోకుండా ఏదైనా ఒకరోజు రైన్ కోట్ తీసుకుని వెళ్ళడం మర్చిపోతే ఆ రోజు విపరీతమైన వర్షం కురవవచ్చు.




ఒక్కొక్కసారి ఒక విద్యార్థి 5 అధ్యాయాలలోని ఏవైనా 4 అధ్యాయాలు బాగా సాధన చేసి ఉంటాడు. కాని పరీక్షలో ఎక్కువ ప్రశ్నలు వదలి వేసిన అధ్యాయం నుండే రావడం జరుగుతుంది.

ప్రతి రోజు ఖచ్చితమైన సమయానికి తిరిగే రైలు, నీవు సమయానికి వచ్చిన రోజు అది ఆలస్యంగా రావడం తెలిసిన విషయమే.

మీరు జరగాలని కోరుకున్న విధంగా జరుగని ఎన్నో పరిస్థితులను మీరు ఎదుర్కొని ఉంటారు. ఇలాంటి మరికొన్ని ఉదాహరణలు ఇవ్వగలరా? ఇవన్నీ, సంఘటనలు జరగడానికి, జరగక పోవడానికి గల అవకాశాలు సమానంగా ఉండని వాటికి ఉదాహరణలు. రైలు బండి సరైన సమయానికి రావడం లేదా ఆలస్యంగా రావడం అనే అవకాశాలు రెండూ ఒకటే కాదు. టిక్కెట్ కొనేటప్పుడు వెయిటింగ్ లిస్టు నందు ఉన్నప్పటికీ, దాన్ని ఒక అవకాశంగా తీసుకుంటాం. ప్రయాణ సమయానికి నిర్ధారణ అయ్యే అవకాశం ఉంటుంది అని ఆశిస్తాం.
ఏదైనప్పటికీ, జరగటానికి సమాన అవకాశాలు గల ప్రయోగాలు కొన్నింటిని మనం పరిశీలిద్దాం.

### 5.5.1 పర్యవసానాలను పొందడం

క్రికెట్ ఆట ప్రారంభం కావటానికి ముందు రెండు జట్ల నాయకులు ఒక నాణెమును ఎగుర వేయుట ద్వారా ఏ జట్టు ముందుగా బ్యాటింగ్ చేయాలో నిర్ధారించుకోవడాన్ని మీరు చూసి ఉంటారు.
ఒక నాణెమును ఎగురవేసినపుడు వచ్చే పర్యవసానాలు ఏవి? అది బొమ్మ లేదా బొరుసు అవుతుంది. మీరు ఒక జట్టుకు నాయకుడిగా, మరొక జట్టుకు మీ మిత్రుడు నాయకుడిగా ఉన్నారు అనుకుందాం. మీరు నాణెమును ఎగుర వేసి, మీ మిత్రుడిని పర్యవసానాన్ని ఎన్నుకోమని అడగండి. నాణెమును ఎగుర వేయడం ద్వారా వచ్చు పర్యవసానమును మీరు నియంత్రించగలరా? బొమ్మ రావాలని కోరుకుంటే ఆ ఫలితాన్ని మీరు పొందగలరా? అలాగే బొరుసు కావాలంటే బొరుసును పొందగలరా? పొందలేము. ఇది సాధ్యంకాని పని. ఇలాంటి ప్రయోగాన్ని **యాదృచ్ఛిక ప్రయోగం** అంటాం. బొమ్మ మరియు బొరుసు అనేవి ఈ ప్రయోగం యొక్క **పర్యవసానములు**.

**ప్రయత్నించండి**



1. ఒక స్కూటర్‌ను స్టార్ట్ చేయడానికి ప్రయత్నించినపుడు సాధ్యపడే పర్యవసానాలు ఏవి?
2. ఒక పాచికను దొర్లించినపుడు వచ్చే ఆరు పర్యవసానాలు ఏవి?

3. When you spin the wheel shown, what are the possible outcomes? (Fig 5.9) List them.

   (Outcome here means the sector at which the pointer stops).




Fig 5.9




Fig 5.10

4. You have a bag with five identical balls of different colours and you are to pull out (draw) a ball without looking at it; list the outcomes you would get (Fig 5.10).



## THINK, DISCUSS AND WRITE

**In throwing a die:**

- Does the first player have a greater chance of getting a six?
- Would the player who played after him have a lesser chance of getting a six?
- Suppose the second player got a six. Does it mean that the third player would not have a chance of getting a six?

### 5.5.2 Equally likely outcomes:

A coin is tossed several times and the number of times we get head or tail is noted. Let us look at the result sheet where we keep on increasing the tosses:

| Number of tosses | Tally marks (H) | Number of heads | Tally mark (T) | Number of tails |
|---|---|---|---|---|
| 50 | 卌 卌 卌 卌 卌 \|\| | 27 | 卌 卌 卌 卌 \|\|\| | 23 |
| 60 | 卌 卌 卌 卌 卌 \|\|\| | 28 | 卌 卌 卌 卌 卌 卌 \|\| | 32 |
| 70 | ... | 33 | ... | 37 |
| 80 | ... | 38 | ... | 42 |
| 90 | ... | 44 | ... | 46 |
| 100 | ... | 48 | ... | 52 |

3. క్రింది చూపిన చక్రాన్ని (పటం 5.9) తిప్పినచో ఏయే పర్యవసానాలు రావచ్చు? వాటిని రాయండి. (ఇచ్చట పర్యవసానం అనగా సూచిక ముల్లు ఏ అక్షరం సూచించే సెక్టరు వద్ద నిలుస్తుందో అని అర్థం).




పటం 5.9




పటం 5.10

4. ఒక సంచిలో ఒకే పరిమాణం గల ఐదు వేర్వేరు రంగుల బంతులు ఉన్నాయి. యాదృచ్ఛికంగా ఒక బంతిని బయటకు తీసినచో వచ్చు పర్యవసానాలు రాయండి (పటం 5.10).



## ఆలోచించి, చర్చించి, రాయండి

**ఒక పాచికను దొర్లిస్తే:**

- మొదట దొర్లించిన ఆటగాడికి ఆరు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందా?
- అతని తరువాత దొర్లించిన ఆటగాడికి ఆరు పడే అవకాశం తక్కువగా ఉంటుందా?
- ఒకవేళ రెండవ ఆటగాడు దొర్లించినపుడు ఆరు పడితే, మూడవ ఆటగాడు దొర్లించినపుడు ఆరు రావడానికి అవకాశం లేదా?

### 5.5.2 సమ సంభవ పర్యవసానములు

ఒక నాణెమును అనేక సార్లు ఎగుర వేసినపుడు బొమ్మ, బొరుసు ఎన్నిసార్లు పడిందో నమోదు చేయడం జరిగింది. ఎక్కువ సార్లు నాణెమును ఎగుర వేసే కొద్దీ ఫలితాలు ఎలా వచ్చాయో చూద్దాం:

| నాణెమును ఎగురవేసిన సంఖ్య | గణన చిహ్నాలు (H) | బొమ్మల సంఖ్య | గణన చిహ్నాలు (T) | బొరుసుల సంఖ్య |
|---|---|---|---|---|
| 50 | 𝍸 𝍸 𝍸 𝍸 𝍸 \|\| | 27 | 𝍸 𝍸 𝍸 𝍸 \|\|\| | 23 |
| 60 | 𝍸 𝍸 𝍸 𝍸 𝍸 \|\|\| | 28 | 𝍸 𝍸 𝍸 𝍸 𝍸 𝍸 \|\| | 32 |
| 70 | ... | 33 | ... | 37 |
| 80 | ... | 38 | ... | 42 |
| 90 | ... | 44 | ... | 46 |
| 100 | ... | 48 | ... | 52 |

Observe that as you increase the number of tosses more and more, the number of heads and the number of tails come closer and closer to each other.

This could also be done with a die, when tossed a large number of times. Number of each of the six outcomes become almost equal to each other.

In such cases, we may say that the different outcomes of the experiment are equally likely. This means that each of the outcomes has the same chance of occurring.










### 5.5.3 Linking chances to probability

Consider the experiment of tossing a coin once. What are the outcomes? There are only two outcomes – Head or Tail. Both the outcomes are equally likely. Likelihood of getting a head is one out of two outcomes, i.e., $\frac{1}{2}$. In other words, we say that the probability of getting a head = $\frac{1}{2}$. What is the probability of getting a tail?

Now take the example of throwing a die marked with 1, 2, 3, 4, 5, 6 on its faces (one number on one face). If you throw it once, what are the outcomes?

The outcomes are: 1, 2, 3, 4, 5, 6. Thus, there are six equally likely outcomes.

What is the probability of getting the outcome '2'?

It is $\frac{1}{6}$ $\begin{matrix} \leftarrow \text{ Number of outcomes giving 2} \\ \leftarrow \text{ Number of equally likely outcomes.} \end{matrix}$

What is the probability of getting the number 5? What is the probability of getting the number 7? What is the probability of getting a number 1 through 6?

### 5.5.4 Outcomes as events

Each outcome of an experiment or a collection of outcomes make an **event**.

For example in the experiment of tossing a coin, getting a Head is an event and getting a Tail is also an event.

In case of throwing a die, getting each of the outcomes 1, 2, 3, 4, 5 or 6 is an event.

నాణెమును ఎగురవేయు సంఖ్యను పెంచుతూపోతే బొమ్మపడే సంఖ్య, బొరుసు పడే సంఖ్య దాదాపుగా సమానం అగుటను మనం గమనించవచ్చు. ఇలాగే పాచికను కూడా అనేక సార్లు దొర్లిస్తే ఆరు రకాల పర్యవసానాలు పడే అవకాశాల సంఖ్య దాదాపు సమానంగా ఉంటుంది.

ఇటువంటి సందర్భములలో ప్రయోగంలోని వివిధ రకములైన అన్ని పర్యవసానాలకు సమాన అవకాశములు ఉంటాయి. అనగా ప్రతి పర్యవసానము వచ్చుటకు సమాన అవకాశం ఉన్నది.




### 5.5.3 అవకాశములను సంభావ్యతకు అనుసంధానం చేయుట

ఒకసారి నాణెమును ఎగురవేయుట అనే ప్రయోగమును పరిశీలిద్దాము. పర్యవసానాలు ఏమిటి? కేవలం రెండే పర్యవసానాలు బొమ్మ లేదా బొరుసు. రెండు కూడా సమ సంభవ పర్యవసానాలు. ఈ రెండింటిలో బొమ్మ పడు అవకాశం, రెండు పర్యవసానాలలో ఒకటి, అనగా $\frac{1}{2}$. మరో రకంగా,

బొమ్మ పడు సంభావ్యత = $\frac{1}{2}$, అలాగే బొరుసు పడే సంభావ్యత ఎంత?

ఇప్పుడు ఆరు ముఖాల మీద 1,2,3,4,5,6 అని రాసిన పాచికను (ఒక ముఖంపై ఒక అంకె) ఉదాహరణగా తీసుకుందాం. ఈ పాచికను ఒకసారి దొర్లించినచో, పర్యవసానాలు ఏమిటి?

సాధ్యపడు పర్యవసానాలు: 1,2,3,4,5,6. కావున సమ సంభవ పర్యవసానాలు ఆరు గలవు.

2 పడు సంభావ్యత ఎంత?

అది $\frac{1}{6}$ ← 2 పడే పర్యవసానాల సంఖ్య. / ← మొత్తం సమ సంభవ పర్యవసానాల సంఖ్య

ఈ ఆరింటి నుండి, 5 పడే సంభావ్యత ఎంత? 7 పడే సంభావ్యత ఎంత? 1 పడే సంభావ్యత ఎంత?

### 5.5.4 ఘటనలుగా పర్యవసానాలు

ఒక ప్రయోగంలోని ప్రతి పర్యవసానము లేదా పర్యవసానాల సమూహాన్ని ఒక **ఘటన** అంటారు.

ఉదాహరణకు ఒక నాణెమును ఎగురవేయుట అనే ప్రయోగంలో బొమ్మను పొందుట అనేది ఒక ఘటన మరియు బొరుసు పొందుట కూడా ఒక ఘటన అవుతుంది.

ఒక పాచికను దొర్లించు సందర్భములో 1,2,3,4,5 లేదా 6 లలో ప్రతీ దానిని పొందుట ఒక ఘటన అగును.

Is getting an even number an event? Since an even number could be 2, 4 or 6, getting an even number is also an event. What will be the probability of getting an even number?

It is $\frac{3}{6}$ ← Number of outcomes that make the event
← Total number of outcomes of the experiment.

**Example 3:** A bag has 4 red balls and 2 yellow balls. (The balls are identical in all respects other than colour). A ball is drawn from the bag without looking into the bag. What is probability of getting a red ball? Is it more or less than getting a yellow ball?

**Solution:** There are in all (4 + 2 =) 6 outcomes of the event. Getting a red ball consists of 4 outcomes. (Why?)

Therefore, the probability of getting a red ball is $\frac{4}{6} = \frac{2}{3}$. In the same way the probability of getting a yellow ball = $\frac{2}{6} = \frac{1}{3}$ (Why?). Therefore, the probability of getting a red ball is more than that of getting a yellow ball.



## TRY THESE

Suppose you spin the wheel

1. (i) List the number of outcomes of getting a green sector and not getting a green sector on this wheel (Fig 5.11).
   (ii) Find the probability of getting a green sector.
   (iii) Find the probability of not getting a green sector.




**Fig 5.11**

### 5.5.5 Chance and probability related to real life

We talked about the chance that it rains just on the day when we do not carry a rain coat.

What could you say about the chance in terms of probability? Could it be one in 10 days during a rainy season? The probability that it rains is then $\frac{1}{10}$. The probability that it does not rain = $\frac{9}{10}$. (Assuming raining or not raining on a day are equally likely)

The use of probability is made in various cases in real life.

1. To find characteristics of a large group by using a small part of the group.

   For example, during elections 'an exit poll' is taken. This involves asking the people whom they have voted for, when they come out after voting at the centres which are chosen off hand and distributed over the whole area. This gives an idea of chance of winning of each candidate and predictions are made based on it accordingly.



సరి సంఖ్యను పొందుట అనేది ఒక ఘటన అగునా? 2,4 లేదా 6 సరి సంఖ్యలు కాబట్టి, సరి సంఖ్యను పొందడం కూడా ఒక ఘటనే. సరి సంఖ్య పడు ఘటన యొక్క సంభావ్యత ఎంత?

ఇది $\frac{3}{6}$ ← ఘటన జరుగుటకు అవసరమయ్యే పర్యవసానాల సంఖ్య

← ప్రయోగంలో మొత్తం పర్యవసానాల సంఖ్య.

**ఉదాహరణ 3:** ఒక సంచిలో 4 ఎరుపు బంతులు మరియు 2 పసుపు బంతులు కలవు. (అన్ని బంతులు వేరు వేరు రంగులను కలిగి ఒకే పరిమాణం ఉన్నాయి). యాదృచ్ఛికంగా ఒక బంతిని తీసినట్లయితే, ఎర్ర బంతి అగుటకు గల సంభావ్యతను కనుగొనుము? అది పసుపు బంతి అగుటకు గల సంభావ్యత కంటే ఎక్కువా, తక్కువా?

**సాధన:** ఈ ఘటనలో సాధ్యమయ్యే మొత్తం పర్యవసానాలు (4 + 2 = 6). ఎరుపు బంతి అగుటకు సాధ్యపడు పర్యవసానాలు 4. (ఎందుకు?)

కాబట్టి, ఎరుపు రంగు బంతి అగుటకు సంభావ్యత $= \frac{4}{6} = \frac{2}{3}$. ఇదే విధంగా పసుపు రంగు బంతి అగుటకు సంభావ్యత $= \frac{2}{6} = \frac{1}{3}$ (ఎందుకు?). కాబట్టి ఎరుపు రంగు బంతిని పొందు సంభావ్యత, పసుపు రంగు బంతిని పొందు సంభావ్యత కన్నా ఎక్కువ.



**ప్రయత్నించండి**

ఒక చక్రాన్ని మీరు తిప్పినచో

1. (i) ఆకుపచ్చ రంగు సెక్టారుపై ముల్లు నిలుబడు పర్యవసానాల సంఖ్య మరియు ఆకుపచ్చ రంగు కాని సెక్టారుపై ముల్లు నిలబడు పర్యవసానములు రాయండి. (పటం 5.11)
   (ii) ఆకుపచ్చ రంగు సెక్టారు పై ఆగుటకు గల సంభావ్యతను కనుగొనండి.
   (iii) ఆకుపచ్చ రంగు సెక్టారుపై ముల్లు ఆగకుండా ఉండుటకు గల సంభావ్యత కనుగొనండి.




పటం 5.11

## 5.5.5 నిజ జీవితంలో అవకాశం మరియు సంభావ్యతలు

మనం రైన్ కోట్ తీసుకెళ్ళని రోజు వర్షం కురిసే అవకాశాల గురించి ఇంతకు ముందే మాట్లాడుకున్నాం. సంభావ్యత దృష్ట్యా అవకాశాలను మనం ఏమి చెప్పవచ్చు? వర్షాకాలంలో 10 రోజులలో ఒక రోజు అయినా వర్షం పడుతుందా? అయితే వర్షం పడుటకు సంభావ్యత $\frac{1}{10}$. వర్షము పడకపోవుటకు సంభావ్యత $= \frac{9}{10}$. (ఆ రోజు వర్షం పడుట, పడకుండుటను సమ సంభవ ఘటనలుగా ఊహించుకుందాం.)

నిజ జీవితంలో మనం అనేక సంధర్భాలలో సంభావ్యతను ఉపయోగిస్తాం.

1. ఒక పెద్ద సమూహం యొక్క లక్షణాలను అందులోని చిన్న భాగాన్ని ఉపయోగించి తెలుసుకుంటాం.

   ఉదాహరణకు ఎన్నికలు జరుగు సమయాన 'ఎన్నికల సర్వే ఫలితాలను' తీసుకుందాం. వివిధ ప్రాంతాలలో ఎన్నికలు ముగిసిన తరువాత యాదృచ్ఛికంగా కొందరిని ఎంపిక చేసుకొని, ఎన్నికల ఫలితాలపై సర్వే చేయడం జరుగుతుంది. దీని నుండి ఏ అభ్యర్థి గెలుస్తాడో ముందే ఊహించి చెప్పవచ్చు.



2. Meteorological Department predicts weather by observing trends from the data over many years in the past.

## EXERCISE 5.3

**1.** List the outcomes you can see in these experiments.

(a) Spinning a wheel




(b) Tossing two coins together

**2.** When a die is thrown, list the outcomes of an event of getting

(i) (a) a prime number (b) not a prime number.

(ii) (a) a number greater than 5 (b) a number not greater than 5.

**3.** Find the.

(a) Probability of the pointer stopping on D in (Question 1-(a))?

(b) Probability of getting an ace from a well shuffled deck of 52 playing cards?

(c) Probability of getting a red apple. (See figure below)




**4.** Numbers 1 to 10 are written on ten separate slips (one number on one slip), kept in a box and mixed well. One slip is chosen from the box without looking into it. What is the probability of .

(i) getting a number 6?

(ii) getting a number less than 6?

(iii) getting a number greater than 6?

(iv) getting a 1-digit number?

**5.** If you have a spinning wheel with 3 green sectors, 1 blue sector and 1 red sector, what is the probability of getting a green sector? What is the probability of getting a non blue sector?

**6.** Find the probabilities of the events given in Question 2.

## WHAT HAVE WE DISCUSSED?

**1.** Data mostly available to us in an unorganised form is called **raw data**.

**2.** In order to draw meaningful inferences from any data, we need to organise the data systematically.

2. వాతావరణ శాఖ గడిచిన సంవత్సరాల దత్తాంశం ఆధారంగా వాతావరణాన్ని అంచనా వేస్తుంది.

## అభ్యాసం - 5.3

1. క్రింది ప్రయోగాలలో సాధ్యమయ్యే పర్యవసానాలను రాయండి.
   (a) చక్రాన్ని తిప్పడం (b) రెండు నాణెములను ఒకేసారి ఎగురవేయడం.




2. ఒక పాచికను దొర్లించినపుడు క్రింది ఘటనలకు సాధ్యమయ్యే పర్యవసానములను రాయండి.
   (i) (a) ప్రధాన సంఖ్య వచ్చుటకు (b) ప్రధాన సంఖ్య రాకపోవుటకు
   (ii) (a) 5 కన్నా పెద్ద సంఖ్య వచ్చుటకు (b) 5 కన్నా పెద్ద సంఖ్య రాకపోవుటకు.
3. సంభావ్యతలను కనుగొనండి.
   (a) (1(a) ప్రశ్నలో) ముల్లు D నందు ఆగుటకు గల సంభావ్యత?
   (b) బాగా కలిపిన 52 పేకముక్కల కట్ట నుంచి ఏస్ ముక్క వచ్చుటకు గల సంభావ్యత?
   (c) ఎరుపు రంగు ఆపిల్ పొందుటకు సంభావ్యత (క్రింది పటంను చూడండి)?




4. వేర్వేరు చీటిలపై 1 నుండి 10 వరకు సంఖ్యలను రాసి (ఒక్కొక్క చీటిపై ఒక సంఖ్య). ఒక డబ్బాలో వేసి బాగా కలపండి. యాదృచ్ఛికంగా ఒక చీటిని తీసినట్లయితే ఈ క్రింది వాని సంభావ్యతలు ఎంత?
   (i) 6 వచ్చుటకు?
   (ii) 6 కన్నా తక్కువ సంఖ్య వచ్చుటకు?
   (iii) 6 కన్నా పెద్ద సంఖ్య వచ్చుటకు?
   (iv) ఒక అంకె గల సంఖ్య వచ్చుటకు?
5. ఒక తిరిగే చక్రము నందు 3 ఆకుపచ్చ, 1 నీలం మరియు 1 ఎరుపు సెక్టార్లు ఉన్నట్లయితే ముల్లు ఆకు పచ్చ సెక్టారు పొందు సంభావ్యత ఎంత? నీలం రంగు కాని సెక్టారు పొందు సంభావ్యత ఎంత?
6. 2వ ప్రశ్నలోని ఘటనల సంభావ్యతలను కనుగొనుము?

## మనం ఏమి చర్చించుకున్నాం?

1. మనకు అందుబాటులో గల క్రమ పద్ధతిలో లేని సమాచారమును **ముడి దత్తాంశము** అని అంటారు.
2. ముడి దత్తాంశమును అర్థవంతంగా తెలుసుకోవడానికి క్రమబద్ధంగా వర్గీకృతం చేయవలసి ఉంటుంది.

3. **Frequency** gives the number of times that a particular entry occurs.
4. Raw data can be 'grouped' and presented systematically through 'grouped frequency distribution'.
5. Grouped data can be presented using **histogram**. Histogram is a type of bar diagram, where the class intervals are shown on the horizontal axis and the heights of the bars show the frequency of the class interval. Also, there is no gap between the bars as there is no gap between the class intervals.
6. Data can also presented using **circle graph** or **pie chart**. A circle graph shows the relationship between a whole and its part.
7. There are certain experiments whose outcomes have an equal chance of occurring.
8. A **random experiment** is one whose outcome cannot be predicted exactly in advance.
9. Outcomes of an experiment are **equally likely** if each has the same chance of occurring.
10. **Probability of an event** $= \dfrac{\text{Number of outcomes that make an event}}{\text{Total number of outcomes of the experiment}}$, when the outcomes are equally likely.
11. One or more outcomes of an experiment make an **event**.
12. Chances and probability are related to real life.



3. దత్తాంశములో ఒక పరిశీలనా అంశం ఎన్ని సార్లు వచ్చిందో తెలియజేసే సంఖ్యయే **పౌనఃపున్యం.**
4. ముడి దత్తాంశమును క్రమబద్ధీకరించి వర్గీకృత పౌనఃపున్య విభజనముగా ప్రదర్శించవచ్చు.
5. వర్గీకృత దత్తాంశమును **సోపాన రేఖా చిత్రము** ద్వారా ప్రదర్శించవచ్చు. సోపాన రేఖా చిత్రము ఒక రకమైన కమ్మీ రేఖా చిత్రము. ఇందులో తరగతి అంతరములను క్షితిజ సమాంతర అక్షముపై, కమ్మీల ఎత్తులను తరగతుల యొక్క పౌనఃపున్యంగా సూచిస్తారు. అంతే కాకుండా తరగతి అంతరాల మధ్య ఖాళీ ఉండనట్లయితే కమ్మీలకు మధ్య కూడా ఎటువంటి ఖాళీ ఉండదు.
6. దత్తాంశమును **వృత్తరేఖా చిత్రం** లేదా **పై-చిత్రం** ద్వారా కూడా చూపవచ్చు. వృత్తరేఖా చిత్రం మొత్తం మరియు వాటి భాగాల మధ్య సంబంధాన్ని చూపును.
7. కొన్ని యాదృచ్ఛిక ప్రయోగాలలో పర్యవసానాలకు సమాన అవకాశాలు ఉంటాయి.
8. ఖచ్చితమైన ఫలితాన్ని ఊహించడానికి వీలులేని ప్రయోగమును **యాదృచ్ఛిక ప్రయోగం** అంటారు.
9. ఒక ప్రయోగంలో వచ్చే పర్యవసానాలకు సమాన అవకాశాలు ఉండే వాటిని **సమసంభవ ఘటనలు** అంటారు.
10. **ఒక ఘటన యొక్క సంభావ్యత** $= \dfrac{\text{అనుకూల పర్యవసానముల సంఖ్య}}{\text{మొత్తం పర్యవసానముల సంఖ్య}}$. సమ సంభవ పర్యవసానములు కలిగి ఉన్నప్పుడు
11. ఒక ప్రయోగంలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ పర్యవసానములు ఉంటే అది ఒక **ఘటన** అవుతుంది.
12. అవకాశం మరియు సంభావ్యతలు నిజ జీవితమునకు అన్వయించబడతాయి.



# Squares and Square Roots

CHAPTER 6

0852CH06

## 6.1 Introduction

You know that the area of a square = side × side (where 'side' means 'the length of a side'). Study the following table.

| Side of a square (in cm) | Area of the square (in $cm^2$) |
|---|---|
| 1 | $1 \times 1 = 1 = 1^2$ |
| 2 | $2 \times 2 = 4 = 2^2$ |
| 3 | $3 \times 3 = 9 = 3^2$ |
| 5 | $5 \times 5 = 25 = 5^2$ |
| 8 | $8 \times 8 = 64 = 8^2$ |
| $a$ | $a \times a = a^2$ |

What is special about the numbers 4, 9, 25, 64 and other such numbers?

Since, 4 can be expressed as $2 \times 2 = 2^2$, 9 can be expressed as $3 \times 3 = 3^2$, all such numbers can be expressed as the product of the number with itself.

Such numbers like 1, 4, 9, 16, 25, ... are known as **square numbers**.

In general, if a natural number $m$ can be expressed as $n^2$, where $n$ is also a natural number, then $m$ is a **square number**. Is 32 a square number?

We know that $5^2 = 25$ and $6^2 = 36$. If 32 is a square number, it must be the square of a natural number between 5 and 6. But there is no natural number between 5 and 6.

Therefore 32 is not a square number.

Consider the following numbers and their squares.



| Number | Square |
|---|---|
| 1 | $1 \times 1 = 1$ |
| 2 | $2 \times 2 = 4$ |

# వర్గములు - వర్గమూలాలు

అధ్యాయం

6

T7C3A1

## 6. 1 పరిచయం

చతురస్ర వైశాల్యం = భుజము × భుజము (భుజము అనగా అంచు యొక్క పొడవు అని అర్థం) అని మీకు తెలుసు. క్రింది పట్టికను పరిశీలించండి.

| చతురస్ర భుజము (సెం.మీ.) | చతురస్ర వైశాల్యం (చ.సెం.మీ.) |
|---|---|
| 1 | $1 \times 1 = 1 = 1^2$ |
| 2 | $2 \times 2 = 4 = 2^2$ |
| 3 | $3 \times 3 = 9 = 3^2$ |
| 5 | $5 \times 5 = 25 = 5^2$ |
| 8 | $8 \times 8 = 64 = 8^2$ |
| $a$ | $a \times a = a^2$ |

4, 9, 25, 64 మరియు అటువంటి సంఖ్యల ప్రత్యేకత ఏమిటి?

4ను $2 \times 2 = 2^2$ గాను, 9ను $3 \times 3 = 3^2$, గాను వ్యక్తపరచవచ్చు. కావున, ఇటువంటి సంఖ్యలను, ఒక సంఖ్యను దానితోనే గుణించగా వచ్చు లబ్ధంగా వ్యక్తపరచవచ్చు.

ఇటువంటి సంఖ్యలు 1, 4, 9, 16, 25... లను **వర్గసంఖ్యలు** అని అంటారు.

సాధారణంగా ఏదైన సహజ సంఖ్య $m$ ను $n^2$ గా రాయగలిగితే ($n$ కూడా ఒక సహజ సంఖ్య) అప్పుడు $m$ ఒక **వర్గసంఖ్య** అవుతుంది. 32 ఒక వర్గ సంఖ్య అవుతుందా?

$5^2 = 25$ మరియు $6^2 = 36$ అని మనకు తెలుసు. ఒక వేళ 32 వర్గసంఖ్య అయితే అది తప్పనిసరిగా 5, 6 ల మధ్యగల సహజ సంఖ్య యొక్క వర్గము కావాలి. కానీ 5, 6 ల మధ్య ఎటువంటి సహజ సంఖ్య లేదు. కావున 32 వర్గసంఖ్య కాదు.

క్రింది సంఖ్యలను, వాటి వర్గాలను పరిశీలించండి.

| సంఖ్య | వర్గము |
|---|---|
| 1 | $1 \times 1 = 1$ |
| 2 | $2 \times 2 = 4$ |





| | |
|---|---|
| 3 | 3 × 3 = 9 |
| 4 | 4 × 4 = 16 |
| 5 | 5 × 5 = 25 |
| 6 | ----------- |
| 7 | ----------- |
| 8 | ----------- |
| 9 | ----------- |
| 10 | ----------- |




- From the above table, can we enlist the square numbers between 1 and 100? Are there any natural square numbers upto 100 left out?

You will find that the rest of the numbers are not square numbers.

The numbers 1, 4, 9, 16 ... are square numbers. These numbers are also called **perfect squares**.



### TRY THESE

1. Find the perfect square numbers between (i) 30 and 40 (ii) 50 and 60

## 6.2 Properties of Square Numbers

Following table shows the squares of numbers from 1 to 20.

| Number | Square | Number | Square |
|---|---|---|---|
| 1 | 1 | 11 | 121 |
| 2 | 4 | 12 | 144 |
| 3 | 9 | 13 | 169 |
| 4 | 16 | 14 | 196 |
| 5 | 25 | 15 | 225 |
| 6 | 36 | 16 | 256 |
| 7 | 49 | 17 | 289 |
| 8 | 64 | 18 | 324 |
| 9 | 81 | 19 | 361 |
| 10 | 100 | 20 | 400 |

Study the square numbers in the above table. What are the ending digits (that is, digits in the units place) of the square numbers? All these numbers end with 0, 1, 4, 5, 6 or 9 at units place. None of these end with 2, 3, 7 or 8 at unit's place.

Can we say that if a number ends in 0, 1, 4, 5, 6 or 9, then it must be a square number? Think about it.



### TRY THESE

1. Can we say whether the following numbers are perfect squares? How do we know?
   (i) 1057 (ii) 23453 (iii) 7928 (iv) 222222
   (v) 1069 (vi) 2061



| | |
|---|---|
| 3 | 3 × 3 = 9 |
| 4 | 4 × 4 = 16 |
| 5 | 5 × 5 = 25 |
| 6 | ----------- |
| 7 | ----------- |
| 8 | ----------- |
| 9 | ----------- |
| 10 | ----------- |




పై పట్టిక లో, 1 నుండి 100 మధ్యగల వర్గసంఖ్యలను నమోదు చేయగలమా? 100 వరకు గల సహజ వర్గసంఖ్యలేమైనా వదిలేశామా?
మిగిలిన సంఖ్యలు వర్గ సంఖ్యలు కావని మీరు కనుగొంటారు.
1, 4, 9, 16... మొదలగు సంఖ్యలను వర్గ సంఖ్యలు అని అంటారు.
వీటినే **పరిపూర్ణ వర్గములు** అని కూడా అంటారు.



### ప్రయత్నించండి

1. (i) 30, 40 (ii) 50, 60 ల మధ్య గల పరిపూర్ణ వర్గాలను కనుక్కోండి.

## 6.2 వర్గ సంఖ్యల ధర్మాలు

క్రింది పట్టికలో 1 నుండి 20 వరకు గల సంఖ్యల వర్గాలు ఇవ్వబడినవి.

| సంఖ్య | వర్గము | సంఖ్య | వర్గము |
|---|---|---|---|
| 1 | 1 | 11 | 121 |
| 2 | 4 | 12 | 144 |
| 3 | 9 | 13 | 169 |
| 4 | 16 | 14 | 196 |
| 5 | 25 | 15 | 225 |
| 6 | 36 | 16 | 256 |
| 7 | 49 | 17 | 289 |
| 8 | 64 | 18 | 324 |
| 9 | 81 | 19 | 361 |
| 10 | 100 | 20 | 400 |

పై పట్టికలోని వర్గసంఖ్యలను పరిశీలించండి. వాటిన్నింటి చివరి అంకెలేవి (అనగా, ఒకట్ల స్థానంలోని అంకెలు)? ఈ సంఖ్యలన్నీ ఒకట్ల స్థానంలో 0, 1, 4, 5, 6 లేదా 9 తో అంతమవుతున్నాయి. ఏవీకూడా ఒకట్ల స్థానంలో 2, 3, 7 లేదా 8 లను కలిగిలేవు.

ఏదైనా సంఖ్య ఒకట్ల స్థానంలో 0, 1, 4, 5, 6 లేదా 9 ఉంటే, అది ఖచ్చితంగా వర్గసంఖ్య అవుతుందని చెప్పగలమా? ఆలోచించండి.



### ప్రయత్నించండి

1. క్రింది సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు అగునా? ఎలా చెప్పగలవు?
   (i) 1057 (ii) 23453 (iii) 7928 (iv) 222222
   (v) 1069 (vi) 2061

Write five numbers which you can decide by looking at their units digit that they are not square numbers.

2. Write five numbers which you cannot decide just by looking at their units digit (or units place) whether they are square numbers or not.

- Study the following table of some numbers and their squares and observe the one's place in both.

**Table 1**

| Number | Square | Number | Square | Number | Square |
|---|---|---|---|---|---|
| 1 | 1 | 11 | 121 | 21 | 441 |
| 2 | 4 | 12 | 144 | 22 | 484 |
| 3 | 9 | 13 | 169 | 23 | 529 |
| 4 | 16 | 14 | 196 | 24 | 576 |
| 5 | 25 | 15 | 225 | 25 | 625 |
| 6 | 36 | 16 | 256 | 30 | 900 |
| 7 | 49 | 17 | 289 | 35 | 1225 |
| 8 | 64 | 18 | 324 | 40 | 1600 |
| 9 | 81 | 19 | 361 | 45 | 2025 |
| 10 | 100 | 20 | 400 | 50 | 2500 |

The following square numbers end with digit 1.

| Square | Number |
|---|---|
| 1 | 1 |
| 81 | 9 |
| 121 | 11 |
| 361 | 19 |
| 441 | 21 |

**TRY THESE**

Which of $123^2$, $77^2$, $82^2$, $161^2$, $109^2$ would end with digit 1?



Write the next two square numbers which end in 1 and their corresponding numbers.
*You will see that if a number has 1 or 9 in the units place, then it's square ends in 1.*

- Let us consider square numbers ending in 6.

| Square | Number |
|---|---|
| 16 | 4 |
| 36 | 6 |
| 196 | 14 |
| 256 | 16 |

**TRY THESE**

Which of the following numbers would have digit 6 at unit place.

(i) $19^2$ (ii) $24^2$ (iii) $26^2$
(iv) $36^2$ (v) $34^2$

ఒకట్ల స్థానంలోని అంకెలను పరిశీలించడం ద్వారా వర్గ సంఖ్యలు కావని నిర్ణయించగల ఐదు సంఖ్యలను రాయండి.

2. ఒకట్ల స్థానంలోని అంకెలను పరిశీలించడం ద్వారా వర్గ సంఖ్యలు అవునో, కాదో నిర్ణయించలేనటువంటి ఐదు సంఖ్యలను వ్రాయండి.

- క్రింది పట్టికలో గల సంఖ్యలు, వాటి వర్గములలోని ఒకట్ల స్థానాలను పరిశీలించండి.

**పట్టిక – 1**

| సంఖ్య | వర్గము | సంఖ్య | వర్గము | సంఖ్య | వర్గము |
|---|---|---|---|---|---|
| 1 | 1 | 11 | 121 | 21 | 441 |
| 2 | 4 | 12 | 144 | 22 | 484 |
| 3 | 9 | 13 | 169 | 23 | 529 |
| 4 | 16 | 14 | 196 | 24 | 576 |
| 5 | 25 | 15 | 225 | 25 | 625 |
| 6 | 36 | 16 | 256 | 30 | 900 |
| 7 | 49 | 17 | 289 | 35 | 1225 |
| 8 | 64 | 18 | 324 | 40 | 1600 |
| 9 | 81 | 19 | 361 | 45 | 2025 |
| 10 | 100 | 20 | 400 | 50 | 2500 |

క్రింది వర్గసంఖ్యలు '1' తో అంతమవుతున్నాయి.

| వర్గము | సంఖ్య |
|---|---|
| 1 | 1 |
| 81 | 9 |
| 121 | 11 |
| 361 | 19 |
| 441 | 21 |

**ప్రయత్నించండి**

$123^2$, $77^2$, $82^2$, $161^2$, $109^2$ లలో ఏవి '1'తో అంతమవుతాయి?



ఒకట్ల స్థానంలో '1' ను కలిగిన తర్వాతి రెండు వర్గ సంఖ్యలను మరియు వాటి అసలు సంఖ్యలను రాయండి దీనిని బట్టి *ఒక సంఖ్య యొక్క ఒకట్ల స్థానంలో 1 లేదా 9 ఉంటే దాని వర్గం '1'తో అంతమవుతుందని మీరు తెలుసుకుంటారు.*

- 6తో అంతమయ్యే వర్గ సంఖ్యలను చూద్దాం.

| వర్గము | సంఖ్య |
|---|---|
| 16 | 4 |
| 36 | 6 |
| 196 | 14 |
| 256 | 16 |

**ప్రయత్నించండి**

క్రింది సంఖ్యలలో వేటికి ఒకట్ల స్థానంలో '6' ఉంటుంది.

(i) $19^2$ (ii) $24^2$ (iii) $26^2$

(iv) $36^2$ (v) $34^2$

We can see that *when a square number ends in 6, the number whose square it is, will have either 4 or 6 in unit's place.*
Can you find more such rules by observing the numbers and their squares (Table 1)?



## TRY THESE

What will be the "one's digit" in the square of the following numbers?

(i) 1234 (ii) 26387 (iii) 52698 (iv) 99880
(v) 21222 (vi) 9106

- Consider the following numbers and their squares.

We have one zero — $10^2 = 100$, $20^2 = 400$, $80^2 = 6400$ — But we have two zeros

We have two zeros — $100^2 = 10000$, $200^2 = 40000$, $700^2 = 490000$, $900^2 = 810000$ — But we have four zeros

If a number contains 3 zeros at the end, how many zeros will its square have ?
What do you notice about the number of zeros at the end of the number and the number of zeros at the end of its square?
Can we say that square numbers can only have even number of zeros at the end?

- See Table 1 with numbers and their squares.
What can you say about the squares of even numbers and squares of odd numbers?



## TRY THESE

1. The square of which of the following numbers would be an odd number/an even number? Why?
(i) 727 (ii) 158 (iii) 269 (iv) 1980
2. What will be the number of zeros in the square of the following numbers?
(i) 60 (ii) 400

## 6.3 Some More Interesting Patterns

1. **Adding triangular numbers.**
Do you remember triangular numbers (numbers whose dot patterns can be arranged as triangles)?

```
                                      *
                             *        * *
                   *         * *      * **
          *        * *       * * *    * * * *
*         * *      * * *     * * * *  * * * * *
1         3        6         10       15
```

*ఒక వర్గసంఖ్య 6 తో అంతమయితే, అది ఏ సంఖ్య యొక్క వర్గమగునో, ఆ సంఖ్య యొక్క ఒకట్ల స్థానంలో 4 లేదా 6 ఉంటుందని మనం చూడవచ్చు.*

పట్టిక 1 నుండి సంఖ్యలు, వాటి వర్గాలను పరిశీలించి, మరిన్ని నియమాలను మీరు కనుగొనగలరా?



## ప్రయత్నించండి

క్రింది సంఖ్యల వర్గాలలో "ఒకట్ల స్థానంలోని అంకె" ఏది?

(i) 1234 (ii) 26387 (iii) 52698 (iv) 99880

(v) 21222 (vi) 9106

- క్రింది సంఖ్యలను, వాటి వర్గాలను పరిశీలించండి.

మేం ఒక సున్నాను కలిగి ఉన్నాం → $10^2 = 100$, $20^2 = 400$, $80^2 = 6400$ ← కానీ, మేం రెండు సున్నాలను కలిగి ఉన్నాం

మేం రెండు సున్నాలను కలిగి ఉన్నాం → $100^2 = 10000$, $200^2 = 40000$, $700^2 = 490000$, $900^2 = 810000$ ← కానీ, మేం నాలుగు సున్నాలను కలిగి ఉన్నాం

ఒక సంఖ్య చివర మూడు సున్నాలుంటే, దాని వర్గంలో ఎన్ని సున్నాలుంటాయి?

ఒక సంఖ్య యొక్క చివరనున్న సున్నాల సంఖ్య , దాని వర్గం చివరనున్న సున్నాల సంఖ్యను గురించి మీరేమి గమనించారు?

వర్గసంఖ్య చివరనున్న సున్నాలు ఎప్పుడూ సరిసంఖ్యలో మాత్రమే ఉంటాయని చెప్పవచ్చా?

- పట్టిక 1 లోని సంఖ్యలు , వాటి వర్గాలను గమనించండి.
  సరి సంఖ్యల వర్గాలు, బేసి సంఖ్యల వర్గాల గురించి మీరేమి చెప్పగలరు?



## ప్రయత్నించండి

1. క్రింది సంఖ్యలలో దేని వర్గం బేసి సంఖ్య/సరిసంఖ్య అవుతుంది? ఎందుకు?

   (i) 727 (ii) 158 (iii) 269 (iv) 1980

2. క్రింది సంఖ్యల వర్గములో ఎన్ని సున్నాలు ఉంటాయి?

   (i) 60 (ii) 400

## 6.3 మరికొన్ని ఆసక్తికర అమరికలు

**1. త్రిభుజాకార సంఖ్యల సంకలనం**

త్రిభుజాకార సంఖ్యలు (సంఖ్యకు సమానమైన చుక్కలను త్రిభుజాకారంలో అమర్చగలవి) గుర్తున్నాయా?

```
                                      *
                           *          * *
                 *         * *        * **
         *       * *       * * *      * ***
*        * *     * * *     * * * *    * ****
1        3       6         10         15
```

If we combine two consecutive triangular numbers, we get a square number, like



$1 + 3 = 4$
$= 2^2$

$3 + 6 = 9$
$= 3^2$

$6 + 10 = 16$
$= 4^2$

**2. Numbers between square numbers**

Let us now see if we can find some interesting pattern between two consecutive square numbers.




Between $1^2(=1)$ and $2^2(= 4)$ there are two (i.e., $2 \times 1$) non square numbers 2, 3.

Between $2^2(= 4)$ and $3^2(= 9)$ there are four (i.e., $2 \times 2$) non square numbers 5, 6, 7, 8.

Now, $3^2 = 9, \quad 4^2 = 16$

Therefore, $4^2 - 3^2 = 16 - 9 = 7$

Between $9(=3^2)$ and $16(= 4^2)$ the numbers are 10, 11, 12, 13, 14, 15 that is, six non-square numbers which is 1 less than the difference of two squares.

We have $4^2 = 16$ and $5^2 = 25$

Therefore, $5^2 - 4^2 = 9$

Between $16(= 4^2)$ and $25(= 5^2)$ the numbers are 17, 18, ... , 24 that is, eight non square numbers which is 1 less than the difference of two squares.

Consider $7^2$ and $6^2$. Can you say how many numbers are there between $6^2$ and $7^2$? If we think of any natural number $n$ and $(n + 1)$, then,

$$(n + 1)^2 - n^2 = (n^2 + 2n + 1) - n^2 = 2n + 1.$$

We find that between $n^2$ and $(n + 1)^2$ there are $2n$ numbers which is 1 less than the difference of two squares.

Thus, in general we can say that *there are 2n non perfect square numbers between the squares of the numbers n and* $(n + 1)$. Check for $n = 5$, $n = 6$ etc., and verify.

ఏవైనా రెండు వరుస త్రిభుజాకార సంఖ్యలను కలిపినప్పుడు, వర్గసంఖ్యను పొందుతాము. ఉదాహరణకు,



$1 + 3 = 4 = 2^2$ $\quad$ $3 + 6 = 9 = 3^2$ $\quad$ $6 + 10 = 16 = 4^2$

**2. వర్గసంఖ్యల మధ్య సంఖ్యలు**

రెండు వరుస వర్గ సంఖ్యల మధ్య ఆసక్తికర అమరికలేమైనా ఉన్నాయేమో మనం ఇప్పుడు చూద్దాం.




$1^2(=1)$ మరియు $2^2(= 4)$ ల మధ్యగల వర్గసంఖ్యలు కాని సంఖ్యలు రెండు (అనగా $2 \times 1$) అవి 2, 3.

$2^2(= 4)$ మరియు $3^2(= 9)$ ల మధ్యగల వర్గసంఖ్యలు కాని సంఖ్యలు నాలుగు (i.e., $2\times2$) అవి 5, 6, 7, 8.

ఇప్పుడు $\quad 3^2 = 9, \quad 4^2 = 16$

కాబట్టి $\quad 4^2 – 3^2 = 16 – 9 = 7$

$9(=3^2)$ మరియు $16(= 4^2)$ మధ్యగల సంఖ్యలు 10, 11, 12, 13, 14, 15 అనగా ఆరు వర్గం కాని సంఖ్యలున్నాయి. వీటి సంఖ్య ఆ రెండు వర్గ సంఖ్యల బేధము కన్నా 1 తక్కువ.

అదేవిధంగా $\quad 4^2 = 16$ మరియు $5^2 = 25$

కాబట్టి $\quad 5^2 – 4^2 = 9$

$16(= 4^2)$ మరియు $25(= 5^2)$ ల మధ్య గల సంఖ్యలు 17, 18, ... , 24 అనగా ఎనిమిది వర్గసంఖ్యలు కాని సంఖ్యలున్నాయి. వీటి సంఖ్య ఆ రెండు వర్గ సంఖ్యల బేధము కన్నా 1 తక్కువ.

$7^2$ మరియు $6^2$ వీటి మధ్య ఎన్ని సంఖ్యలున్నాయో మీరు చెప్పగలరా?

ఏవైనా సహజ సంఖ్యలు $n$, $(n + 1)$ లకు

$$(n + 1)^2 – n^2 = (n^2 + 2n + 1) – n^2 = 2n + 1.$$

$n^2$ మరియు $(n + 1)^2$ ల మధ్య $2n$ సంఖ్యలుంటాయి. అంటే రెండు వర్గసంఖ్యల బేధం కంటే 1 తక్కువ. *సాధారణంగా $n$, $(n + 1)$ వర్గాల మధ్య $2n$ పరిపూర్ణ వర్గ సంఖ్యలు కాని సంఖ్యలుంటాయి.*

దీనిని $n = 5$, $n = 6$ వంటి విలువలకు సరి చూడండి.



## TRY THESE

1. How many natural numbers lie between $9^2$ and $10^2$ ? Between $11^2$ and $12^2$?
2. How many non square numbers lie between the following pairs of numbers
   (i) $100^2$ and $101^2$ (ii) $90^2$ and $91^2$ (iii) $1000^2$ and $1001^2$

### 3. Adding odd numbers

Consider the following

| | |
|---|---|
| 1 [one odd number] | $= 1 = 1^2$ |
| 1 + 3 [sum of first two odd numbers] | $= 4 = 2^2$ |
| 1 + 3 + 5 [sum of first three odd numbers] | $= 9 = 3^2$ |
| 1 + 3 + 5 + 7 [... ] | $= 16 = 4^2$ |
| 1 + 3 + 5 + 7 + 9 [... ] | $= 25 = 5^2$ |
| 1 + 3 + 5 + 7 + 9 + 11 [... ] | $= 36 = 6^2$ |

So we can say that the *sum of first n odd natural numbers is* $n^2$.

Looking at it in a different way, we can say: 'If the number is a square number, it has to be the sum of successive **odd** numbers starting from 1.

Consider those numbers which are not perfect squares, say 2, 3, 5, 6, ... . Can you express these numbers as a sum of successive odd natural numbers beginning from 1?

You will find that these numbers cannot be expressed in this form.

Consider the number 25. Successively subtract 1, 3, 5, 7, 9, ... from it

(i) 25 – 1 = 24 (ii) 24 – 3 = 21 (iii) 21 – 5 = 16 (iv) 16 – 7 = 9
(v) 9 – 9 = 0

This means, 25 = 1 + 3 + 5 + 7 + 9. Also, 25 is a perfect square.

Now consider another number 38, and again do as above.

(i) 38 – 1 = 37 (ii) 37 – 3 = 34 (iii) 34 – 5 = 29 (iv) 29 – 7 = 22
(v) 22 – 9 = 13 (vi) 13 – 11 = 2 (vii) 2 – 13 = – 11

## TRY THESE

Find whether each of the following numbers is a perfect square or not?

(i) 121 (ii) 55 (iii) 81
(iv) 49 (v) 69

This shows that we are not able to express 38 as the sum of consecutive odd numbers starting with 1. Also, 38 is not a perfect square.

So we can also say that *if a natural number cannot be expressed as a sum of successive odd natural numbers starting with 1, then it is not a perfect square.*

We can use this result to find whether a number is a perfect square or not.

### 4. A sum of consecutive natural numbers

Consider the following

$3^2 = 9 = 4 + 5$

$5^2 = 25 = 12 + 13$

$7^2 = 49 = 24 + 25$

First Number $= \frac{3^2 - 1}{2}$

Second Number $= \frac{3^2 + 1}{2}$



**ప్రయత్నించండి**

1. $9^2$, $10^2$ ల మధ్య ఎన్ని సహజసంఖ్యలు ఉంటాయి? $11^2$, $12^2$ ల మధ్య ఎన్ని ఉంటాయి?
2. క్రింది సంఖ్యల జతల మధ్య ఎన్ని వర్గసంఖ్యలు కాని సంఖ్యలున్నాయి?
   (i) $100^2$ మరియు $101^2$ (ii) $90^2$ మరియు $91^2$ (iii) $1000^2$ మరియు $1001^2$

**3. బేసి సంఖ్యల సంకలనం.**

క్రింది వానిని పరిశీలించండి.

| | |
|---|---|
| 1 (ఒక బేసిసంఖ్య) | $= 1 = 1^2$ |
| 1 + 3 (మొదటి రెండు బేసి సంఖ్యల మొత్తం) | $= 4 = 2^2$ |
| 1 + 3 + 5 (మొదటి మూడు బేసి సంఖ్యల మొత్తం) | $= 9 = 3^2$ |
| 1 + 3 + 5 + 7 [... ] | $= 16 = 4^2$ |
| 1 + 3 + 5 + 7 + 9 [... ] | $= 25 = 5^2$ |
| 1 + 3 + 5 + 7 + 9 + 11 [... ] | $= 36 = 6^2$ |

కావున, *మొదటి $n$ బేసి సహజ సంఖ్యల మొత్తం $n^2$* అని చెప్పవచ్చు.

మరోవిధంగా చెప్పాలంటే, 'ఒక సంఖ్య వర్గసంఖ్య అయితే, అది ఒకటి నుండి మొదలయ్యే వరుస **బేసి** సంఖ్యల మొత్తంగా ఉంటుంది'.

పరిపూర్ణ వర్గాలు కానటువంటి 2, 3, 5, 6, ............ వంటి సంఖ్యలను తీసుకుందాం. వీటిని ఒకటితో మొదలయ్యే వరుస బేసి సంఖ్యల మొత్తంగా రాయగలమా?

పై సంఖ్యలను ఈ రూపంలో రాయలేమని మీరు తెలుసుకుంటారు.

25ను తీసుకోండి. దీని నుండి 1, 3, 5, 7, 9..... లను వరుసగా తీసివేయండి.

(i) $25 - 1 = 24$ (ii) $24 - 3 = 21$ (iii) $21 - 5 = 16$ (iv) $16 - 7 = 9$
(v) $9 - 9 = 0$

$25 = 1 + 3 + 5 + 7 + 9$ అని దీని అర్థం. 25 ఒక పరిపూర్ణ వర్గమవుతుంది.

ఇప్పుడు మరొక సంఖ్య 38ని తీసుకొని, పైవిధంగా చేయండి.

(i) $38 - 1 = 37$ (ii) $37 - 3 = 34$ (iii) $34 - 5 = 29$ (iv) $29 - 7 = 22$
(v) $22 - 9 = 13$ (vi) $13 - 11 = 2$ (vii) $2 - 13 = -11$

దీనిని బట్టి, 38ని ఒకటితో మొదలయ్యే వరుస బేసి సంఖ్యల మొత్తంగా వ్రాయలేమని, 38 ఒక పరిపూర్ణ వర్గముకాదని తెలుస్తుంది.

అందువలన, *ఒక సహజ సంఖ్యను ఒకటితో మొదలయ్యే వరుస బేసి సంఖ్యల మొత్తంగా వ్రాయడానికి వీలుకాకపోతే, అది పరిపూర్ణవర్గం కాదని* చెప్పవచ్చు.

ఒకసంఖ్య పరిపూర్ణ వర్గమవుతుందో, లేదో తెలుసుకోవడానికి ఈ ఫలితాన్ని ఉపయోగించవచ్చు.

**ప్రయత్నించండి**

క్రింది సంఖ్యలు పరిపూర్ణ వర్గాలో, కాదో కనుక్కోండి.

(i) 121 (ii) 55 (iii) 81
(iv) 49 (v) 69

**4. వరుస సహజ సంఖ్యల మొత్తము**

క్రింది వాటిని పరిశీలించండి.

$3^2 = 9 = 4 + 5$

$5^2 = 25 = 12 + 13$

$7^2 = 49 = 24 + 25$

మొదటి సంఖ్య $= \dfrac{3^2 - 1}{2}$

రెండవ సంఖ్య $= \dfrac{3^2 + 1}{2}$

$9^2 = 81 = 40 + 41$

$11^2 = 121 = 60 + 61$

$15^2 = 225 = 112 + 113$




### TRY THESE

1. Express the following as the sum of two consecutive integers.
   (i) $21^2$ (ii) $13^2$ (iii) $11^2$ (iv) $19^2$
2. Do you think the reverse is also true, i.e., is the sum of any two consecutive positive integers is perfect square of a number? Give example to support your answer.

**5. Product of two consecutive even or odd natural numbers**

$11 \times 13 = 143 = 12^2 - 1$

Also $11 \times 13 = (12 - 1) \times (12 + 1)$

Therefore, $11 \times 13 = (12 - 1) \times (12 + 1) = 12^2 - 1$

Similarly, $13 \times 15 = (14 - 1) \times (14 + 1) = 14^2 - 1$

$29 \times 31 = (30 - 1) \times (30 + 1) = 30^2 - 1$

$44 \times 46 = (45 - 1) \times (45 + 1) = 45^2 - 1$

So in general we can say that $(a + 1) \times (a - 1) = a^2 - 1$.

**6. Some more patterns in square numbers**

Observe the squares of numbers; 1, 11, 111 ... etc. They give a beautiful pattern:

$1^2$ = 1

$11^2$ = 1 2 1

$111^2$ = 1 2 3 2 1

$1111^2$ = 1 2 3 4 3 2 1

$11111^2$ = 1 2 3 4 5 4 3 2 1

$11111111^2$ = 1 2 3 4 5 6 7 8 7 6 5 4 3 2 1

Another interesting pattern.

$7^2 = 49$

$67^2 = 4489$

$667^2 = 444889$

$6667^2 = 44448889$

$66667^2 = 4444488889$

$666667^2 = 444444888889$

The fun is in being able to find out why this happens. May be it would be interesting for you to explore and think about such questions even if the answers come some years later.

### TRY THESE

Write the square, making use of the above pattern.

(i) $111111^2$ (ii) $1111111^2$

### TRY THESE

Can you find the square of the following numbers using the above pattern?

(i) $6666667^2$ (ii) $66666667^2$

$9^2 = 81 = 40 + 41$

$11^2 = 121 = 60 + 61$

$15^2 = 225 = 112 + 113$




### ప్రయత్నించండి

1. క్రింది వాటిని రెండు వరుస పూర్ణసంఖ్యల మొత్తంగా వ్రాయండి.

   (i) $21^2$ (ii) $13^2$ (iii) $11^2$ (iv) $19^2$

2. దీని విపర్యయం కూడా సత్యమేనా? అంటే, ఏవైనా రెండు వరుస ధనపూర్ణ సంఖ్యల మొత్తం పరిపూర్ణ వర్గం అవుతుందా? మీ జవాబును సమర్థించడానికి ఉదాహరణలిమ్ము.

### 5. రెండు వరుస సరి లేదా బేసి సహజ సంఖ్యల లబ్ధము

$11 \times 13 = 143 = 12^2 - 1$

ఇంకా, $11 \times 13 = (12 - 1) \times (12 + 1)$

కావున, $11 \times 13 = (12 - 1) \times (12 + 1) = 12^2 - 1$

అదే విధంగా, $13 \times 15 = (14 - 1) \times (14 + 1) = 14^2 - 1$

$29 \times 31 = (30 - 1) \times (30 + 1) = 30^2 - 1$

$44 \times 46 = (45 - 1) \times (45 + 1) = 45^2 - 1$

అందువల్ల, సాధారణంగా $(a + 1) \times (a - 1) = a^2 - 1$ అని చెప్పవచ్చు.

### 6. వర్గ సంఖ్యలలో మరికొన్ని అమరికలు

1, 11, 111... మొదలగు సంఖ్యల వర్గాలను పరిశీలించండి. అవి అందమైన అమరికను ఇస్తాయి.

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| $1^2$ = | | | | | | | | 1 | | | | | | | |
| $11^2$ = | | | | | | | 1 | 2 | 1 | | | | | | |
| $111^2$ = | | | | | | 1 | 2 | 3 | 2 | 1 | | | | | |
| $1111^2$ = | | | | | 1 | 2 | 3 | 4 | 3 | 2 | 1 | | | | |
| $11111^2$ = | | | | 1 | 2 | 3 | 4 | 5 | 4 | 3 | 2 | 1 | | | |
| $11111111^2$ = | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 7 | 6 | 5 | 4 | 3 | 2 | 1 |

మరొక ఆసక్తికర అమరిక,

$7^2 = 49$

$67^2 = 4489$

$667^2 = 444889$

$6667^2 = 44448889$

$66667^2 = 4444488889$

$666667^2 = 444444888889$

ఇదెలా జరుగుతుందో కనుక్కోవడంలోనే ఆనందం ఉంది. ఇలాంటి ప్రశ్నలకు జవాబు లభించడానికి కొన్ని సంవత్సరాలు పట్టినా కూడా, వాటి గురించి అన్వేషించడం, ఆలోచించడం ఆసక్తికరం.

### ప్రయత్నించండి

పై అమరికను ఉపయోగించి, క్రింది సంఖ్యల వర్గాలను రాయండి.

(i) $111111^2$ (ii) $1111111^2$

### ప్రయత్నించండి

పై అమరికనుపయోగించి, క్రింది సంఖ్యల వర్గాలు కనుగొనగలరా?

(i) $6666667^2$ (ii) $66666667^2$

## EXERCISE 6.1



1. What will be the unit digit of the squares of the following numbers?

   (i) 81 (ii) 272 (iii) 799 (iv) 3853
   (v) 1234 (vi) 26387 (vii) 52698 (viii) 99880
   (ix) 12796 (x) 55555

2. The following numbers are obviously not perfect squares. Give reason.

   (i) 1057 (ii) 23453 (iii) 7928 (iv) 222222
   (v) 64000 (vi) 89722 (vii) 222000 (viii) 505050

3. The squares of which of the following would be odd numbers?

   (i) 431 (ii) 2826 (iii) 7779 (iv) 82004

4. Observe the following pattern and find the missing digits.

$$11^2 = 121$$
$$101^2 = 10201$$
$$1001^2 = 1002001$$
$$100001^2 = 1 \ldots\ldots\ldots 2 \ldots\ldots\ldots 1$$
$$10000001^2 = \ldots\ldots\ldots\ldots\ldots\ldots\ldots\ldots$$

5. Observe the following pattern and supply the missing numbers.

$$11^2 = 1\ 2\ 1$$
$$101^2 = 1\ 0\ 2\ 0\ 1$$
$$10101^2 = 102030201$$
$$1010101^2 = \ldots\ldots\ldots\ldots\ldots\ldots\ldots\ldots$$
$$\ldots\ldots\ldots\ldots^2 = 10203040504030201$$

6. Using the given pattern, find the missing numbers.

$$1^2 + 2^2 + 2^2 = 3^2$$
$$2^2 + 3^2 + 6^2 = 7^2$$
$$3^2 + 4^2 + 12^2 = 13^2$$
$$4^2 + 5^2 + \underline{\ \ }^2 = 21^2$$
$$5^2 + \underline{\ \ }^2 + 30^2 = 31^2$$
$$6^2 + 7^2 + \underline{\ \ }^2 = \underline{\ \ \ }^2$$

> **To find pattern**
> Third number is related to first and second number. How?
> Fourth number is related to third number. How?

7. Without adding, find the sum.

   (i) 1 + 3 + 5 + 7 + 9
   (ii) 1 + 3 + 5 + 7 + 9 + 11 + 13 + 15 + 17 +19
   (iii) 1 + 3 + 5 + 7 + 9 + 11 + 13 + 15 + 17 + 19 + 21 + 23

8. (i) Express 49 as the sum of 7 odd numbers.
   (ii) Express 121 as the sum of 11 odd numbers.

9. How many numbers lie between squares of the following numbers?

   (i) 12 and 13 (ii) 25 and 26 (iii) 99 and 100

## అభ్యాసం 6.1



**1.** క్రింది సంఖ్యల వర్గాల ఒకట్ల స్థానంలో ఉండే అంకె లేవి?

(i) 81 (ii) 272 (iii) 799 (iv) 3853
(v) 1234 (vi) 26387 (vii) 52698 (viii) 99880
(ix) 12796 (x) 55555

**2.** క్రింది సంఖ్యలు ఖచ్చితంగా పరిపూర్ణ వర్గాలు కావు. కారణాలు తెల్పండి.

(i) 1057 (ii) 23453 (iii) 7928 (iv) 222222
(v) 64000 (vi) 89722 (vii) 222000 (viii) 505050

**3.** క్రింది సంఖ్యల వర్గాలలో ఏవి బేసి సంఖ్యలవుతాయి?

(i) 431 (ii) 2826 (iii) 7779 (iv) 82004

**4.** క్రింది అమరికను పరిశీలించి, లోపించిన అంకెలను కనుగొనండి.

$$11^2 = 121$$
$$101^2 = 10201$$
$$1001^2 = 1002001$$
$$100001^2 = 1 \text{.........} 2 \text{.........} 1$$
$$10000001^2 = \text{..........................}$$

**5.** క్రింది అమరికను పరిశీలించి, లోపించిన సంఖ్యలను పూరించండి.

$$11^2 = 1\ 2\ 1$$
$$101^2 = 1\ 0\ 2\ 0\ 1$$
$$10101^2 = 102030201$$
$$1010101^2 = \text{..........................}$$
$$\text{............}^2 = 10203040504030201$$

**6.** ఇచ్చిన అమరిక నుపయోగించి, లోపించిన సంఖ్యలను కనుగొనండి.

$1^2 + 2^2 + 2^2 = 3^2$
$2^2 + 3^2 + 6^2 = 7^2$
$3^2 + 4^2 + 12^2 = 13^2$
$4^2 + 5^2 + _^2 = 21^2$
$5^2 + _^2 + 30^2 = 31^2$
$6^2 + 7^2 + _^2 = __^2$

> **అమరిక కనుగొనుటకు**
> మూడవ సంఖ్య, మొదటి రెండు సంఖ్యలతో ఎలాంటి సంబంధం కలిగి ఉంది?
> నాలుగవ సంఖ్య, మూడవ సంఖ్యతో ఎలాంటి సంబంధం కలిగి ఉంది?

**7.** సంకలనం చేయకుండానే మొత్తాన్ని కనుగొనండి.

(i) 1 + 3 + 5 + 7 + 9
(ii) 1 + 3 + 5 + 7 + 9 + 11 + 13 + 15 + 17 +19
(iii) 1 + 3 + 5 + 7 + 9 + 11 + 13 + 15 + 17 + 19 + 21 + 23

**8.** (i) 49ను 7 బేసి సంఖ్యల మొత్తంగా వ్యక్తపరచండి.
(ii) 121 ను 11 బేసి సంఖ్యల మొత్తంగా వ్యక్తపరచండి.

**9.** క్రింది సంఖ్యల వర్గాల మధ్య ఎన్ని సంఖ్యలున్నాయి?

(i) 12 మరియు 13 (ii) 25 మరియు 26 (iii) 99 మరియు 100

## 6.4 Finding the Square of a Number

Squares of small numbers like 3, 4, 5, 6, 7, ... etc. are easy to find. But can we find the square of 23 so quickly?

The answer is not so easy and we may need to multiply 23 by 23.

There is a way to find this without having to multiply $23 \times 23$.

We know $23 = 20 + 3$

Therefore $23^2 = (20 + 3)^2 = 20(20 + 3) + 3(20 + 3)$

$= 20^2 + 20 \times 3 + 3 \times 20 + 3^2$

$= 400 + 60 + 60 + 9 = 529$

**Example 1:** Find the square of the following numbers without actual multiplication.

(i) 39 (ii) 42

**Solution:** (i) $39^2 = (30 + 9)^2 = 30(30 + 9) + 9(30 + 9)$

$= 30^2 + 30 \times 9 + 9 \times 30 + 9^2$

$= 900 + 270 + 270 + 81 = 1521$

(ii) $42^2 = (40 + 2)^2 = 40(40 + 2) + 2(40 + 2)$

$= 40^2 + 40 \times 2 + 2 \times 40 + 2^2$

$= 1600 + 80 + 80 + 4 = 1764$

### 6.4.1 Other patterns in squares

Consider the following pattern:

$25^2 = 625 = (2 \times 3)$ hundreds + 25

$35^2 = 1225 = (3 \times 4)$ hundreds + 25

$75^2 = 5625 = (7 \times 8)$ hundreds + 25

$125^2 = 15625 = (12 \times 13)$ hundreds + 25

Now can you find the square of 95?

Consider a number with unit digit 5, i.e., $a5$

$(a5)^2 = (10a + 5)^2$

$= 10a(10a + 5) + 5(10a + 5)$

$= 100a^2 + 50a + 50a + 25$

$= 100a(a + 1) + 25$

$= a(a + 1)$ hundred + 25

**TRY THESE**

Find the squares of the following numbers containing 5 in unit's place.

(i) 15 (ii) 95 (iii) 105 (iv) 205



### 6.4.2 Pythagorean triplets

Consider the following

$$3^2 + 4^2 = 9 + 16 = 25 = 5^2$$

The collection of numbers 3, 4 and 5 is known as **Pythagorean triplet**. 6, 8, 10 is also a Pythagorean triplet, since

$$6^2 + 8^2 = 36 + 64 = 100 = 10^2$$

Again, observe that

$5^2 + 12^2 = 25 + 144 = 169 = 13^2$. The numbers 5, 12, 13 form another such triplet.

## 6.4 ఒక సంఖ్య యొక్క వర్గాన్ని కనుగొనుట

3, 4, 5, 6, 7... మొదలగు చిన్న సంఖ్యల వర్గాలను సులభంగా కనుగొనవచ్చు. కాని 23 వర్గాన్ని త్వరగా కనుగొనగలమా?

దీనికి జవాబు అంత సులభం కాదు. 23 ను 23 చే గుణించాల్సి ఉంది.

23 ను 23 చే గుణించకుండానే, మరొక విధానంలో కనుగొనవచ్చు.

$23 = 20 + 3$ అని మనకు తెలుసు

కావున $23^2 = (20 + 3)^2 = 20(20 + 3) + 3(20 + 3)$

$= 20^2 + 20 \times 3 + 3 \times 20 + 3^2$

$= 400 + 60 + 60 + 9 = 529$

**ఉదాహరణ 1:** గుణకారం చేయకుండానే క్రింది సంఖ్యల వర్గం కనుక్కోండి.

(i) 39 (ii) 42

**సాధన:** (i) $39^2 = (30 + 9)^2 = 30(30 + 9) + 9(30 + 9)$

$= 30^2 + 30 \times 9 + 9 \times 30 + 9^2$

$= 900 + 270 + 270 + 81 = 1521$

(ii) $42^2 = (40 + 2)^2 = 40(40 + 2) + 2(40 + 2)$

$= 40^2 + 40 \times 2 + 2 \times 40 + 2^2$

$= 1600 + 80 + 80 + 4 = 1764$

### 6.4.1 వర్గములలో ఇతర అమరికలు

క్రింది అమరికను గమనించండి.

$25^2 = 625 = (2 \times 3)$ వందలు $+ 25$

$35^2 = 1225 = (3 \times 4)$ వందలు $+ 25$

$75^2 = 5625 = (7 \times 8)$ వందలు $+ 25$

$125^2 = 15625 = (12 \times 13)$ వందలు $+ 25$

ఇప్పుడు, మీరు 95 వర్గాన్ని కనుగొనగలరా?

ఒకట్ల స్థానంలో 5 గల సంఖ్యను తీసుకోండి. అనగా $a5$

$(a5)^2 = (10a + 5)^2$

$= 10a(10a + 5) + 5(10a + 5)$

$= 100a^2 + 50a + 50a + 25$

$= 100a(a + 1) + 25$

$= a(a + 1)$ వందలు $+ 25$

**ప్రయత్నించండి**

ఒకట్ల స్థానంలో 5 గల క్రింది సంఖ్యల వర్గాలను కనుగొనండి.

(i) 15 (ii) 95 (iii) 105 (iv) 205



### 6.4.2 పైథాగరియన్ త్రికాలు

క్రింది వానిని తీసుకోండి

$$3^2 + 4^2 = 9 + 16 = 25 = 5^2$$

3, 4, 5 సంఖ్యల సమూహమును **పైథాగరియన్ త్రికము** అంటారు. 6, 8, 10 కూడా పైథాగరియన్ త్రికమవుతుంది ఎలాగంటే,

$$6^2 + 8^2 = 36 + 64 = 100 = 10^2$$

ఇంకా,

$5^2+12^2=25+144=169=13^2$ అని గమనించండి. 5, 12, 13 సంఖ్యలు మరొక త్రికమును ఏర్పరుస్తాయి.

Can you find more such triplets?

For any natural number $m > 1$, we have $(2m)^2 + (m^2 - 1)^2 = (m^2 + 1)^2$. So, $2m$, $m^2 - 1$ and $m^2 + 1$ forms a Pythagorean triplet.

Try to find some more Pythagorean triplets using this form.

**Example 2:** Write a Pythagorean triplet whose smallest member is 8.

**Solution:** We can get Pythagorean triplets by using general form $2m$, $m^2 - 1$, $m^2 + 1$.

Let us first take $m^2 - 1 = 8$

So, $m^2 = 8 + 1 = 9$

which gives $m = 3$

Therefore, $2m = 6$ and $m^2 + 1 = 10$

The triplet is thus 6, 8, 10. But 8 is not the smallest member of this.

So, let us try $2m = 8$

then $m = 4$

We get $m^2 - 1 = 16 - 1 = 15$

and $m^2 + 1 = 16 + 1 = 17$

The triplet is 8, 15, 17 with 8 as the smallest member.

**Example 3:** Find a Pythagorean triplet in which one member is 12.

**Solution:** If we take $m^2 - 1 = 12$

Then, $m^2 = 12 + 1 = 13$

Then the value of $m$ will not be an integer.

So, we try to take $m^2 + 1 = 12$. Again $m^2 = 11$ will not give an integer value for $m$.

So, let us take $2m = 12$

then $m = 6$

Thus, $m^2 - 1 = 36 - 1 = 35$ and $m^2 + 1 = 36 + 1 = 37$

Therefore, the required triplet is 12, 35, 37.

**Note:** All Pythagorean triplets may not be obtained using this form. For example another triplet 5, 12, 13 also has 12 as a member.

## EXERCISE 6.2



1. Find the square of the following numbers.
   (i) 32 (ii) 35 (iii) 86 (iv) 93
   (v) 71 (vi) 46
2. Write a Pythagorean triplet whose one member is.
   (i) 6 (ii) 14 (iii) 16 (iv) 18

## 6.5 Square Roots

Study the following situations.

(a) Area of a square is 144 $cm^2$. What could be the side of the square?

ఇలాంటి మరికొన్ని త్రికములను కనుగొనగలరా?

ఏదైనా సహజ సంఖ్య $m > 1$కు, $(2m)^2 + (m^2 - 1)^2 = (m^2 + 1)^2$ అవుతుంది. కావున $2m$, $m^2 - 1$, $m^2 + 1$ లు పైథాగరియన్ త్రికాలవుతాయి

దీనినుపయోగించి, మరొకొన్ని పైథాగరియన్ త్రికాలను కనుగొనండి.

**ఉదాహరణ 2:** అతిచిన్న సంఖ్య 8 గా గల పైథాగరియన్ త్రికమును వ్రాయండి.

**సాధన :** పైథాగరియన్ త్రికాల సాధారణ రూపం $2m$, $m^2 - 1$, $m^2 + 1$ ల నుపయోగించి, మనం కనుగొనవచ్చు.

మొదట, $m^2 - 1 = 8$ గా తీసుకుందాం.

అపుడు, $m^2 = 8 + 1 = 9$ అవుతుంది

అందువలన $m = 3$

కావున, $2m = 6$, $m^2 + 1 = 10$ అవుతాయి

వచ్చిన త్రికము 6, 8, 10 అగును. కాని, వీటిలో చిన్నసంఖ్య 8 కాదు. అందుకే, మరోసారి ప్రయత్నిద్దాం.

ఈసారి $2m = 8$ గా తీసుకుందాం

అపుడు, $m = 4$ అవుతుంది

$m^2 - 1 = 16 - 1 = 15$

$m^2 + 1 = 16 + 1 = 17$

కావున 8 చిన్న సంఖ్యగా, 8 , 15 , 17లు కావలసిన త్రికములగును.

**ఉదాహరణ 3:** 12 ఒక సంఖ్య గా గల పైథాగరియన్ త్రికమును కనుక్కోండి

**సాధన:** $m^2 - 1 = 12$ అని తీసుకుంటే

అప్పుడు, $m^2 = 12 + 1 = 13$ అవుతుంది.

అప్పుడు, $m$ విలువ పూర్ణసంఖ్య కాదు.

కావున, ఈసారి $m^2 + 1 = 12$ తో ప్రయత్నిద్దాం. మరలా $m^2 = 11$ అగును. ఇప్పుడు కూడా $m$ విలువ పూర్ణ సంఖ్యను ఇవ్వదు.

కావున, $2m = 12$ గా తీసుకుందాం.

అపుడు $m = 6$ అవుతుంది.

కావున, $m^2 - 1 = 36 - 1 = 35$ మరియు $m^2 + 1 = 36 + 1 = 37$ అవుతాయి.

కావున, 12, 35, 37 కావలసిన త్రికమవుతుంది.

**గమనిక:** ఈ సాధారణ రూపం ఉపయోగించి, అన్ని పైథాగరియన్ త్రికాలను పొందలేము. ఉదాహరణకు, మరొక త్రికము 5, 12, 13 లో కూడా 12 ఉంది.

## అభ్యాసం - 6.2



**1.** క్రింది సంఖ్యల వర్గము కనుగొనండి.

(i) 32 (ii) 35 (iii) 86 (iv) 93

(v) 71 (vi) 46

**2.** క్రింది సంఖ్యలను కలిగిన పైథాగరియన్ త్రికాలను వ్రాయండి.

(i) 6 (ii) 14 (iii) 16 (iv) 18

## 6.5 వర్గమూలాలు

క్రింది సందర్భాలను పరిశీలించండి.

(a) ఒక చతురస్ర వైశాల్యం 144 చ.సెం.మీ. అయినచో, దాని భుజం పొడవు ఎంతవుతుంది?

We know that the area of a square = side$^2$

If we assume the length of the side to be '$a$', then 144 = $a^2$

To find the length of side it is necessary to find a number whose square is 144.

(b) What is the length of a diagonal of a square of side 8 cm (Fig 6.1)?

Can we use Pythagoras theorem to solve this ?

We have, $AB^2 + BC^2 = AC^2$

i.e., $8^2 + 8^2 = AC^2$

or $64 + 64 = AC^2$

or $128 = AC^2$

Again to get AC we need to think of a number whose square is 128.




Fig 6.1

(c) In a right triangle the length of the hypotenuse and a side are respectively 5 cm and 3 cm (Fig 6.2).

Can you find the third side?




Fig 6.2

Let $x$ cm be the length of the third side.

Using Pythagoras theorem $5^2 = x^2 + 3^2$

$25 - 9 = x^2$

$16 = x^2$

Again, to find $x$ we need a number whose square is 16.

In all the above cases, we need to find a number whose square is known. Finding the number with the known square is known as finding the square root.

### 6.5.1 Finding square roots

The inverse (opposite) operation of addition is subtraction and the inverse operation of multiplication is division. Similarly, finding the square root is the inverse operation of squaring.

We have, $1^2 = 1$, therefore square root of 1 is 1

$2^2 = 4$, therefore square root of 4 is 2

$3^2 = 9$, therefore square root of 9 is 3

Since $9^2 = 81$,
and $(-9)^2 = 81$
We say that square roots of 81 are 9 and –9.

**TRY THESE**

(i) $11^2 = 121$. What is the square root of 121?

(ii) $14^2 = 196$. What is the square root of 196?

**THINK, DISCUSS AND WRITE**

$(-1)^2 = 1$. Is –1, a square root of 1? $(-2)^2 = 4$. Is –2, a square root of 4?

$(-9)^2 = 81$. Is –9 a square root of 81?



From the above, you may say that there are two integral square roots of a perfect square number. In this chapter, we shall take up only positive square root of a natural number. Positive square root of a number is denoted by the symbol $\sqrt{\ }$.

For example: $\sqrt{4} = 2$ (not –2); $\sqrt{9} = 3$ (not –3) etc.

చతుర్రస వైశాల్యం = భుజం$^2$ అని మనకు తెలుసు.
భుజం పొడవును '$a$'గా అనుకుంటే, $144 = a^2$ అవుతుంది.
భుజం పొడవును కనుగొనడానికి ముందుగా, ఏ సంఖ్య వర్గము 144 అవుతుందో, దానిని కనుక్కోవలసి ఉంటుంది.

(b) 8 సెం.మీ భుజంగాగల చతుర్రసము యొక్క కర్ణము పొడవు ఎంత (పటం 6.1)?
దీనిని సాధించుటకు పైథాగరస్ సిద్ధాంతాన్ని వాడవచ్చునా?
పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం త్రిభుజం ABC లో

$AB^2 + BC^2 = AC^2$ అని మనకు తెలుసు.

అనగా $8^2 + 8^2 = AC^2$

$64 + 64 = AC^2$

$128 = AC^2$



పటం 6.1

AC కొలత కనుగొనడానికి ఏ సంఖ్య వర్గం 128 అవుతుందో కనుగొనాల్సి ఉంటుంది.

(c) ఒక లంబకోణత్రిభుజములో కర్ణము పొడవు, ఒక భుజం కొలతలు వరుసగా 5 సెం.మీ, 3 సెం.మీ (పటము 6.2).
మూడవ భుజం పొడవు కనుగొనగలరా?



పటం 6.2

మూడవ భుజం పొడవును $x$ సెం.మీ. అనుకొనుము.

పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం $5^2 = x^2 + 3^2$

$25 - 9 = x^2$

$16 = x^2$

$x$ విలువ కనుక్కోవడానికి, ఏ సంఖ్య వర్గము 16 అవుతుందో కనుగొనాలి.

పై సందర్భాలన్నింటిలో, ఏ సంఖ్య వర్గము మనకు తెలుసో, ఆ సంఖ్యను కనుగొనాలి. తెలిసిన వర్గమును కలిగిన సంఖ్యను కనుక్కోవడమే, వర్గమూలం కనుగొనడం అవుతుంది..

### 6.5.1 వర్గమూలం కనుగొనుట

సంకలనానికి విలోమ (వ్యతిరేక) ప్రక్రియ వ్యవకలనం, గుణకారానికి విలోమ ప్రక్రియ భాగహారం అవుతుంది. అదే విధంగా వర్గమూలము కనుగొనుట, వర్గమునకు విలోమ ప్రక్రియ అవుతుంది.

$1^2 = 1$, కావున 1 వర్గమూలం 1

$2^2 = 4$, కావున 4 వర్గమూలం 2

$3^2 = 9$, కావున 9 వర్గమూలం 3

> $9^2 = 81$ మరియు $(-9)^2 = 81$ కావున 81 యొక్క వర్గమూలాలు 9 మరియు –9 అవుతాయి.

#### ప్రయత్నించండి

(i) $11^2 = 121$ అయిన 121 యొక్క వర్గమూలం ఎంత?
(ii) $14^2 = 196$ అయిన 196 వర్గమూలం ఎంత?

#### ఆలోచించి, చర్చించి, రాయండి

$(-1)^2 = 1$, 1 వర్గమూలం –1 అవుతుందా? $(-2)^2 = 4$, 4 వర్గమూలం –2 అవుతుందా?
$(-9)^2 = 81$, 81 వర్గమూలం –9 అవుతుందా?



పై అంశాల ఆధారంగా, ప్రతి పరిపూర్ణవర్గానికి రెండు వర్గమూలాలు ఉంటాయని తెలుస్తుంది. ఈ అధ్యాయంలో మనం కేవలం సహజసంఖ్యల ధనాత్మక వర్గమూలాలను మాత్రమే తీసుకుంటాం. ఒక సంఖ్య ధనాత్మక వర్గమూలాన్ని $\sqrt{\ }$ గుర్తుతో సూచిస్తారు.
ఉదాహరణకు, $\sqrt{4} = 2$ (–2 కాదు); $\sqrt{9} = 3$ (–3 కాదు) మొదలైనవి.

| Statement | Inference |
|---|---|
| $1^2 = 1$ | $\sqrt{1} = 1$ |
| $2^2 = 4$ | $\sqrt{4} = 2$ |
| $3^2 = 9$ | $\sqrt{9} = 3$ |
| $4^2 = 16$ | $\sqrt{16} = 4$ |
| $5^2 = 25$ | $\sqrt{25} = 5$ |

| Statement | Inference |
|---|---|
| $6^2 = 36$ | $\sqrt{36} = 6$ |
| $7^2 = 49$ | $\sqrt{49} = 7$ |
| $8^2 = 64$ | $\sqrt{64} = 8$ |
| $9^2 = 81$ | $\sqrt{81} = 9$ |
| $10^2 = 100$ | $\sqrt{100} = 10$ |

### 6.5.2 Finding square root through repeated subtraction

Do you remember that the sum of the first $n$ odd natural numbers is $n^2$? That is, every square number can be expressed as a sum of successive odd natural numbers starting from 1.

Consider $\sqrt{81}$. Then,

(i) $81 - 1 = 80$  (ii) $80 - 3 = 77$  (iii) $77 - 5 = 72$  (iv) $72 - 7 = 65$
(v) $65 - 9 = 56$  (vi) $56 - 11 = 45$  (vii) $45 - 13 = 32$  (viii) $32 - 15 = 17$
(ix) $17 - 17 = 0$

From 81 we have subtracted successive odd numbers starting from 1 and obtained 0 at 9th step.

Therefore $\sqrt{81} = 9$.

Can you find the square root of 729 using this method? Yes, but it will be time consuming. Let us try to find it in a simpler way.

**TRY THESE**

By repeated subtraction of odd numbers starting from 1, find whether the following numbers are perfect squares or not? If the number is a perfect square then find its square root.

(i) 121
(ii) 55
(iii) 36
(iv) 49
(v) 90

### 6.5.3 Finding square root through prime factorisation

Consider the prime factorisation of the following numbers and their squares.

| Prime factorisation of a Number | Prime factorisation of its Square |
|---|---|
| $6 = 2 \times 3$ | $36 = 2 \times 2 \times 3 \times 3$ |
| $8 = 2 \times 2 \times 2$ | $64 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2$ |
| $12 = 2 \times 2 \times 3$ | $144 = 2 \times 2 \times 2 \times 2 \times 3 \times 3$ |
| $15 = 3 \times 5$ | $225 = 3 \times 3 \times 5 \times 5$ |

How many times does 2 occur in the prime factorisation of 6? Once. How many times does 2 occur in the prime factorisation of 36? Twice. Similarly, observe the occurrence of 3 in 6 and 36 of 2 in 8 and 64 etc.

You will find that each prime factor in the prime factorisation of the square of a number, occurs twice the number of times it occurs in the prime factorisation of the number itself. Let us use this to find the square root of a given square number, say 324.

| | |
|---|---|
| 2 | 324 |
| 2 | 162 |
| 3 | 81 |
| 3 | 27 |
| 3 | 9 |
| | 3 |

We know that the prime factorisation of 324 is

$$324 = 2 \times 2 \times 3 \times 3 \times 3 \times 3$$

| ప్రవచనం | ప్రతిపాదన |
|---|---|
| $1^2 = 1$ | $\sqrt{1} = 1$ |
| $2^2 = 4$ | $\sqrt{4} = 2$ |
| $3^2 = 9$ | $\sqrt{9} = 3$ |
| $4^2 = 16$ | $\sqrt{16} = 4$ |
| $5^2 = 25$ | $\sqrt{25} = 5$ |

| ప్రవచనం | ప్రతిపాదన |
|---|---|
| $6^2 = 36$ | $\sqrt{36} = 6$ |
| $7^2 = 49$ | $\sqrt{49} = 7$ |
| $8^2 = 64$ | $\sqrt{64} = 8$ |
| $9^2 = 81$ | $\sqrt{81} = 9$ |
| $10^2 = 100$ | $\sqrt{100} = 10$ |

### 6.5.2 పునరావృత వ్యవకలనం ద్వారా వర్గమూలం కనుగొనుట

మొదటి $n$ బేసి సంఖ్యల మొత్తం $n^2$ అవుతుందని మీకు తెలుసు. అంటే, ప్రతి వర్గ సంఖ్యను ఒకటితో మొదలయ్యే వరుస బేసి సంఖ్యల మొత్తంగా వ్రాయవచ్చు.

$\sqrt{81}$ ని తీసుకుందాం. అపుడు,

(i) $81 - 1 = 80$ (ii) $80 - 3 = 77$ (iii) $77 - 5 = 72$ (iv) $72 - 7 = 65$
(v) $65 - 9 = 56$ (vi) $56 - 11 = 45$ (vii) $45 - 13 = 32$ (viii) $32 - 15 = 17$
(ix) $17 - 17 = 0$

#### ప్రయత్నించండి

1 తో మొదలు పెట్టి బేసి సంఖ్యల పునరావృత వ్యవకలనం ద్వారా క్రింది సంఖ్యలు పరిపూర్ణ వర్గాలో, కాదో కనుగొనండి. ఒకవేళ పరిపూర్ణ వర్గం అయితే, వర్గమూలం కనుక్కోండి.

(i) 121
(ii) 55
(iii) 36
(iv) 49
(v) 90

81 నుండి ఒకటితో మొదలయ్యే వరుస బేసి సంఖ్యలు తీసివేస్తే, 9వ సోపానం వద్ద సున్న వచ్చింది. కాబట్టి $\sqrt{81} = 9$.

ఈ పద్ధతి ద్వారా 729 వర్గమూలాన్ని కనుగొనగలరా? కనుగొనవచ్చు. కానీ, ఎక్కువ సమయం పడుతుంది. దీనికి వేరొక సులభ పద్ధతిని ప్రయత్నిద్దాం.

### 6.5.3 ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా వర్గమూలాన్ని కనుగొనుట

క్రింది సంఖ్యల ప్రధాన కారణాంకాల లబ్ధాలు మరియు వాటి వర్గాలను పరిశీలించండి.

| సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధం | వర్గం యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధం |
|---|---|
| $6 = 2 \times 3$ | $36 = 2 \times 2 \times 3 \times 3$ |
| $8 = 2 \times 2 \times 2$ | $64 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2$ |
| $12 = 2 \times 2 \times 3$ | $144 = 2 \times 2 \times 2 \times 2 \times 3 \times 3$ |
| $15 = 3 \times 5$ | $225 = 3 \times 3 \times 5 \times 5$ |

6 ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 ఎన్ని సార్లు వచ్చింది? ఒకసారి వచ్చింది. 36 ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 ఎన్ని సార్లు వచ్చింది? రెండు సార్లు వచ్చింది. అదే విధంగా 6, 36 ల ప్రధాన కారణాంకాల లబ్ధంలో 3 ఎన్నిసార్లు వచ్చిందో గమనించండి. అదే విధంగా 8, 64 ల ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 ఎన్నిసార్లు వచ్చిందో గమనించండి.

సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో ప్రతి ప్రధాన సంఖ్య ఎన్నిసార్లు వస్తుందో, దానికి రెండింతల సార్లు, వర్గము యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో వస్తుంది. 324 వర్గమూలాన్ని ఈ పద్ధతి ద్వారా కనుగొందాం.

324 యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధం

| | |
|---|---|
| 2 | 324 |
| 2 | 162 |
| 3 | 81 |
| 3 | 27 |
| 3 | 9 |
| | 3 |

$324 = 2 \times 2 \times 3 \times 3 \times 3 \times 3$ అగును.

By pairing the prime factors, we get

$$324 = \underline{2 \times 2} \times \underline{3 \times 3} \times \underline{3 \times 3} = 2^2 \times 3^2 \times 3^2 = (2 \times 3 \times 3)^2$$

So, $\sqrt{324} = 2 \times 3 \times 3 = 18$

Similarly can you find the square root of 256? Prime factorisation of 256 is

| | |
|---|---|
| 2 | 256 |
| 2 | 128 |
| 2 | 64 |
| 2 | 32 |
| 2 | 16 |
| 2 | 8 |
| 2 | 4 |
| | 2 |

$$256 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2$$

By pairing the prime factors we get,

$$256 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} = (2 \times 2 \times 2 \times 2)^2$$

Therefore, $\sqrt{256} = 2 \times 2 \times 2 \times 2 = 16$

Is 48 a perfect square?

We know $48 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3$

Since all the factors are not in pairs so 48 is not a perfect square.

Suppose we want to find the smallest multiple of 48 that is a perfect square, how should we proceed? Making pairs of the prime factors of 48 we see that 3 is the only factor that does not have a pair. So we need to multiply by 3 to complete the pair.

Hence $48 \times 3 = 144$ is a perfect square.

Can you tell by which number should we divide 48 to get a perfect square?

The factor 3 is not in pair, so if we divide 48 by 3 we get $48 \div 3 = 16 = \underline{2 \times 2} \times \underline{2 \times 2}$ and this number 16 is a perfect square too.

**Example 4:** Find the square root of 6400.

| | |
|---|---|
| 2 | 6400 |
| 2 | 3200 |
| 2 | 1600 |
| 2 | 800 |
| 2 | 400 |
| 2 | 200 |
| 2 | 100 |
| 2 | 50 |
| 5 | 25 |
| | 5 |

**Solution:** Write $6400 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{5 \times 5}$

Therefore $\sqrt{6400} = 2 \times 2 \times 2 \times 2 \times 5 = 80$

**Example 5:** Is 90 a perfect square?

| | |
|---|---|
| 2 | 90 |
| 3 | 45 |
| 3 | 15 |
| | 5 |

**Solution:** We have $90 = 2 \times 3 \times 3 \times 5$

The prime factors 2 and 5 do not occur in pairs. Therefore, 90 is not a perfect square. That 90 is not a perfect square can also be seen from the fact that it has only one zero.

**Example 6:** Is 2352 a perfect square? If not, find the smallest multiple of 2352 which is a perfect square. Find the square root of the new number.

| | |
|---|---|
| 2 | 2352 |
| 2 | 1176 |
| 2 | 588 |
| 2 | 294 |
| 3 | 147 |
| 7 | 49 |
| | 7 |

**Solution:** We have $2352 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3 \times \underline{7 \times 7}$

As the prime factor 3 has no pair, 2352 is not a perfect square.

If 3 gets a pair then the number will become perfect square. So, we multiply 2352 by 3 to get,

$$2352 \times 3 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{3 \times 3} \times \underline{7 \times 7}$$

Now each prime factor is in a pair. Therefore, $2352 \times 3 = 7056$ is a perfect square. Thus the required smallest multiple of 2352 is 7056 which is a perfect square.

And, $\sqrt{7056} = 2 \times 2 \times 3 \times 7 = 84$

**Example 7:** Find the smallest number by which 9408 must be divided so that the quotient is a perfect square. Find the square root of the quotient.

ప్రధాన కారణాంకాలను జత పరచినపుడు

$$324 = \underline{2 \times 2} \times \underline{3 \times 3} \times \underline{3 \times 3} = 2^2 \times 3^2 \times 3^2 = (2 \times 3 \times 3)^2$$

కాబట్టి, $\sqrt{324} = 2 \times 3 \times 3 = 18$

అదే విధంగా 256 వర్గమూలాన్ని కనుక్కోగలరా? 256 ప్రధాన కారణాంకాల లబ్ధం

$256 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2$ అవుతుంది.

| | |
|---|---|
| 2 | 256 |
| 2 | 128 |
| 2 | 64 |
| 2 | 32 |
| 2 | 16 |
| 2 | 8 |
| 2 | 4 |
| | 2 |

ప్రధానాంకాలను జతలుగా వ్రాయగా,

$$256 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} = (2 \times 2 \times 2 \times 2)^2$$

అందువలన, $\sqrt{256} = 2 \times 2 \times 2 \times 2 = 16$

48 పరిపూర్ణ వర్గమా ?

$48 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3$ అని మనకు తెలుసు.

48 యొక్క అన్ని కారణాంకాలు జతలుగా లేవు కాబట్టి పరిపూర్ణ వర్గం కాదు.

48 పరిపూర్ణ వర్గమగుటకు గుణించవలసిన అతిచిన్న గుణిజాన్ని కనుగొనాలంటే మనమేం చేయాలి ? 48 ప్రధాన కారణాంకాలను జతలుగా చేస్తే, 3కు మాత్రమే జతలేదని తెలుస్తుంది. కాబట్టి జతగా చేయడానికి 3చేత గుణించాలి .

కావున $48 \times 3 = 144$ పరిపూర్ణ వర్గమవుతుంది.

ఏ సంఖ్యతో భాగిస్తే 48 పరిపూర్ణవర్గం అవుతుంది?

కారణాంకం 3 కు జతలేదు. కాబట్టి 48ని 3తో భాగిస్తే, $48 \div 3 = 16 = \underline{2 \times 2} \times \underline{2 \times 2}$ అవుతుంది. 16 కూడా పరిపూర్ణ వర్గం అవుతుంది.

| | |
|---|---|
| 2 | 6400 |
| 2 | 3200 |
| 2 | 1600 |
| 2 | 800 |
| 2 | 400 |
| 2 | 200 |
| 2 | 100 |
| 2 | 50 |
| 5 | 25 |
| | 5 |

**ఉదాహరణ 4:** 6400 కు వర్గమూలం కనుగొనండి.

**సాధన:** $6400 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{5 \times 5}$

$\sqrt{6400} = 2 \times 2 \times 2 \times 2 \times 5 = 80$ అవుతుంది.

| | |
|---|---|
| 2 | 90 |
| 3 | 45 |
| 3 | 15 |
| | 5 |

**ఉదాహరణ 5:** 90 పరిపూర్ణ వర్గమవుతుందా?

**సాధన:** $90 = 2 \times 3 \times 3 \times 5$ అవుతుంది.

ప్రధాన కారణాంకాలు 2, 5 లు జతలుగా లేవు. కావున, 90 పరిపూర్ణ వర్గం కాదు. 90కి చివరన ఒక సున్నా మాత్రమే ఉండటం వల్ల కూడా అది పరిపూర్ణ వర్గం కాదని చెప్పవచ్చు.

**ఉదాహరణ 6:** 2352 పరిపూర్ణ వర్గమా? కాకుంటే, 2352 పరిపూర్ణ వర్గమగుటకు గుణించవలసిన కనిష్ఠ గుణిజాన్ని కనుక్కోండి ? క్రొత్త సంఖ్య వర్గమూలం కనుక్కోండి.

| | |
|---|---|
| 2 | 2352 |
| 2 | 1176 |
| 2 | 588 |
| 2 | 294 |
| 3 | 147 |
| 7 | 49 |
| | 7 |

**సాధన:** $2352 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3 \times \underline{7 \times 7}$ అవుతుంది.

ప్రధాన కారణాంకం 3కు జతలేదు కాబట్టి, 2352 పరిపూర్ణ వర్గం కాదు. 3కు జత ఉంటే ఆ సంఖ్య వర్గ సంఖ్య అవుతుంది. అందువలన 2352ను 3చే గుణించిన పరిపూర్ణవర్గమవుతుంది.

$$2352 \times 3 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{3 \times 3} \times \underline{7 \times 7}$$

ఇప్పుడు ప్రతి ప్రధాన కారణాంకం జతగా ఉంది. కావున, $2352 \times 3 = 7056$ ఒక పరిపూర్ణ వర్గమవుతుంది. కావున, 2352 యొక్క పరిపూర్ణ వర్గమైన కనిష్ఠ గుణిజం 7056 అవుతుంది.

కావున, $\sqrt{7056} = 2 \times 2 \times 3 \times 7 = 84$

**ఉదాహరణ 7:** 9408ను ఏ కనిష్ఠ సంఖ్యచే భాగించినపుడు భాగఫలం పరిపూర్ణ వర్గం అవుతుంది? భాగఫలం యొక్క వర్గమూలాన్ని కనుక్కోండి.

**Solution:** We have, $9408 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3 \times \underline{7 \times 7}$
If we divide 9408 by the factor 3, then
$9408 \div 3 = 3136 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{7 \times 7}$ which is a perfect square. (Why?)
Therefore, the required smallest number is 3.
And, $\sqrt{3136} = 2 \times 2 \times 2 \times 7 = 56.$

**Example 8:** Find the smallest square number which is divisible by each of the numbers 6, 9 and 15.

| | |
|---|---|
| 2 | 6, 9, 15 |
| 3 | 3, 9, 15 |
| 3 | 1, 3, 5 |
| 5 | 1, 1, 5 |
| | 1, 1, 1 |

**Solution:** This has to be done in two steps. First find the smallest common multiple and then find the square number needed. The least number divisible by each one of 6, 9 and 15 is their LCM. The LCM of 6, 9 and 15 is $2 \times 3 \times 3 \times 5 = 90$.
Prime factorisation of 90 is $90 = 2 \times \underline{3 \times 3} \times 5$.

We see that prime factors 2 and 5 are not in pairs. Therefore 90 is not a perfect square.

In order to get a perfect square, each factor of 90 must be paired. So we need to make pairs of 2 and 5. Therefore, 90 should be multiplied by $2 \times 5$, i.e., 10.
Hence, the required square number is $90 \times 10 = 900$.



## EXERCISE 6.3

1. What could be the possible 'one's' digits of the square root of each of the following numbers?
   (i) 9801 (ii) 99856 (iii) 998001 (iv) 657666025
2. Without doing any calculation, find the numbers which are surely not perfect squares.
   (i) 153 (ii) 257 (iii) 408 (iv) 441
3. Find the square roots of 100 and 169 by the method of repeated subtraction.
4. Find the square roots of the following numbers by the Prime Factorisation Method.
   (i) 729 (ii) 400 (iii) 1764 (iv) 4096
   (v) 7744 (vi) 9604 (vii) 5929 (viii) 9216
   (ix) 529 (x) 8100
5. For each of the following numbers, find the smallest whole number by which it should be multiplied so as to get a perfect square number. Also find the square root of the square number so obtained.
   (i) 252 (ii) 180 (iii) 1008 (iv) 2028
   (v) 1458 (vi) 768
6. For each of the following numbers, find the smallest whole number by which it should be divided so as to get a perfect square. Also find the square root of the square number so obtained.
   (i) 252 (ii) 2925 (iii) 396 (iv) 2645
   (v) 2800 (vi) 1620
7. The students of Class VIII of a school donated ` 2401 in all, for Prime Minister's National Relief Fund. Each student donated as many rupees as the number of students in the class. Find the number of students in the class.

**సాధన:** $9408 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times 3 \times \underline{7 \times 7}$ అవుతుంది.

9408ను 3చే భాగించగా,

$9408 \div 3 = 3136 = \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{2 \times 2} \times \underline{7 \times 7}$ ఒక పరిపూర్ణ వర్గమవుతుంది (ఎందుకు?)

అందువల్ల, కావలసిన కనిష్ఠ సంఖ్య 3 అవుతుంది.

కావున, $\sqrt{3136} = 2 \times 2 \times 2 \times 7 = 56.$

| | |
|---|---|
| 2 | 6, 9, 15 |
| 3 | 3, 9, 15 |
| 3 | 1, 3, 5 |
| 5 | 1, 1, 5 |
| | 1, 1, 1 |

**ఉదాహరణ 8:** 6, 9 , 15 లచే భాగింపబడు అతిచిన్న వర్గసంఖ్యను కనుక్కోండి.

**సాధన:** దీనిని రెండు సోపానాలలో చేయవచ్చు. మొదటగా కనిష్ఠ సామాన్య గుణిజం (క.సా.గు) కనుగొనాలి. తర్వాత కావలసిన వర్గసంఖ్యను కనుగొనాలి. 6,9,15 లచే భాగించబడు చిన్నసంఖ్య వాటి క.సా.గు. అవుతుంది. 6, 9, 15 ల క.సా.గు $2 \times 3 \times 3 \times 5 = 90$ అవుతుంది.

90 ప్రధాన కారణాంకాల లబ్ధం, $90 = 2 \times \underline{3 \times 3} \times 5$ అవుతుంది.

ప్రధాన కారణాంకాలు 2, 5 లకు జతలేదు. కావున, 90 పరిపూర్ణ వర్గం కాదు.

పరిపూర్ణ వర్గం కావాలంటే 90 కారణాంకాలన్నీ జతలుగా ఉండాలి. కావున 2, 5 లను జతలుగా చేయాలి. 90 ని $2 \times 5 = 10$ చే గుణించాలి.

కావున, మనకు కావలసిన వర్గ సంఖ్య $90 \times 10 = 900$ అవుతుంది.

## అభ్యాసం 6.3



1. క్రింది సంఖ్యల వర్గమూలాల ఒకట్ల స్థానంలో ఉండే అంకెలేవి?
   (i) 9801  (ii) 99856  (iii) 998001  (iv) 657666025
2. ఏ విధమైన గణన చేయకుండానే, క్రింది సంఖ్యలలో ఏవి పరిపూర్ణవర్గాలు కావో కనుక్కోండి.
   (i) 153  (ii) 257  (iii) 408  (iv) 441
3. పునరావృత వ్యవకలన పద్ధతి ద్వారా 100 , 169 ల వర్గమూలాలను కనుగొనండి.
4. ప్రధాన కారణాంకాల పద్ధతిలో క్రింది సంఖ్యల వర్గమూలాలను కనుగొనండి.
   (i) 729  (ii) 400  (iii) 1764  (iv) 4096
   (v) 7744  (vi) 9604  (vii) 5929  (viii) 9216
   (ix) 529  (x) 8100
5. క్రింది సంఖ్యలను ఏ కనిష్ఠ సంఖ్యచే గుణిస్తే, పరిపూర్ణ వర్గాలవుతాయి? ఫలిత సంఖ్యకు వర్గమూలాన్ని కూడా కనుక్కోండి.
   (i) 252  (ii) 180  (iii) 1008  (iv) 2028
   (v) 1458  (vi) 768
6. క్రింది సంఖ్యలను, ఏ కనిష్ఠ పూర్ణాంకంచే భాగిస్తే, పరిపూర్ణ వర్గాలవుతాయి? ఫలితసంఖ్యకు వర్గమూలాన్ని కూడా కనుక్కోండి.
   (i) 252  (ii) 2925  (iii) 396  (iv) 2645
   (v) 2800  (vi) 1620
7. ఒక పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులు ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధికి `2401ల మొత్తం విరాళంగా ఇచ్చారు. ఆ తరగతిలో ప్రతి విద్యార్థి చెల్లించిన విరాళం, ఆ తరగతిలోని విద్యార్థుల సంఖ్యకు సమానం అయిన ఆ తరగతిలోని విద్యార్థుల సంఖ్యను కనుగొనండి.

**8.** 2025 plants are to be planted in a garden in such a way that each row contains as many plants as the number of rows. Find the number of rows and the number of plants in each row.

**9.** Find the smallest square number that is divisible by each of the numbers 4, 9 and 10.

**10.** Find the smallest square number that is divisible by each of the numbers 8, 15 and 20.

### 6.5.4 Finding square root by division method

When the numbers are large, even the method of finding square root by prime factorisation becomes lengthy and difficult. To overcome this problem we use Long Division Method.

For this we need to determine the number of digits in the square root.
See the following table:

| Number | Square | |
|---|---|---|
| 10 | 100 | which is the smallest 3-digit perfect square |
| 31 | 961 | which is the greatest 3-digit perfect square |
| 32 | 1024 | which is the smallest 4-digit perfect square |
| 99 | 9801 | which is the greatest 4-digit perfect square |

So, what can we say about the number of digits in the square root if a perfect square is a 3-digit or a 4-digit number? We can say that, if a perfect square is a 3-digit or a 4-digit number, then its square root will have 2-digits.

Can you tell the number of digits in the square root of a 5-digit or a 6-digit perfect square?

The smallest 3-digit perfect square number is 100 which is the square of 10 and the greatest 3-digit perfect square number is 961 which is the square of 31. The smallest 4-digit square number is 1024 which is the square of 32 and the greatest 4-digit number is 9801 which is the square of 99.

## THINK, DISCUSS AND WRITE



Can we say that if a perfect square is of $n$-digits, then its square root will have $\frac{n}{2}$ digits if $n$ is even or $\frac{(n+1)}{2}$ if $n$ is odd?

The use of the number of digits in square root of a number is useful in the following method:

- Consider the following steps to find the square root of 529.

  Can you estimate the number of digits in the square root of this number?

**Step 1** Place a bar over every pair of digits starting from the digit at one's place. If the number of digits in it is odd, then the left-most single digit too will have a bar.

Thus we have, $\overline{5}\,\overline{29}$.

**Step 2** Find the largest number whose square is less than or equal to the number under the extreme left bar ($2^2 < 5 < 3^2$). Take this number as the divisor and the quotient with the number under the extreme left bar as the dividend (here 5). Divide and get the remainder (1 in this case).

$$\begin{array}{r|l} & \;2 \\ \hline 2 & \overline{5}\,\overline{29} \\ & -4 \\ \hline & \;1 \end{array}$$

**8.** ఒక తోటలో ఎన్ని వరుసలున్నాయో, ప్రతి వరుసలో అన్ని మొక్కలు ఉండేలా 2025 మొక్కలను నాటాలి. తోటలోని వరుసల సంఖ్యను, ప్రతి వరుసలోని మొక్కల సంఖ్యను కనుగొనుము.

**9.** 4, 9 మరియు 10 లచే భాగించబడు కనిష్ఠ వర్గ సంఖ్యను కనుగొనుము.

**10.** 8, 15 మరియు 20 లచే భాగించబడు కనిష్ఠ వర్గ సంఖ్యను కనుగొనుము.

## 6.5.4 భాగహార పద్ధతిన వర్గమూలం కనుగొనుట

ప్రధాన కారణాంకాల పద్ధతిలో పెద్ద సంఖ్యల వర్గమూలాలు కనుక్కోవడం చాలా సుదీర్ఘమైన, కష్టమైన పని. ఈ సమస్యను అధిగమించడానికి, మనం భాగహార పద్ధతిని ఉపయోగిస్తాం.

దీని కొరకు వర్గమూలంలో ఉండే అంకెల సంఖ్యను నిర్ధారించుకోవాలి.
క్రింది పట్టికను చూడండి:

| సంఖ్య | వర్గము | |
|---|---|---|
| 10 | 100 | 3 అంకెల కనిష్ఠ వర్గ సంఖ్య |
| 31 | 961 | 3 అంకెల గరిష్ఠ వర్గ సంఖ్య |
| 32 | 1024 | 4 అంకెల కనిష్ఠ వర్గ సంఖ్య |
| 99 | 9801 | 4 అంకెల గరిష్ఠ వర్గ సంఖ్య |

3-అంకెల లేదా 4-అంకెల పరిపూర్ణ వర్గానికి, వర్గమూలంలో ఉండే అంకెల సంఖ్యను గూర్చి ఏమి చెప్పవచ్చు? పరిపూర్ణ వర్గ సంఖ్య 3-అంకెలు లేదా 4-అంకెల సంఖ్య అయితే వాటి వర్గమూలంలో 2-అంకెలుంటాయని చెప్పవచ్చు.

5-అంకెల లేదా 6-అంకెల పరిపూర్ణ వర్గానికి, వర్గమూలంలో ఉండే అంకెల సంఖ్యను చెప్పగలరా?

3-అంకెల కనిష్ఠ పరిపూర్ణ వర్గం 100, ఇది 10కి వర్గము. 3-అంకెల గరిష్ఠ పరిపూర్ణ వర్గం 961, ఇది 31కి వర్గము. 4-అంకెల కనిష్ఠ పరిపూర్ణ వర్గం 1024, ఇది 32కి వర్గము. 4-అంకెల గరిష్ఠ పరిపూర్ణ వర్గం 9801, ఇది 99కి వర్గం అవుతుంది.

### ఆలోచించి, చర్చించి, రాయండి

ఒక పరిపూర్ణ వర్గంలో $n$-అంకెలుంటే, దాని వర్గమూలంలో $n$ సరి సంఖ్య అయితే $\frac{n}{2}$ అంకెలు, $n$ బేసి సంఖ్య అయితే $\frac{(n+1)}{2}$ అంకెలు ఉంటాయని చెప్పవచ్చునా?



క్రింది పద్ధతిలో ఒక సంఖ్య వర్గమూలంలోని అంకెల సంఖ్యను కనుగొనడం చాలా ఉపయోగపడుతుంది.

- 529 కి వర్గమూలం కనుక్కోవడానికి క్రింది సోపానాలు పాటించండి.
  దీని వర్గమూలంలోని అంకెల సంఖ్యను అంచనా వేయగలరా?

**సోపానం 1** ఒకట్ల స్థానం మొదలుకొని, ప్రతి అంకెల జతమీద అడ్డుగీత (బార్) ఉంచండి. అంకెల సంఖ్య బేసి సంఖ్యలో ఉంటే, ఎడమ వైపు చివరన మిగిలే ఒక అంకె మీద కూడా అడ్డుగీత ఉంచాలి.

అందువలన, $\overline{5}\,\overline{29}$.

**సోపానం 2** ఎడమ వైపు చివరన గల అడ్డుగీత క్రింది సంఖ్యకు సమానమైన లేదా తక్కువైన వర్గం గల గరిష్ఠ సంఖ్యను కనుగొనండి ($2^2 < 5 < 3^2$). ఈ సంఖ్యను విభాజకం గాను, భాగఫలంగాను, తీసుకొని లబ్ధాన్ని ఎడమవైపు చివరనున్న విభాజ్యం కింద (ఇచ్చుట 5) రాయండి. భాగించి శేషాన్ని (ఇచ్చుట 1) పొందండి.

$$\begin{array}{r|l} & 2 \\ \hline 2 & \overline{5}\,\overline{29} \\ & -4 \\ \hline & 1 \end{array}$$

$$\begin{array}{r|l} & \quad 2 \\ \hline 2 & \overline{5}\,\overline{29} \\ & -4 \\ \hline & \quad 1\,29 \end{array}$$

**Step 3** Bring down the number under the next bar (i.e., 29 in this case) to the right of the remainder. So the new dividend is 129.

**Step 4** Double the quotient and enter it with a blank on its right.

$$\begin{array}{r|l} & \quad 2 \\ \hline 2 & \overline{5}\,\overline{29} \\ & -4 \\ \hline 4_ & \quad 129 \end{array}$$

**Step 5** Guess a largest possible digit to fill the blank which will also become the new digit in the quotient, such that when the new divisor is multiplied to the new quotient the product is less than or equal to the dividend.

In this case $42 \times 2 = 84$.

As $43 \times 3 = 129$ so we choose the new digit as 3. Get the remainder.

$$\begin{array}{r|l} & \quad 23 \\ \hline 2 & \overline{5}\,\overline{29} \\ & -4 \\ \hline 43 & \quad 1\,29 \\ & -129 \\ \hline & \quad\ 0 \end{array}$$

**Step 6** Since the remainder is 0 and no digits are left in the given number, therefore, $\sqrt{529} = 23$.

- Now consider $\sqrt{4096}$

**Step 1** Place a bar over every pair of digits starting from the one's digit. ($\overline{40}\ \overline{96}$).

$$\begin{array}{r|l} & \quad 6 \\ \hline 6 & \overline{40}\,\overline{96} \\ & -36 \\ \hline & \quad 4 \end{array}$$

**Step 2** Find the largest number whose square is less than or equal to the number under the left-most bar ($6^2 < 40 < 7^2$). Take this number as the divisor and the number under the left-most bar as the dividend. Divide and get the remainder i.e., 4 in this case.

$$\begin{array}{r|l} & \quad 6 \\ \hline 6 & \overline{40}\,\overline{96} \\ & -36 \\ \hline & \quad 496 \end{array}$$

**Step 3** Bring down the number under the next bar (i.e., 96) to the right of the remainder. The new dividend is 496.

$$\begin{array}{r|l} & \quad 6 \\ \hline 6 & \overline{40}\,\overline{96} \\ & -36 \\ \hline 12_ & \quad 496 \end{array}$$

**Step 4** Double the quotient and enter it with a blank on its right.

**Step 5** Guess a largest possible digit to fill the blank which also becomes the new digit in the quotient such that when the new digit is multiplied to the new quotient the product is less than or equal to the dividend. In this case we see that $124 \times 4 = 496$.

So the new digit in the quotient is 4. Get the remainder.

$$\begin{array}{r|l} & \quad 6\,4 \\ \hline 6 & \overline{40}\,\overline{96} \\ & -36 \\ \hline 12\underline{4} & \quad 496 \\ & -496 \\ \hline & \quad\ \ 0 \end{array}$$

**Step 6** Since the remainder is 0 and no bar left, therefore, $\sqrt{4096} = 64$.

**Estimating the number**

We use bars to find the number of digits in the square root of a perfect square number.

$$\sqrt{\overline{5}\,\overline{29}} = 23 \qquad \text{and} \qquad \sqrt{\overline{40}\,\overline{96}} = 64$$

In both the numbers 529 and 4096 there are two bars and the number of digits in their square root is 2. Can you tell the number of digits in the square root of 14400?

By placing bars we get $\overline{1}\,\overline{44}\,\overline{00}$. Since there are 3 bars, the square root will be of 3 digit.

```
    |  2
  2 | 5̄ 2̄9̄
    |– 4
----|-----
    | 129
```

**సోపానం 3** తర్వాతి అడ్డుగీత క్రింద సంఖ్యను (ఇచ్చట 29) , శేషానికి కుడి వైపున దించాలి. ఇప్పుడు కొత్త విభాజ్యము 129 అవుతుంది.

**సోపానం 4** భాగఫలాన్ని రెట్టింపు చేసి, కుడి వైపున ఖాళీగడిని చేర్చి వ్రాయండి.

```
    |  2
  2 | 5̄ 2̄9̄
    |– 4
----|-----
 4_ | 129
```

**సోపానం 5** ఖాళీ గడిలో వ్రాయడానికి వీలైన పెద్ద సంఖ్యను ఊహించండి. ఇది భాగఫలంలో కొత్త అంకె అవుతుంది. ఈ సంఖ్యతో ఏర్పడిన కొత్త విభాజకాన్ని , కొత్త భాగఫలాన్ని గుణిస్తే వచ్చు లబ్ధం, విభాజ్యానికి సమానంగా లేదా తక్కువగా ఉండాలి.

ఇచట $42 \times 2 = 84$.

$43 \times 3 = 129$ కావున 3ను కొత్త అంకెగా తీసుకుందాం. భాగించి, శేషాన్ని రాబట్టండి.

```
    |  23
  2 | 5̄ 2̄9̄
    |– 4
----|-----
 43 | 129
    |–129
----|-----
    |   0
```

**సోపానం 6** శేషము సున్నావచ్చినది. ఇచ్చిన సంఖ్యలో అంకెలేమీ మిగల లేదు. కావున,

$\sqrt{529} = 23$.

- ఇప్పుడు $\sqrt{4096}$ తీసుకొందాం.

**సోపానం 1** ఒకట్లస్థానం నుండి మొదలెట్టి, ప్రతి అంకెల జతమీద అడ్డుగీత (బార్) ఉంచండి. ($\overline{40}\,\overline{96}$).

```
    |  6
  6 | 4̄0̄ 9̄6̄
    |– 36
----|-----
    |  4
```

**సోపానం 2** మొదటి జత లేదా అంకెకు (ఎడమ నుండి కుడికి) సమానమైన లేదా తక్కువైన వర్గం గల గరిష్ఠ సంఖ్యను కనుగొనండి ($6^2 < 40 < 7^2$). ఈ సంఖ్యను విభాజకంలో మరియు భాగఫలంలో రాయండి. ఇక్కడ ఆసంఖ్య 6. వాటి లబ్ధాన్ని ($6 \times 6 = 36$ను) మొదటి జత విభాజ్యము (ఇచ్చట 40) క్రింద రాసి తీసివేయండి (ఇచ్చట 40 – 36 = 4) శేషాన్ని (ఇచ్చట 4) రాయండి.

```
    |  6
  6 | 4̄0̄ 9̄6̄
    |– 36
----|-----
    | 496
```

**సోపానం 3** శేషానికి కుడివైపున, తర్వాతి అడ్డుగీత క్రిందిసంఖ్యను (ఇచ్చట 96) దించాలి. కొత్త విభాజ్యం 496 .

```
    |  6
  6 | 4̄0̄ 9̄6̄
    |– 36
----|-----
12_ | 496
```

**సోపానం 4** భాగఫలాన్ని రెట్టింపు చేసి, కుడి వైపున ఖాళీగడి ఉంచి వ్రాయండి.

**సోపానం 5** ఖాళీగడిలో వ్రాయడానికి వీలైన పెద్దసంఖ్యను ఊహించండి. ఇది భాగఫలంలో క్రొత్త అంకె అవుతుంది. క్రొత్త అంకెతో, క్రొత్త విభాజకాన్ని గుణిస్తే వచ్చు లబ్ధం, విభాజ్యానికి సమానంగా లేదా తక్కువగా ఉండాలి. ఇచ్చట $124 \times 4 = 496$.

కావున భాగఫలంలో కొత్త అంకె 4. శేషాన్ని రాబట్టండి.

```
    |  64
  6 | 4̄0̄ 9̄6̄
    |– 36
----|-----
124 | 496
    |– 496
----|-----
    |    0
```

**సోపానం 6** శేషము సున్నా, అంకెలేవి మిగలలేదు. కావున, $\sqrt{4096} = 64$.

**సంఖ్యను అంచనా వేయడం**

పరిపూర్ణ వర్గం యొక్క వర్గమూలంలో గల అంకెల సంఖ్యను కనుక్కోవడానికి అడ్డుగీతలను ఉపయోగిస్తాం.

$$\sqrt{5\overline{29}} = 23 \quad \text{మరియు} \quad \sqrt{\overline{40}\,\overline{96}} = 64$$

529, 4096 రెండింటిలోనూ రెండేసి అడ్డు గీతలున్నాయి. కాబట్టి వాటి వర్గమూలంలో 2 అంకెలు ఉంటాయి. 14400కి వర్గమూలంలో ఉండే అంకెల సంఖ్యను చెప్పగలరా?

అడ్డు గీతలను ఉంచగా $\overline{1}\,\overline{44}\,\overline{00}$ అవుతుంది. 3 అడ్డు గీతలున్నాయి, కాబట్టి వర్గమూలంలో 3 అంకెలుంటాయి.

## TRY THESE

Without calculating square roots, find the number of digits in the square root of the following numbers.

(i) 25600 (ii) 100000000 (iii) 36864



**Example 9:** Find the square root of : (i) 729 (ii) 1296

**Solution:**

(i)

| | 27 |
|---|---|
| 2 | $\overline{7}\,\overline{29}$ |
| | – 4 |
| 47 | 329 |
| | 329 |
| | 0 |

Therefore $\sqrt{729} = 27$

(ii)

| | 36 |
|---|---|
| 3 | $\overline{12}\,\overline{96}$ |
| | – 9 |
| 66 | 396 |
| | 396 |
| | 0 |

Therefore $\sqrt{1296} = 36$

**Example 10:** Find the least number that must be subtracted from 5607 so as to get a perfect square. Also find the square root of the perfect square.

**Solution:** Let us try to find $\sqrt{5607}$ by long division method. We get the remainder 131. It shows that $74^2$ is less than 5607 by 131.

This means if we subtract the remainder from the number, we get a perfect square.

Therefore, the required perfect square is 5607 – 131 = 5476. And, $\sqrt{5476} = 74$.

| | 74 |
|---|---|
| 7 | $\overline{56}\,\overline{07}$ |
| | – 49 |
| 144 | 707 |
| | –576 |
| | 131 |

**Example 11:** Find the greatest 4-digit number which is a perfect square.

**Solution:** Greatest number of 4-digits = 9999. We find $\sqrt{9999}$ by long division method. The remainder is 198. This shows $99^2$ is less than 9999 by 198.

This means if we subtract the remainder from the number, we get a perfect square.

Therefore, the required perfect square is 9999 – 198 = 9801.

And, $\sqrt{9801} = 99$

| | 99 |
|---|---|
| 9 | $\overline{99}\,\overline{99}$ |
| | – 81 |
| 189 | 1899 |
| | – 1701 |
| | 198 |

**Example 12:** Find the least number that must be added to 1300 so as to get a perfect square. Also find the square root of the perfect square.

**Solution:** We find $\sqrt{1300}$ by long division method. The remainder is 4.

This shows that $36^2 < 1300$.

Next perfect square number is $37^2 = 1369$.

Hence, the number to be added is $37^2 – 1300 = 1369 – 1300 = 69$.

| | 36 |
|---|---|
| 3 | $\overline{13}\,\overline{00}$ |
| | – 9 |
| 66 | 400 |
| | – 396 |
| | 4 |

## 6.6 Square Roots of Decimals

Consider $\sqrt{17.64}$

**Step 1** To find the square root of a decimal number we put bars on the integral part (i.e., 17) of the number in the usual manner. And place bars on the decimal part

## ప్రయత్నించండి



వర్గమూలాలు గణన చేయకుండానే, క్రింది సంఖ్యల వర్గమూలంలో ఉండే అంకెల సంఖ్యను కనుక్కోండి.
(i) 25600 (ii) 100000000 (iii) 36864

**ఉదాహరణ 9:** వర్గమూలం కనుగొనండి. (i) 729 (ii) 1296

**సాధన:**

(i)

| | 27 |
|---|---|
| 2 | $\overline{7}\,\overline{29}$ |
| | – 4 |
| 47 | 329 |
| | 329 |
| | 0 |

కావున $\sqrt{729} = 27$

(ii)

| | 36 |
|---|---|
| 3 | $\overline{12}\,\overline{96}$ |
| | – 9 |
| 66 | 396 |
| | 396 |
| | 0 |

కావున $\sqrt{1296} = 36$

**ఉదాహరణ10:** పరిపూర్ణవర్గం అగుటకు 5607 నుండి తీసివేయవలసిన కనిష్ఠ సంఖ్యను కనుక్కోండి. పరిపూర్ణవర్గానికి వర్గమూలం కూడా కనుక్కోండి.

**సాధన:** $\sqrt{5607}$ ను భాగహార పద్ధతిలో కనుక్కోవడానికి ప్రయత్నిద్దాం. శేషము 131 వచ్చింది $74^2$ విలువ 5607 కన్నా 131 తక్కువ అని తెలుస్తుంది.
అంటే, ఆ సంఖ్య నుండి శేషాన్ని తీసేస్తే పరిపూర్ణ వర్గం వస్తుంది.
కావలసిన పరిపూర్ణ వర్గం 5607 – 131 = 5476 మరియు $\sqrt{5476} = 74$.

| | 74 |
|---|---|
| 7 | $\overline{56}\,\overline{07}$ |
| | – 49 |
| 144 | 707 |
| | –576 |
| | 131 |

**ఉదాహరణ 11:** పరిపూర్ణ వర్గం అయ్యే 4 – అంకెల గరిష్ఠ సంఖ్యను కనుక్కోండి

**సాధన:** 4–అంకెల గరిష్ఠ సంఖ్య = 9999. $\sqrt{9999}$ ను భాగహార పద్ధతిలో కనుగొందాం. శేషము 198 వచ్చింది. $99^2$ విలువ 9999కన్నా 198 తక్కువని తెలుస్తుంది.

అంటే, ఆ సంఖ్య నుండి శేషాన్ని తీసేస్తే పరిపూర్ణ వర్గం వస్తుంది.

కావలసిన పరిపూర్ణ వర్గం 9999 – 198 = 9801.

$\sqrt{9801} = 99$

| | 99 |
|---|---|
| 9 | $\overline{99}\,\overline{99}$ |
| | – 81 |
| 189 | 1899 |
| | – 1701 |
| | 198 |

**ఉదాహరణ 12:** పరిపూర్ణ వర్గం అవ్వడానికి 1300కి కలపవలసిన కనిష్ఠ సంఖ్యను కనుక్కోండి. ఆ పరిపూర్ణ వర్గ సంఖ్య యొక్క వర్గమూలాన్ని కూడా కనుక్కోండి.

**సాధన:** $\sqrt{1300}$ ను భాగహార పద్ధతిలో కనుగొందాం. శేషము 4 వచ్చింది.
$36^2 < 1300$ అని తెలుస్తుంది. తర్వాత పరిపూర్ణ వర్గం $37^2 = 1369$.
కావున, కూడవలసిన సంఖ్య $37^2 – 1300 = 1369 – 1300 = 69$.

| | 36 |
|---|---|
| 3 | $\overline{13}\,\overline{00}$ |
| | – 9 |
| 66 | 400 |
| | – 396 |
| | 4 |

## 6.6 దశాంశ సంఖ్యల వర్గమూలాలు

$\sqrt{17.64}$ ను తీసుకోండి.

**సోపానం 1** దశాంశ సంఖ్య వర్గమూలం కనుగొనడానికి, పూర్ణాంక భాగానికి (అనగా 17నకు) సాధారణ పద్ధతిలో వలె అడ్డుగీతనుంచాలి. దశాంశ భాగానికి (అనగా 64నకు) మొదటి దశాంశ

$$\begin{array}{r|l} & \;4 \\ \hline 4 & \overline{17}.\overline{64} \\ & -16 \\ \hline & \;\;1 \end{array}$$

(i.e., 64) on every pair of digits beginning with the first decimal place. Proceed as usual.

We get $\overline{17}.\overline{64}$.

**Step 2** Now proceed in a similar manner. The left most bar is on 17 and $4^2 < 17 < 5^2$. Take this number as the divisor and the number under the left-most bar as the dividend, i.e., 17. Divide and get the remainder.

$$\begin{array}{r|l} & \;4 \\ \hline 4 & \overline{17}.\overline{64} \\ & -16 \\ \hline 8_ & \;1\,64 \end{array}$$

**Step 3** The remainder is 1. Write the number under the next bar (i.e., 64) to the right of this remainder, to get 164.

$$\begin{array}{r|l} & \;4. \\ \hline 4 & 17.64 \\ & -16 \\ \hline 82 & \;164 \end{array}$$

**Step 4** Double the quotuient and enter it with a blank on its right.

Since 64 is the decimal part so put a decimal point in the quotient.

**Step 5** We know 82 × 2 = 164, therefore, the new digit is 2. Divide and get the remainder.

$$\begin{array}{r|l} & 4.2 \\ \hline 4 & 17.64 \\ & -16 \\ \hline 82 & 164 \\ & -164 \\ \hline & 0 \end{array}$$

**Step 6** Since the remainder is 0 and no bar left, therefore $\sqrt{17.64} = 4.2$.

**Example 13:** Find the square root of 12.25.

**Solution:**

$$\begin{array}{r|l} & 3.5 \\ \hline 3 & \overline{12}.\overline{25} \\ & -9 \\ \hline 65 & 325 \\ & 325 \\ \hline & 0 \end{array}$$

Therefore, $\sqrt{12.25} = 3.5$

**Which way to move**

Consider a number 176.341. Put bars on both integral part and decimal part. In what way is putting bars on decimal part different from integral part? Notice for 176 we start from the unit's place close to the decimal and move towards left. The first bar is over 76 and the second bar over 1. For .341, we start from the decimal and move towards right. First bar is over 34 and for the second bar we put 0 after 1 and make $.\overline{34}\overline{10}$.

**Example 14:** Area of a square plot is 2304 $m^2$. Find the side of the square plot.

**Solution:** Area of square plot = 2304 $m^2$

Therefore, side of the square plot = $\sqrt{2304}$ m

We find that, $\sqrt{2304} = 48$

$$\begin{array}{r|l} & 48 \\ \hline 4 & \overline{23}\overline{04} \\ & -16 \\ \hline 88 & 704 \\ & 704 \\ \hline & 0 \end{array}$$

Thus, the side of the square plot is 48 m.

**Example 15:** There are 2401 students in a school. P.T. teacher wants them to stand in rows and columns such that the number of rows is equal to the number of columns. Find the number of rows.

| | 4 |
|---|---|
| 4 | $\overline{17}.\overline{64}$ |
| | – 16 |
| | 1 |

స్థానం నుండి మొదలయ్యే ప్రతి అంకెల జత మీద అడ్డుగీత ఉంచండి. సాధారణ పద్ధతిలోవలె కొనసాగించండి. $\overline{17}.\overline{64}$ వస్తుంది.

**సోపానం 2** మరలా అదే విధంగా ప్రయత్నించండి. ఎడమ వైపున గల గీత క్రింద 17 కలదు మరియు $4^2 < 17 < 5^2$. ఈ సంఖ్యను (ఇచ్చుట 4) విభాజకంగాను, గీత క్రింది సంఖ్యను (ఇచ్చుట 17) విభాజ్యంగాను తీసుకొని భాగించి, శేషమును రాబట్టండి.

| | 4 |
|---|---|
| 4 | $\overline{17}.\overline{64}$ |
| | – 16 |
| 8_ | 1 64 |

**సోపానం 3** శేషము 1 వస్తుంది. శేషానికి కుడి వైపున, తర్వాత అడ్డుగీత క్రిందనున్న సంఖ్యను (ఇచ్చుట 64) వ్రాయండి. 164 వస్తుంది.

| | 4. |
|---|---|
| 4 | 17.64 |
| | – 16 |
| 82 | 164 |

**సోపానం 4** భాగఫలాన్ని రెట్టింపు చేసి, కుడివైపున ఖాళీ గడిని ఉంచి, వ్రాయండి. 64 దశాంశ భాగం కావున భాగఫలంలో దశాంశాన్ని ఉంచండి. (అనగా 4.)

**సోపానం 5** $82 \times 2 = 164$, అని మనకు తెలుసు. కావున క్రొత్త అంకె 2 అవుతుంది. భాగించి, శేషాన్ని రాబట్టండి.

**సోపానం 6** శేషము సున్న. అంకెలేవీ మిగలలేదు. కావున $\sqrt{17.64} = 4.2$

| | 4.2 |
|---|---|
| 4 | 17.64 |
| | –16 |
| 82 | 164 |
| | – 164 |
| | 0 |

**ఉదాహరణ 13:** 12.25 యొక్క వర్గమూలం కనుక్కోండి.

**సాధన:**

| | 3.5 |
|---|---|
| 3 | $\overline{12}.\overline{25}$ |
| | – 9 |
| 65 | 325 |
| | 325 |
| | 0 |

కావున $\sqrt{12.25} = 3.5$

**అడ్డుగీత గీయు విధానం (ఎటు వైపు కదలాలి)**

176.341ను తీసుకుందాం. పూర్ణాంకభాగం, దశాంశభాగం రెండింటిపై అడ్డుగీతలు ఉంచండి. దశాంశ భాగంపై అడ్డుగీతనుంచుట, పూర్ణాంక భాగంపై అడ్డుగీతనుంచుట కంటే ఏ విధంగా భిన్నమైనది? 176ను గమనించండి. దశాంశ బిందువుకు దగ్గరగా ఉన్న ఒకట్ల స్థానం నుండి ప్రారంభించి ఎడమ వైపు కదులుతాం. మొదటి అడ్డుగీత 76 మీద, రెండవది 1 మీద ఉంచుతాం. .341కు దశాంశం నుండి ప్రారంభించి, కుడివైపుకు కదులుతాం. మొదటి అడ్డుగీత 34 మీద, 1 తరువాత '0' ఉంచి, ఆ జతపై రెండవ అడ్డుగీత ఉంచుతాం. అపుడు $.\overline{34}\overline{10}$ అవుతుంది.

**ఉదాహరణ 14:** చతుస్రాకార స్థలం వైశాల్యం 2304చ.మీ. అయితే చతురస్ర భుజం కొలతను కనుగొనండి.

**సాధన:** చతురస్రాకార స్థలం వైశాల్యం = 2304 చ.మీ.

కావున, చతురస్ర భుజం పొడవు = $\sqrt{2304}$ మీ.

| | 48 |
|---|---|
| 4 | $\overline{23}\overline{04}$ |
| | –16 |
| 88 | 704 |
| | 704 |
| | 0 |

$\sqrt{2304}$ = 48 అని కనుగొన్నాం.

కాబట్టి, చతురస్ర భుజం పొడవు 48 మీ.

**ఉదాహరణ 15:** ఒక పాఠశాలలో 2401 మంది విద్యార్థులున్నారు. వారిని అడ్డు వరుసల సంఖ్య, నిలువు వరుసల సంఖ్య సమానంగా ఉండేలా వరుసలలో నిలబెట్టాలని వ్యాయామ ఉపాధ్యాయులు అనుకున్నారు. అయినచో, అడ్డువరుసల సంఖ్య కనుక్కోండి .

**Solution:** Let the number of rows be $x$

So, the number of columns = $x$

Therefore, number of students = $x \times x = x^2$

Thus, $x^2 = 2401$ gives $x = \sqrt{2401} = 49$

The number of rows = 49.

$$\begin{array}{r|l} & \;\;49 \\ \hline 4 & \overline{24}\,\overline{01} \\ & -16 \\ \hline 89 & \;\;801 \\ & \;\;801 \\ \hline & \quad 0 \end{array}$$

## 6.7 Estimating Square Root

Consider the following situations:

1. Deveshi has a square piece of cloth of area 125 cm$^2$. She wants to know whether she can make a handkerchief of side 15 cm. If that is not possible she wants to know what is the maximum length of the side of a handkerchief that can be made from this piece.
2. Meena and Shobha played a game. One told a number and other gave its square root. Meena started first. She said 25 and Shobha answered quickly as 5. Then Shobha said 81 and Meena answered 9. It went on, till at one point Meena gave the number 250. And Shobha could not answer. Then Meena asked Shobha if she could atleast tell a number whose square is closer to 250.

In all such cases we need to *estimate* the square root.

We know that $100 < 250 < 400$ and $\sqrt{100} = 10$ and $\sqrt{400} = 20$.

So $\quad 10 < \sqrt{250} < 20$

But still we are not very close to the square number.

We know that $15^2 = 225$ and $16^2 = 256$

Therefore, $\quad 15 < \sqrt{250} < 16$ and 256 is much closer to 250 than 225.

So, $\quad \sqrt{250}$ is approximately 16.

### TRY THESE

Estimate the value of the following to the nearest whole number.

(i) $\sqrt{80}$ (ii) $\sqrt{1000}$ (iii) $\sqrt{350}$ (iv) $\sqrt{500}$



## EXERCISE 6.4

**1.** Find the square root of each of the following numbers by Division method.

(i) 2304 (ii) 4489 (iii) 3481 (iv) 529

(v) 3249 (vi) 1369 (vii) 5776 (viii) 7921

(ix) 576 (x) 1024 (xi) 3136 (xii) 900

**2.** Find the number of digits in the square root of each of the following numbers (without any calculation).

(i) 64 (ii) 144 (iii) 4489 (iv) 27225

(v) 390625

**సాధన:** అడ్డు వరుసల సంఖ్యను $x$ అనుకొనుము
కావున, నిలువ వరుసల సంఖ్య $= x$ అవుతుంది.
అందువలన, విద్యార్థుల సంఖ్య $= x \times x = x^2$
కనుక, $x^2 = 2401$, $x = \sqrt{2401} = 49$
అడ్డువరుసల సంఖ్య $= 49$.

| | 49 |
|---|---|
| 4 | $\overline{24}\,\overline{01}$ |
| | –16 |
| 89 | 801 |
| | 801 |
| | 0 |

## 6.7 వర్గమూలాలను అంచనా వేయటం

క్రింది సందర్భాలను పరిశీలించండి.

1. దేవేషి వద్ద 125 చ.సెం.మీ.ల వైశాల్యం గల చతురస్రాకారపు వస్త్రం కలదు. దాని నుండి ఆమె 15 సెం.మీ. భుజంగా గల చేతిరుమాలును తయారుచేయగలనా అని అనుకున్నది. అది సాధ్యం కాకపోతే, ఆ వస్త్రంతో తయారుచేసే చేతిరుమాలు అంచు గరిష్ఠ పొడవు ఎంతవుతుందో తెలుసుకోవాలనుకున్నది.
2. మీనా మరియు శోభ ఒక ఆట ఆడారు. ఒకరు ఒక సంఖ్యను చెబితే మరొకరు దాని వర్గమూలం చెబుతున్నారు. మొదట మీనా ప్రారంభించినది. ఆమె 25 చెపితే, శోభ వెంటనే 5 అని జవాబిచ్చింది. అపుడు శోభ 81 చెప్పింది. మీనా 9 అని జవాబిచ్చింది. మీనా 250 అను సంఖ్య యొక్క వర్గమూలం అడిగింది. శోభ జవాబివ్వలేకపోయింది. అప్పుడు 250 కి దగ్గరలో వర్గాన్ని కలిగిన సంఖ్యనైనా చెప్పమని మీనా, శోభను అడిగింది.

ఇలాంటి సందర్భాలన్నింటిలోను, వర్గమూలాన్ని *అంచనా* వేయవలసిన అవసరం ఉంది.

$100 < 250 < 400$ మరియు $\sqrt{100} = 10$ మరియు $\sqrt{400} = 20$ అని మనకు తెలుసు.

కావున, $10 < \sqrt{250} < 20$

కానీ, ఇంకా వర్గసంఖ్యకు చాలా దగ్గరగా లేము
$15^2 = 225$ మరియు $16^2 = 256$ అని మనకు తెలుసు.

కావున, $15 < \sqrt{250} < 16$ మరియు 250 విలువ 225 కంటే 256కి దగ్గరగా ఉంది.

కావున, $\sqrt{250}$ విలువ సుమారుగా 16.

### ప్రయత్నించండి

కింది వాని విలువలను సమీప పూర్ణాంకానికి అంచనావేయండి.

(i) $\sqrt{80}$ (ii) $\sqrt{1000}$ (iii) $\sqrt{350}$ (iv) $\sqrt{500}$



### అభ్యాసం 6.4

**1.** భాగహార పద్ధతిలో క్రింది సంఖ్యల వర్గమూలం కనుగొనండి.

(i) 2304 (ii) 4489 (iii) 3481 (iv) 529
(v) 3249 (vi) 1369 (vii) 5776 (viii) 7921
(ix) 576 (x) 1024 (xi) 3136 (xii) 900

**2.** క్రింది సంఖ్యల వర్గమూలంలోని అంకెల సంఖ్యను కనుగొనండి (ఏ విధమైన గణన చేయకుండానే).

(i) 64 (ii) 144 (iii) 4489 (iv) 27225
(v) 390625



3. Find the square root of the following decimal numbers.
   (i) 2.56 (ii) 7.29 (iii) 51.84 (iv) 42.25
   (v) 31.36
4. Find the least number which must be subtracted from each of the following numbers so as to get a perfect square. Also find the square root of the perfect square so obtained.
   (i) 402 (ii) 1989 (iii) 3250 (iv) 825
   (v) 4000
5. Find the least number which must be added to each of the following numbers so as to get a perfect square. Also find the square root of the perfect square so obtained.
   (i) 525 (ii) 1750 (iii) 252 (iv) 1825
   (v) 6412
6. Find the length of the side of a square whose area is 441 $m^2$.
7. In a right triangle ABC, $\angle B = 90°$.
   (a) If AB = 6 cm, BC = 8 cm, find AC (b) If AC = 13 cm, BC = 5 cm, find AB
8. A gardener has 1000 plants. He wants to plant these in such a way that the number of rows and the number of columns remain same. Find the minimum number of plants he needs more for this.
9. There are 500 children in a school. For a P.T. drill they have to stand in such a manner that the number of rows is equal to number of columns. How many children would be left out in this arrangement.

## WHAT HAVE WE DISCUSSED?

1. If a natural number $m$ can be expressed as $n^2$, where $n$ is also a natural number, then $m$ is a **square number**.
2. All square numbers end with 0, 1, 4, 5, 6 or 9 at units place.
3. Square numbers can only have even number of zeros at the end.
4. **Square root** is the inverse operation of square.
5. There are two integral square roots of a perfect square number.

   Positive square root of a number is denoted by the symbol $\sqrt{\ }$.

   For example, $3^2 = 9$ gives $\sqrt{9} = 3$



3. క్రింది దశాంశ సంఖ్యలకు వర్గమూలం కనుగొనండి.
   (i) 2.56 (ii) 7.29 (iii) 51.84 (iv) 42.25
   (v) 31.36
4. క్రింది సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు కావడానికి తీసివేయవలసిన కనిష్ఠ సంఖ్యను కనుక్కోండి. వచ్చిన పరిపూర్ణవర్గానికి, వర్గమూలం కూడా కనుగొనండి.
   (i) 402 (ii) 1989 (iii) 3250 (iv) 825
   (v) 4000
5. క్రింది సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు కావడానికి కూడవలసిన కనిష్ఠ సంఖ్యను కనుగొనండి. ఫలిత పరిపూర్ణ వర్గానికి, వర్గమూలం కూడా కనుగొనండి.
   (i) 525 (ii) 1750 (iii) 252 (iv) 1825
   (v) 6412
6. ఒక చతురస్ర వైశాల్యం 441 చ.మీ. అయిన భుజం పొడవు కనుగొనండి.
7. ABC లంబకోణ త్రిభుజంలో $\angle B = 90°$.
   (a) AB = 6 సెం.మీ., BC = 8 సెం.మీ అయిన AC ని కనుగొనండి.
   (b) AC = 13 సెం.మీ., BC = 5 సెం.మీ., అయిన AB ని కనుగొనండి.
8. ఒక తోటమాలి దగ్గర 1000 మొక్కలున్నాయి. అతడు, వాటిని అడ్డ వరుసలు, నిలువు వరుసలు సమానంగా ఉండేలా నాటాలనుకొన్నాడు. ఇంకా అదనంగా అతనికి కావలసిన మొక్కల కనిష్ఠ సంఖ్య కనుగొనండి.
9. ఒక పాఠశాలలో 500 మంది పిల్లలున్నారు. వారు వ్యాయామం చేయడానికి అడ్డువరుసలు, నిలువు వరుసలలో సమానంగా ఉండేలా వ్యాయామ ఉపాధ్యాయులు నిలబెట్టాల్సి ఉంటుంది. ఈ అమరికలో ఇంకా ఎంత మంది పిల్లలు మిగులుతారు.

## మనం ఏమి చర్చించుకున్నాం?

1. ఒక సహజసంఖ్య m ను, మరొక సహజసంఖ్య n యొక్క వర్గము $n^2$ గా వ్యక్తపరచగలిగితే, అపుడు m ఒక **వర్గ సంఖ్య** అవుతుంది.
2. అన్ని వర్గసంఖ్యలు, ఒకట్ల స్థానంలో 0, 1, 4, 5, 6 లేదా 9 తో అంతమవుతాయి.
3. వర్గ సంఖ్యల చివరలో సున్నాలు సరిసంఖ్యలో మాత్రమే ఉంటాయి.
4. **వర్గమూలం** అనునది వర్గమునకు విలోమ ప్రక్రియ.
5. ఒక పరిపూర్ణ వర్గసంఖ్యకు రెండు వర్గ మూలాలుంటాయి.

   ఒక సంఖ్య యొక్క ధనాత్మక వర్గమూలాన్ని $\sqrt{\ }$ గుర్తుతో సూచిస్తారు.

   ఉదాహరణకు, $3^2 = 9$ అయిన $\sqrt{9} = 3$ అవుతుంది.

CHAPTER
7

# Cubes and Cube Roots

0852CH07

## 7.1 Introduction

This is a story about one of India's great mathematical geniuses, S. Ramanujan. Once another famous mathematician Prof. G.H. Hardy came to visit him in a taxi whose number was 1729. While talking to Ramanujan, Hardy described this number "a dull number". Ramanujan quickly pointed out that 1729 was indeed interesting. He said it is the smallest number that can be expressed as a sum of two cubes in two different ways:

$$1729 = 1728 + 1 = 12^3 + 1^3$$

$$1729 = 1000 + 729 = 10^3 + 9^3$$

1729 has since been known as the Hardy – Ramanujan Number, even though this feature of 1729 was known more than 300 years before Ramanujan.

**Hardy – Ramanujan Number**

1729 is the smallest Hardy–Ramanujan Number. There are an infinitely many such numbers. Few are 4104 (2, 16; 9, 15), 13832 (18, 20; 2, 24), Check it with the numbers given in the brackets.

How did Ramanujan know this? Well, he loved numbers. All through his life, he experimented with numbers. He probably found numbers that were expressed as the sum of two squares and sum of two cubes also.

There are many other interesting patterns of cubes. Let us learn about cubes, cube roots and many other interesting facts related to them.

## 7.2 Cubes

Figures which have 3-dimensions are known as solid figures.

You know that the word 'cube' is used in geometry. A cube is a solid figure which has all its sides equal. How many cubes of side 1 cm will make a cube of side 2 cm?

How many cubes of side 1 cm will make a cube of side 3 cm?

Consider the numbers 1, 8, 27, ...



These are called **perfect cubes or cube numbers**. Can you say why they are named so? Each of them is obtained when a number is multiplied by taking it three times.

# ఘనములు ఘనమూలాలు

అధ్యాయం **7**

Z7U7P2

## 7.1 పరిచయం

భారతీయ గొప్ప గణిత మేధావులలో ఒకరైన శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి గురించిన ఒక కథ ఇది. ఒకసారి మరొక ప్రముఖ గణిత శాస్త్రవేత్త ప్రొ॥జి.హెచ్. హార్డీ గారు వీరిని చూడటానికి 1729 నెంబరు గల ఒక టాక్సీలో వచ్చారు. ఆయన రామానుజన్ గారితో మాట్లాడుతూ నేను వచ్చిన టాక్సీ నెంబరు 1729, ఇది ఒక "నిస్తేజమైన సంఖ్య" అని అన్నారు. రామానుజన్ గారు వెంటనే స్పందిస్తూ 1729 ఒక ఆసక్తికరమైన సంఖ్య మరియు అది రెండు విభిన్న సంఖ్యల ఘనముల మొత్తంగా రెండు విధములుగా రాయగల కనిష్ఠ సంఖ్య అని చెప్పారు.

$$1729 = 1728 + 1 = 12^3 + 1^3$$

$$1729 = 1000 + 729 = 10^3 + 9^3$$

అప్పటి నుంచి 1729ని హార్డీ రామానుజన్ సంఖ్య అని పిలుస్తారు. రామానుజన్‌కు 300 సం॥ల పూర్వమే 1729 సంఖ్య యొక్క విశిష్టత గురించి పూర్వీకులకు తెలుసు.

> **హార్డీ - రామానుజన్ సంఖ్య**
>
> 1729 హార్డీ-రామానుజన్ కనిష్ఠ సంఖ్య. ఈ విధమైన సంఖ్యలు అపరిమితం. వాటిలో కొన్ని 4104 (2,16; 9,15) 13832 (18, 20; 2, 24) వీటిని బ్రాకెట్లలో ఇచ్చిన సంఖ్యలతో పరీక్షించండి.

రామానుజన్ దీని గురించి ఎలా తెలుసుకున్నారు? తను సంఖ్యలను ప్రేమించేవాడు. అతని జీవితాంతం సంఖ్యలతో ప్రయోగాలు చేశారు. సంఖ్యలను రెండు వర్గముల మొత్తంగా మరియు రెండు ఘనముల మొత్తంగా రాయవచ్చని కనుగొన్నాడు.

ఇంకా చాలా ఆసక్తికరమైన ఘనముల అమరికలు ఉన్నాయి. ఇప్పుడు మనం ఘనములు, ఘనమూలముల మరియు వాటి గురించి అనేక ఇతర ఆసక్తికరమైన విషయాలను నేర్చు

త్రిమితీయ కొలతలు గల వస్తువులను ఘనాకార వస్తువులు అంటారు

## 7.2 ఘనములు

'ఘనము' అను పదమును రేఖాగణితములో ఉపయోగించామని మనకు తెలుసు. ఘనము అనగా అంచులు అన్నీ సమానముగా గల ఘనాకృతి.



2 సెం.మీ అంచుగా గల ఘనమును తయారు చేయడానికి 1 సెం.మీ అంచు గల ఘనములు ఎన్ని కావాలి?



3 సెం.మీ అంచు గల ఘనము తయారు చేయడానికి 1 సెం.మీ అంచు గల ఘనములు ఎన్ని కావాలి?



1, 8, 27....... సంఖ్యలను తీసుకుందాం.

వీటిని **పరిపూర్ణ ఘనములు** లేదా **ఘన సంఖ్యలు** అంటాం. వాటికి ఈ పేరు ఎలా వచ్చిందో మీరు చెప్పగలరా? ఒక సంఖ్యను అదే సంఖ్యచే మూడుసార్లు గుణించగా పై సంఖ్యలు వస్తాయి.

We note that $1 = 1 \times 1 \times 1 = 1^3$; $8 = 2 \times 2 \times 2 = 2^3$; $27 = 3 \times 3 \times 3 = 3^3$.
Since $5^3 = 5 \times 5 \times 5 = 125$, therefore 125 is a cube number.

Is 9 a cube number? No, as $9 = 3 \times 3$ and there is no natural number which multiplied by taking three times gives 9. We can see also that $2 \times 2 \times 2 = 8$ and $3 \times 3 \times 3 = 27$. This shows that 9 is not a perfect cube.

The following are the cubes of numbers from 1 to 10.

**Table 1**

| Number | Cube |
|---|---|
| 1 | $1^3 = 1$ |
| 2 | $2^3 = 8$ |
| 3 | $3^3 = 27$ |
| 4 | $4^3 = 64$ |
| 5 | $5^3 =$ _____ |
| 6 | $6^3 =$ _____ |
| 7 | $7^3 =$ _____ |
| 8 | $8^3 =$ _____ |
| 9 | $9^3 =$ _____ |
| 10 | $10^3 =$ _____ |

The numbers 729, 1000, 1728 are also perfect cubes.

Complete it.

There are only ten perfect cubes from 1 to 1000. (Check this). How many perfect cubes are there from 1 to 100?

Observe the cubes of even numbers. Are they all even? What can you say about the cubes of odd numbers?

Following are the cubes of the numbers from 11 to 20.

**Table 2**

| Number | Cube |
|---|---|
| 11 | 1331 |
| 12 | 1728 |
| 13 | 2197 |
| 14 | 2744 |
| 15 | 3375 |
| 16 | 4096 |
| 17 | 4913 |
| 18 | 5832 |
| 19 | 6859 |
| 20 | 8000 |

We are even, so are our cubes

We are odd so are our cubes

$1 = 1 \times 1 \times 1 = 1^3$; $8 = 2 \times 2 \times 2 = 2^3$; $27 = 3 \times 3 \times 3 = 3^3$అని మనకు తెలుసు. అలానే $5^3 = 5 \times 5 \times 5 = 125$, కావున 125 ఒక ఘన సంఖ్య.

9 ఒక ఘన సంఖ్యా? కాదు. ఎందుకనగా $9 = 3 \times 3$ మరియు ఒక సంఖ్యను దానితోనే మూడు సార్లు గుణించగా లబ్ధం '9' వచ్చేలా ఎటువంటి సహజ సంఖ్య లేదు.
ఇంకా $2\times2\times2=8$ మరియు $3\times3\times3=27$. కనుక 9 పరిపూర్ణ ఘనము కాదు.
1 నుండి 10 వరకు ఘనములు ఈ దిగువ ఉన్నాయి.

**పట్టిక – 1**

| సంఖ్య | ఘనము |
|---|---|
| 1 | $1^3 = 1$ |
| 2 | $2^3 = 8$ |
| 3 | $3^3 = 27$ |
| 4 | $4^3 = 64$ |
| 5 | $5^3 =$ _____ |
| 6 | $6^3 =$ _____ |
| 7 | $7^3 =$ _____ |
| 8 | $8^3 =$ _____ |
| 9 | $9^3 =$ _____ |
| 10 | $10^3 =$ _____ |

729, 1000, 1728 సంఖ్యలు కూడా పరిపూర్ణ ఘనములు

పూర్తి చేయండి

1 నుండి 1000 వరకు కేవలం 10 పరి పూర్ణ ఘనములు ఉన్నాయి (సరిచూడండి). 1 నుండి 100 వరకు ఎన్ని పరి పూర్ణ ఘనములుంటాయి?

సరి సంఖ్యల ఘనములను పరిశీలించండి. అవి అన్నియు కూడా సరి సంఖ్యలేనా? బేసి సంఖ్యల ఘనములను గురించి మీరు ఏమి చెప్పగలరు?
క్రింది పట్టికలో 11 నుండి 20 వరకు గల సంఖ్యల ఘనములున్నాయి.

**పట్టిక – 2**

| సంఖ్య | ఘనము |
|---|---|
| 11 | 1331 |
| 12 | 1728 |
| 13 | 2197 |
| 14 | 2744 |
| 15 | 3375 |
| 16 | 4096 |
| 17 | 4913 |
| 18 | 5832 |
| 19 | 6859 |
| 20 | 8000 |

మేము సరి సంఖ్యలం మా ఘనములు కూడ మాలాగనే సరిసంఖ్యలు

మేము బేసి సంఖ్యలం మా ఘనములు కూడా మాలాగనే బేసిసంఖ్యలు

Consider a few numbers having 1 as the one's digit (or unit's). Find the cube of each of them. What can you say about the one's digit of the cube of a number having 1 as the one's digit?

Similarly, explore the one's digit of cubes of numbers ending in 2, 3, 4, ... , etc.

### TRY THESE



Find the one's digit of the cube of each of the following numbers.

(i) 3331 (ii) 8888 (iii) 149 (iv) 1005

(v) 1024 (vi) 77 (vii) 5022 (viii) 53

## 7.2.1 Some interesting patterns

**1. Adding consecutive odd numbers**

Observe the following pattern of sums of odd numbers.

$$1 = 1 = 1^3$$
$$3 + 5 = 8 = 2^3$$
$$7 + 9 + 11 = 27 = 3^3$$
$$13 + 15 + 17 + 19 = 64 = 4^3$$
$$21 + 23 + 25 + 27 + 29 = 125 = 5^3$$

Is it not interesting? How many consecutive odd numbers will be needed to obtain the sum as $10^3$?

### TRY THESE



Express the following numbers as the sum of odd numbers using the above pattern?

(a) $6^3$ (b) $8^3$ (c) $7^3$

Consider the following pattern.

$$2^3 - 1^3 = 1 + 2 \times 1 \times 3$$
$$3^3 - 2^3 = 1 + 3 \times 2 \times 3$$
$$4^3 - 3^3 = 1 + 4 \times 3 \times 3$$

Using the above pattern, find the value of the following.

(i) $7^3 - 6^3$ (ii) $12^3 - 11^3$ (iii) $20^3 - 19^3$ (iv) $51^3 - 50^3$

**2. Cubes and their prime factors**

Consider the following prime factorisation of the numbers and their cubes.

| Prime factorisation of a number | Prime factorisation of its cube |
|---|---|
| $4 = 2 \times 2$ | $4^3 = 64 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 = 2^3 \times 2^3$ |
| $6 = 2 \times 3$ | $6^3 = 216 = 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3 = 2^3 \times 3^3$ |
| $15 = 3 \times 5$ | $15^3 = 3375 = 3 \times 3 \times 3 \times 5 \times 5 \times 5 = 3^3 \times 5^3$ |
| $12 = 2 \times 2 \times 3$ | $12^3 = 1728 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3 = 2^3 \times 2^3 \times 3^3$ |

each prime factor appears three times in its cubes

ఒకట్ల స్థానములో 1 కలిగి ఉన్న సంఖ్యలను పరిశీలించండి. వాటి ఘనములను కనుగొనండి. ఒకట్ల స్థానములో '1' కలిగి ఉన్న సంఖ్యల ఘనములలో గల ఒకట్ల స్థానము గురించి మీరు ఏమి చెప్పగలరు?

అదే విధంగా, ఒకట్ల స్థానములో 2,3,4..... మొదలగు వాటిని కలిగియున్న సంఖ్యల ఘనములలో గల ఒకట్ల స్థానము గురించి అన్వేషించండి.

### ప్రయత్నించండి



ఈ క్రింది ప్రతి సంఖ్య యొక్క ఘనములోని ఒకట్ల స్థానంలో ఉండు అంకెను కనుగొనండి.

| | | | |
|---|---|---|---|
| (i) 3331 | (ii) 8888 | (iii) 149 | (iv) 1005 |
| (v) 1024 | (vi) 77 | (vii) 5022 | (viii) 53 |

## 7.2.1 కొన్ని ఆసక్తికరమైన అమరికలు

**1. వరుస బేసి సంఖ్యలను సంకలనం చేయడం**

క్రింది వరుస బేసి సంఖ్యల మొత్తముల అమరికను గమనించండి.

$$1 = 1 = 1^3$$
$$3 + 5 = 8 = 2^3$$
$$7 + 9 + 11 = 27 = 3^3$$
$$13 + 15 + 17 + 19 = 64 = 4^3$$
$$21 + 23 + 25 + 27 + 29 = 125 = 5^3$$

ఇది ఆసక్తికరంగా లేదా? ఎన్ని వరుస బేసి సంఖ్యల మొత్తం $10^3$ అవుతుంది?

### ప్రయత్నించండి



పైన అమరికను ఉపయోగించి, క్రింది సంఖ్యలను బేసి సంఖ్యల మొత్తంగా వ్రాయుము.

(a) $6^3$ (b) $8^3$ (c) $7^3$

క్రింది అమరికను గమనించండి.

$$2^3 - 1^3 = 1 + 2 \times 1 \times 3$$
$$3^3 - 2^3 = 1 + 3 \times 2 \times 3$$
$$4^3 - 3^3 = 1 + 4 \times 3 \times 3$$

పై అమరికను ఉపయోగించి, క్రింది వాటి విలువలు కనుగొనండి.

(i) $7^3 - 6^3$ (ii) $12^3 - 11^3$ (iii) $20^3 - 19^3$ (iv) $51^3 - 50^3$

**2. ఘనములు మరియు వాటి ప్రధాన కారణాంకాలు**

క్రింది సంఖ్యల మరియు వాటి ఘనముల ప్రధాన కారణాంకాల లబ్ధంను గమనించండి.

| సంఖ్యల ప్రధాన కారణాంకాల లబ్ధం | వాటి ఘనముల ప్రధాన కారణాంకాల లబ్ధం |
|---|---|
| $4 = 2 \times 2$ | $4^3 = 64 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 = 2^3 \times 2^3$ |
| $6 = 2 \times 3$ | $6^3 = 216 = 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3 = 2^3 \times 3^3$ |
| $15 = 3 \times 5$ | $15^3 = 3375 = 3 \times 3 \times 3 \times 5 \times 5 \times 5 = 3^3 \times 5^3$ |
| $12 = 2 \times 2 \times 3$ | $12^3 = 1728 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3 = 2^3 \times 2^3 \times 3^3$ |

ప్రతి ప్రధాన కారణాంకం దాని ఘనములో 3 సార్లు వచ్చింది.

| | |
|---|---|
| 2 | 216 |
| 2 | 108 |
| 2 | 54 |
| 3 | 27 |
| 3 | 9 |
| 3 | 3 |
| | 1 |

Observe that each prime factor of a number appears three times in the prime factorisation of its cube.

Do you remember that $a^m \times b^m = (a \times b)^m$

In the prime factorisation of any number, if each factor appears three times, then, is the number a perfect cube? Think about it. Is 216 a perfect cube?

By prime factorisation, $216 = 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3$

Each factor appears 3 times. $216 = 2^3 \times 3^3 = (2 \times 3)^3$

$= 6^3$ which is a perfect cube!

Is 729 a perfect cube? $729 = \underline{3 \times 3 \times 3} \times \underline{3 \times 3 \times 3}$

factors can be grouped in triples

Yes, 729 is a perfect cube.

Now let us check for 500.

Prime factorisation of 500 is $2 \times 2 \times \underline{5 \times 5 \times 5}$.

So, 500 is not a perfect cube.

There are three 5's in the product but only two 2's.

**Example 1:** Is 243 a perfect cube?

**Solution:** $243 = \underline{3 \times 3 \times 3} \times 3 \times 3$

In the above factorisation $3 \times 3$ remains after grouping the 3's in triplets. Therefore, 243 is not a perfect cube.



**TRY THESE**

Which of the following are perfect cubes?

1. 400
2. 3375
3. 8000
4. 15625
5. 9000
6. 6859
7. 2025
8. 10648

### 7.2.2 Smallest multiple that is a perfect cube

Raj made a cuboid of plasticine. Length, breadth and height of the cuboid are 15 cm, 30 cm, 15 cm respectively.

Anu asks how many such cuboids will she need to make a perfect cube? Can you tell?

Raj said, Volume of cuboid is $15 \times 30 \times 15 = 3 \times 5 \times 2 \times 3 \times 5 \times 3 \times 5$

$= 2 \times \underline{3 \times 3 \times 3} \times \underline{5 \times 5 \times 5}$

Since there is only one 2 in the prime factorisation. So we need $2 \times 2$, i.e., 4 to make it a perfect cube. Therefore, we need 4 such cuboids to make a cube.

**Example 2:** Is 392 a perfect cube? If not, find the smallest natural number by which 392 must be multiplied so that the product is a perfect cube.

**Solution:** $392 = \underline{2 \times 2 \times 2} \times 7 \times 7$

The prime factor 7 does not appear in a group of three. Therefore, 392 is not a perfect cube. To make its a cube, we need one more 7. In that case

$392 \times 7 = \underline{2 \times 2 \times 2} \times \underline{7 \times 7 \times 7} = 2744$ which is a perfect cube.

| | |
|---|---|
| 2 | 216 |
| 2 | 108 |
| 2 | 54 |
| 3 | 27 |
| 3 | 9 |
| 3 | 3 |
| | 1 |

ఏదైనా ఒక సంఖ్య యొక్క ప్రతి ప్రధాన కారణాంకము దాని ఘనము ప్రధాన కారణాంకాల యొక్క లబ్ధంలో 3 సార్లు వస్తుందని గమనించండి.

> మీకు జ్ఞాపకం ఉందా
> $a^m \times b^m = (a \times b)^m$

ఏదైన సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో, ప్రతి కారణాంకము 3 సార్లు ఉన్నచో, ఆ సంఖ్య పరిపూర్ణ ఘనము అవుతుందా? దీని గురించి ఆలోచించండి. 216 ఒక పరిపూర్ణ ఘనము అగునా?

ప్రధాన కారణాంకాల లబ్ధంగా వ్రాయగా $216 = 2\times2\times2\times3\times3\times3$

ప్రతి కారణాంకము 3 సార్లు వచ్చింది. $216 = 2^3 \times 3^3 = (2\times3)^3$

$= 6^3$ ఇది పరిపూర్ణ ఘనం!

> కారణాంకాలను మూడేసి సంఖ్యల సమూహాలుగా రాయవచ్చు

729 ఒక పరిపూర్ణ ఘనమా? $729 = \underline{3 \times 3 \times 3} \times \underline{3 \times 3 \times 3}$

అవును, 729 ఒక పరిపూర్ణ ఘనమే.

ఇప్పుడు 500 ను పరీక్షిద్దాం.

500 యొక్క ప్రధాన కారణాంకాల లబ్దం $= 2 \times 2 \times \underline{5 \times 5 \times 5}$.

కనుక, 500 పరిపూర్ణ ఘన సంఖ్య కాదు.

> లబ్ధంలో 5- మూడు సార్లు వచ్చింది. అయితే 2 కేవలం రెండు సార్లు మాత్రమే వచ్చింది.

**ఉదాహరణ 1:** 243 పరిపూర్ణ ఘనమా?

**సాధన :** $243 = \underline{3 \times 3 \times 3} \times 3 \times 3$

పై ప్రధాన కారణాంక విభజనలో 3 ను త్రికములుగా వ్రాసిన తరువాత $3 \times 3$ మిగిలినది. అందువలన 243 పరిపూర్ణ ఘనం కాదు.



## ప్రయత్నించండి

క్రింది వాటిలో ఏవి పరిపూర్ణ ఘనములు?

1. 400
2. 3375
3. 8000
4. 15625
5. 9000
6. 6859
7. 2025
8. 10648

### 7.2.2 పరిపూర్ణ ఘనము కావడానికి గుణించవలసిన కనిష్ఠ సంఖ్య

రాజ్ ప్లాస్టిసిన్‌తో ఒక దీర్ఘ ఘనము తయారు చేశాడు. దాని పొడవు, వెడల్పు, ఎత్తులు వరుసగా 15సెం.మీ. 30 సెం.మీ, 15 సెం.మీ.

పరిపూర్ణ ఘనం తయారు చేయడానికి ఇటువంటి దీర్ఘఘనమలు ఎన్ని కావాలో మీరు చెప్పగలరా? అని అను అడిగింది. దానికి రాజ్, దీర్ఘఘనం ఘనపరిమాణం $= 15\times30\times15 = 3\times5\times2\times3\times5\times3\times5$

$= 2\times\underline{3\times3\times3}\times\underline{5\times5\times5}$

ఈ ప్రధాన కారణాంకాల లబ్ధంలో '2' కేవలం ఒకసారి మాత్రమే ఉంది. కావున ఇచ్చిన సంఖ్య పరిపూర్ణ ఘనము కావాడానికి $2\times2=4$ తో గుణించాలి. అందువలన పరిపూర్ణ ఘనము చేయడానికి ఇలాంటి 4 దీర్ఘ ఘనములు అవసరం అని చెప్పాడు.

**ఉదాహరణ 2:** 392 పరిపూర్ణ ఘనమా? కానిచో, ఏ కనిష్ఠ సహజ సంఖ్యతో 392 ను గుణించిన వచ్చు లబ్దము పరిపూర్ణ ఘనమగునో కనుక్కోండి.

**సాధన:** $392 = \underline{2 \times 2 \times 2} \times 7 \times 7$

ఇందులో ప్రధాన కారణాంకం 7 మూడు సార్లు లేదు. కావున, 392 పరిపూర్ణ ఘనము కాదు.

దీనిని పూర్ణ ఘనము చేయడానికి, ఇంకా ఒక 7 కావాలి.

$392 \times 7 = \underline{2 \times 2 \times 2} \times \underline{7 \times 7 \times 7} = 2744$ ఇది ఒక పరిపూర్ణ ఘనము.

Hence the smallest natural number by which 392 should be multiplied to make a perfect cube is 7.

**Example 3:** Is 53240 a perfect cube? If not, then by which smallest natural number should 53240 be divided so that the quotient is a perfect cube?

**Solution:** $53240 = \underline{2 \times 2 \times 2} \times \underline{11 \times 11 \times 11} \times 5$

The prime factor 5 does not appear in a group of three. So, 53240 is not a perfect cube. In the factorisation 5 appears only one time. If we divide the number by 5, then the prime factorisation of the quotient will not contain 5.

So, $53240 \div 5 = \underline{2 \times 2 \times 2} \times \underline{11 \times 11 \times 11}$

Hence the smallest number by which 53240 should be divided to make it a perfect cube is 5.

The perfect cube in that case is = 10648.

**Example 4:** Is 1188 a perfect cube? If not, by which smallest natural number should 1188 be divided so that the quotient is a perfect cube?

**Solution:** $1188 = 2 \times 2 \times \underline{3 \times 3 \times 3} \times 11$

The primes 2 and 11 do not appear in groups of three. So, 1188 is not a perfect cube. In the factorisation of 1188 the prime 2 appears only two times and the prime 11 appears once. So, if we divide 1188 by $2 \times 2 \times 11 = 44$, then the prime factorisation of the quotient will not contain 2 and 11.

Hence the smallest natural number by which 1188 should be divided to make it a perfect cube is 44.

And the resulting perfect cube is $1188 \div 44 = 27\ (=3^3)$.

**Example 5:** Is 68600 a perfect cube? If not, find the smallest number by which 68600 must be multiplied to get a perfect cube.

**Solution:** We have, $68600 = 2 \times 2 \times 2 \times 5 \times 5 \times 7 \times 7 \times 7$. In this factorisation, we find that there is no triplet of 5.

So, 68600 is not a perfect cube. To make it a perfect cube we multiply it by 5.

Thus, $68600 \times 5 = 2 \times 2 \times 2 \times 5 \times 5 \times 5 \times 7 \times 7 \times 7$

$= 343000$, which is a perfect cube.

Observe that 343 is a perfect cube. From Example 5 we know that 343000 is also perfect cube.

## THINK, DISCUSS AND WRITE



Check which of the following are perfect cubes. (i) 2700 (ii) 16000 (iii) 64000 (iv) 900 (v) 125000 (vi) 36000 (vii) 21600 (viii) 10000 (ix) 27000000 (x) 1000. What pattern do you observe in these perfect cubes?

కనుక 392 పరిపూర్ణ ఘనము అగుటకు గుణించవలసిన కనిష్ఠ సహజ సంఖ్య 7.

**ఉదాహరణ3:** 53240 పరిపూర్ణ ఘనమా? కానిచో, ఏ కనిష్ఠ సహజ సంఖ్యచే 53240 ను భాగించిన భాగఫలం పరిపూర్ణ ఘనం అవుతుంది?

**సాధన:** $53240 = \underline{2 \times 2 \times 2} \times \underline{11 \times 11 \times 11} \times 5$

దీనిలో ప్రధాన కారణాంకము '5' మూడు సార్లు లేదు. కనుక 53240 పరిపూర్ణ ఘనము కాదు. ప్రధాన కారణాంకాల లబ్ధంలో '5' ఒకసారి మాత్రమే ఉంది. కావున ఇచ్చిన సంఖ్యను '5' చే భాగించినచో భాగఫలపు ప్రధాన కారణాంకాల లబ్ధంలో 5 ఉండదు.

కనుక, $53240 \div 5 = \underline{2 \times 2 \times 2} \times \underline{11 \times 11 \times 11}$

53240 పరిపూర్ణ ఘనము అగుటకు భాగించవలసిన కనిష్ఠ సంఖ్య 5.

ఈ సందర్భములో పరిపూర్ణ ఘనము = 10648.

**ఉదాహరణ 4:** 1188 పరిపూర్ణ ఘనమా? కానిచో, ఏ కనిష్ఠ సహజ సంఖ్యచే 1188 ను భాగించినచో భాగఫలం పరిపూర్ణ ఘనమగును?

**సాధన:** $1188 = 2 \times 2 \times \underline{3 \times 3 \times 3} \times 11$

ప్రధాన కారణాంకాలు 2 మరియు 11లు మూడు సార్లు లేవు. కనుక, 1188 పరిపూర్ణ ఘనము కాదు. 1188 యొక్క ప్రధాన కారణాంకములలో 2 రెండు సార్లు మరియు 11 కేవలం ఒకసారి మాత్రమే ఉంది. కనుక, మనం ఇచ్చిన సంఖ్యను $2 \times 2 \times 11 = 44$ చే భాగించినచో భాగఫలపు ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 మరియు 11 ఉండవు.

అందువలన 1188 పరిపూర్ణ ఘనము అగుటకు భాగించవలసిన కనిష్ఠ సహజ సంఖ్య 44 మరియు ఫలిత పరిపూర్ణ ఘనము = $1188 \div 44 = 27$ ($=3^3$).

**ఉదాహరణ 5:** 68600 పరిపూర్ణ ఘనమేనా? కానిచో, ఏ కనిష్ఠ సహజ సంఖ్యచే గుణించిన 68600 పరిపూర్ణ ఘనమగునో కనుక్కోండి.

**సాధన:** $68600 = 2 \times 2 \times 2 \times 5 \times 5 \times 7 \times 7 \times 7$ ప్రధాన కారణాంకము 5 మూడు సార్లు లేదు.

కనుక, 68600 పరిపూర్ణ ఘనము కాదు. దీనిని పరిపూర్ణ ఘనం చేయడానికి 5 చే గుణించాలి.

అందువలన, $68600 = 2 \times 2 \times 2 \times 5 \times 5 \times 7 \times 7 \times 7$.

$= 343000$, ఇది పరిపూర్ణ ఘనము.

343 ఒక పరిపూర్ణ ఘనం అని గమనించాము. ఉదాహరణ 5 నుండి 343000 కూడా పరిపూర్ణ ఘనం అని మనము తెలుసుకున్నాం.

## ఆలోచించి, చర్చించి, రాయండి

క్రింది సంఖ్యలు పరిపూర్ణ ఘనములో కాదో పరీక్షించండి. (i) 2700 (ii) 16000 (iii) 64000 (iv) 900 (v) 125000 (vi) 36000 (vii) 21600 (viii) 10000 (ix) 27000000 (x) 1000.

ఈ పరిపూర్ణ ఘనములో ఏవిధమైన అమరికను మీరు గమనించారు?





## EXERCISE 7.1

1. Which of the following numbers are not perfect cubes?
   (i) 216 (ii) 128 (iii) 1000 (iv) 100
   (v) 46656
2. Find the smallest number by which each of the following numbers must be multiplied to obtain a perfect cube.
   (i) 243 (ii) 256 (iii) 72 (iv) 675
   (v) 100
3. Find the smallest number by which each of the following numbers must be divided to obtain a perfect cube.
   (i) 81 (ii) 128 (iii) 135 (iv) 192
   (v) 704
4. Parikshit makes a cuboid of plasticine of sides 5 cm, 2 cm, 5 cm. How many such cuboids will he need to form a cube?

## 7.3 Cube Roots

If the volume of a cube is 125 cm$^3$, what would be the length of its side? To get the length of the side of the cube, we need to know a number whose cube is 125.

Finding the square root, as you know, is the inverse operation of squaring. Similarly, finding the cube root is the inverse operation of finding cube.

We know that $2^3 = 8$; so we say that the cube root of 8 is 2.

We write $\sqrt[3]{8} = 2$. **The symbol $\sqrt[3]{\ }$ denotes 'cube-root.'**

Consider the following:

| Statement | Inference |
|---|---|
| $1^3 = 1$ | $\sqrt[3]{1} = 1$ |
| $2^3 = 8$ | $\sqrt[3]{8} = \sqrt[3]{2^3} = 2$ |
| $3^3 = 27$ | $\sqrt[3]{27} = \sqrt[3]{3^3} = 3$ |
| $4^3 = 64$ | $\sqrt[3]{64} = 4$ |
| $5^3 = 125$ | $\sqrt[3]{125} = 5$ |

| Statement | Inference |
|---|---|
| $6^3 = 216$ | $\sqrt[3]{216} = 6$ |
| $7^3 = 343$ | $\sqrt[3]{343} = 7$ |
| $8^3 = 512$ | $\sqrt[3]{512} = 8$ |
| $9^3 = 729$ | $\sqrt[3]{729} = 9$ |
| $10^3 = 1000$ | $\sqrt[3]{1000} = 10$ |

### 7.3.1 Cube root through prime factorisation method

Consider 3375. We find its cube root by prime factorisation:

$$3375 = \underline{3 \times 3 \times 3} \times \underline{5 \times 5 \times 5} = 3^3 \times 5^3 = (3 \times 5)^3$$

Therefore, cube root of 3375 = $\sqrt[3]{3375} = 3 \times 5 = 15$

Similarly, to find $\sqrt[3]{74088}$, we have,



## అభ్యాసం 7.1

1. క్రింది సంఖ్యలలో ఏవి పరిపూర్ణ ఘనములు కావు?
   (i) 216 (ii) 128 (iii) 1000 (iv) 100
   (v) 46656
2. ఏ కనిష్ట సంఖ్యచే గుణించిన ఈ క్రింది సంఖ్యలు పరిపూర్ణ ఘన సంఖ్యలు అగునో కనుగొనండి?
   (i) 243 (ii) 256 (iii) 72 (iv) 675
   (v) 100
3. ఏ కనిష్ట సంఖ్యచే భాగించిన ఈ క్రింది సంఖ్యలు పరిపూర్ణ ఘనములగునో కనుగొనండి?
   (i) 81 (ii) 128 (iii) 135 (iv) 192
   (v) 704
4. పరీక్షిత్ ప్లాస్టిసిన్‌తో 5 సెం.మీ, 2 సెం.మీ మరియు 5 సెం.మీ కొలతలు గల ఒక దీర్ఘ ఘనాన్ని తయారు చేశాడు. ఒక ఘనం చేయడానికి అతనికి అలాంటి దీర్ఘ ఘనములు ఎన్ని కావలెను?

## 7.3 ఘనమూలములు

ఒక ఘనం ఘనపరిమాణం 125 ఘ.సెం.మీ. అయిన ఆ ఘనం భుజం కొలత ఎంత ఉండవచ్చు? ఘనం భుజం కొలత పొందవలెనన్న 125 ఏ సంఖ్య యొక్క ఘనమో తెలుసుకోవలసిన అవసరం ఉంది.

వర్గమూలం కనుగొనడం వర్గమునకు విలోమ ప్రక్రియ అని మనకు తెలుసు. అదే విధంగా, ఘనమూలం కనుగొనడం ఘనమును కనుగొను ప్రక్రియకు విలోమము.

$2^3 = 8$ అని మనకు తెలుసు. కనుక 8 యొక్క ఘనమూలం 2.

$\sqrt[3]{8} = 2$ అని రాస్తాము. $\sqrt[3]{\ }$ **గుర్తు 'ఘనమూలాన్ని' సూచిస్తుంది.**

క్రింది వాటిని గమనించండి:

| ప్రవచనము | ప్రతిపాదన | ప్రవచనము | ప్రతిపాదన |
|---|---|---|---|
| $1^3 = 1$ | $\sqrt[3]{1} = 1$ | $6^3 = 216$ | $\sqrt[3]{216} = 6$ |
| $2^3 = 8$ | $\sqrt[3]{8} = \sqrt[3]{2^3} = 2$ | $7^3 = 343$ | $\sqrt[3]{343} = 7$ |
| $3^3 = 27$ | $\sqrt[3]{27} = \sqrt[3]{3^3} = 3$ | $8^3 = 512$ | $\sqrt[3]{512} = 8$ |
| $4^3 = 64$ | $\sqrt[3]{64} = 4$ | $9^3 = 729$ | $\sqrt[3]{729} = 9$ |
| $5^3 = 125$ | $\sqrt[3]{125} = 5$ | $10^3 = 1000$ | $\sqrt[3]{1000} = 10$ |

### 7.3.1 ప్రధాన కారణాంక పద్ధతిలో ఘనమూలం కనుగొనుట

3375 యొక్క ఘనమూలాన్ని ప్రధాన కారణాంక పద్ధతిన కనుగొందాం:

$$3375 = \underline{3 \times 3 \times 3} \times \underline{5 \times 5 \times 5} = 3^3 \times 5^3 = (3 \times 5)^3$$

కనుక, 3375 ఘనమూలం $= \sqrt[3]{3375} = 3 \times 5 = 15$

అదే విధంగా, $\sqrt[3]{74088}$ ను కనుగొందాం.

$$74088 = \underline{2 \times 2 \times 2} \times \underline{3 \times 3 \times 3} \times \underline{7 \times 7 \times 7} = 2^3 \times 3^3 \times 7^3 = (2 \times 3 \times 7)^3$$

Therefore, $\sqrt[3]{74088} = 2 \times 3 \times 7 = 42$

**Example 6:** Find the cube root of 8000.

**Solution:** Prime factorisation of 8000 is $\underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{5 \times 5 \times 5}$

So, $\sqrt[3]{8000} = 2 \times 2 \times 5 = 20$

**Example 7:** Find the cube root of 13824 by prime factorisation method.

**Solution:**

$$13824 = \underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{3 \times 3 \times 3} = 2^3 \times 2^3 \times 2^3 \times 3^3.$$

Therefore, $\sqrt[3]{13824} = 2 \times 2 \times 2 \times 3 = 24$

## THINK, DISCUSS AND WRITE



State true or false: for any integer $m$, $m^2 < m^3$. Why?

### 7.3.2 Cube root of a cube number

If you know that the given number is a cube number then following method can be used.

**Step 1** Take any cube number say 857375 and start making groups of three digits starting from the right most digit of the number.

| 857 | 375 |
|---|---|
| ↓ | ↓ |
| second group | first group |

We can estimate the cube root of a given cube number through a step by step process.

We get 375 and 857 as two groups of three digits each.

**Step 2** First group, i.e., 375 will give you the one's (or unit's) digit of the required cube root.

The number 375 ends with 5. We know that 5 comes at the unit's place of a number only when it's cube root ends in 5.

So, we get 5 at the unit's place of the cube root.

**Step 3** Now take another group, i.e., 857.

We know that $9^3 = 729$ and $10^3 = 1000$. Also, $729 < 857 < 1000$. We take the one's place, of the smaller number 729 as the ten's place of the required cube root. So, we get $\sqrt[3]{857375} = 95$.

**Example 8:** Find the cube root of 17576 through estimation.

**Solution:** The given number is 17576.

**Step 1** Form groups of three starting from the rightmost digit of 17576.

$$74088 = \underline{2 \times 2 \times 2} \times \underline{3 \times 3 \times 3} \times \underline{7 \times 7 \times 7} = 2^3 \times 3^3 \times 7^3 = (2 \times 3 \times 7)^3$$

అందువలన, $\sqrt[3]{74088} = 2 \times 3 \times 7 = 42$

**ఉదాహరణ 6:** 8000 యొక్క ఘనమూలాన్ని కనుగొనుము?

**సాధన:** 8000 యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధం= $\underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{5 \times 5 \times 5}$

కావున, $\sqrt[3]{8000} = 2 \times 2 \times 5 = 20$

**ఉదాహరణ 7:** 13824 యొక్క ఘనమూలాన్ని ప్రధాన కారణాంక పద్ధతిన కనుగొనుము?

**సాధన:**

$$13824 = \underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{2 \times 2 \times 2} \times \underline{3 \times 3 \times 3} = 2^3 \times 2^3 \times 2^3 \times 3^3.$$

అందువలన, $\sqrt[3]{13824} = 2 \times 2 \times 2 \times 3 = 24$

## ఆలోచించి, చర్చించి, రాయండి

$m$ ఏదైనా ఒక పూర్ణ సంఖ్య అయినచో $m^2 < m^3$ అగును. ఇది సత్యమా లేదా అసత్యమా తెల్పండి. ఎందుకు?



### 7.3.2 ఘన సంఖ్యల ఘనమూలం

ఇచ్చిన సంఖ్య పరిపూర్ణ ఘన సంఖ్య అని మీకు తెలిసినచో, దాని ఘనమూలాన్ని అంచనా వేయుటలో దిగువ విధానాన్ని ఉపయోగించవచ్చు.

**సోపానం 1** ఏదైన ఒక ఘన సంఖ్య 857375 ను తీసుకుందాం. దీని అంకెలను కుడి వైపు నుండి (అనగా ఒకట్ల స్థానము నుండి) ప్రారంభించి మూడు అంకెలు ఉండునట్లు సమూహములుగా విభజించాలి.

| 857 | 375 |
|---|---|
| ↓ | ↓ |
| రెండవ సమూహము | మొదటి సమూహము |

ఇచ్చిన ఘన సంఖ్య యొక్క ఘనమూలాన్ని వివిధ సోపాన ప్రక్రియల ద్వారా మనము అంచనా వేయవచ్చు.

ప్రతి దానిలో మూడు అంకెలు గల రెండు సమూహాలు 375 మరియు 857లను మనం పొంది ఉన్నాము.

**సోపానం 2** మొదటి సమూహం 375 నుండి మనకు కావలసిన ఘనమూలము యొక్క ఒకట్ల స్థానంలోని అంకె లభిస్తుంది. 375 లోని చివరి అంకె 5. ఒక సంఖ్య యొక్క ఒకట్ల స్థానంలో 5 ఉన్నచో, ఆ సంఖ్య యొక్క ఘనమూలం ఒకట్ల స్థానములో కూడా 5 ఉంటుందని మనకు తెలుసు.

కనుక, ఇచ్చిన సంఖ్య యొక్క ఘనమూలంలోని ఒకట్ల స్థానంలోని అంకె 5.

**సోపానం 3** ఇప్పుడు రెండవ సమూహము 857 ను తీసుకుందాం.

$9^3 = 729$ మరియు $10^3 = 1000$ అని మనకు తెలుసు. ఇంకా $729 < 857 < 1000$. కనిష్ట సంఖ్య 729 లోని ఒకట్ల స్థానంలోని అంకె, కావలసిన ఘనమూలంలో పదుల స్థానంగా తీసుకుంటాము. $\sqrt[3]{857375} = 95$. (ఈ పద్ధతి కొన్ని సందర్భాలలో మాత్రమే సరైనది).

**ఉదాహరణ 8:** 17576 యొక్క ఘనమూలాన్ని అంచనా విధానం ద్వారా కనుగొనుము.

**సాధన:** ఇచ్చిన సంఖ్య 17576

**సోపానం 1** ఇచ్చిన సంఖ్య 17576 లో ఒకట్ల స్థానముతో మొదలు పెట్టి మూడు అంకెలు

17 576. In this case one group i.e., 576 has three digits whereas 17 has only two digits.

**Step 2** Take 576.

The digit 6 is at its one's place.

We take the one's place of the required cube root as 6.

**Step 3** Take the other group, i.e., 17.
Cube of 2 is 8 and cube of 3 is 27. 17 lies between 8 and 27.
The smaller number among 2 and 3 is 2.

The one's place of 2 is 2 itself. Take 2 as ten's place of the cube root of 17576.

Thus, $\sqrt[3]{17576} = 26$ (Check it!)

## EXERCISE 7.2

1. Find the cube root of each of the following numbers by prime factorisation method.

   (i) 64 (ii) 512 (iii) 10648 (iv) 27000
   (v) 15625 (vi) 13824 (vii) 110592 (viii) 46656
   (ix) 175616 (x) 91125

2. State true or false.
   (i) Cube of any odd number is even.
   (ii) A perfect cube does not end with two zeros.
   (iii) If square of a number ends with 5, then its cube ends with 25.
   (iv) There is no perfect cube which ends with 8.
   (v) The cube of a two digit number may be a three digit number.
   (vi) The cube of a two digit number may have seven or more digits.
   (vii) The cube of a single digit number may be a single digit number.

3. You are told that 1,331 is a perfect cube. Can you guess without factorisation what is its cube root? Similarly, guess the cube roots of 4913, 12167, 32768.

## WHAT HAVE WE DISCUSSED?

1. Numbers like 1729, 4104, 13832, are known as Hardy – Ramanujan Numbers. They can be expressed as sum of two cubes in two different ways.

2. Numbers obtained when a number is multiplied by itself three times are known as **cube numbers**. For example 1, 8, 27, ... etc.

3. If in the prime factorisation of any number each factor appears three times, then the number is a perfect cube.

4. The symbol $\sqrt[3]{\ }$ denotes cube root. For example $\sqrt[3]{27} = 3$.

ఉండునట్లు సమూహాలుగా విభజించుము.

17 576. ఈ సందర్భములో మొదటి సమూహము 576లో మూడు అంకెలు ఉన్నాయి. కానీ రెండవ సమూహము 17 లో రెండు అంకెలు మాత్రమే ఉన్నాయి.

**సోపానం 2** 576 ను తీసుకొనుము.

ఒకట్ల స్థానంలోని అంకె 6.

ఘనమూలం ఒకట్ల స్థానంలోని అంకెను 6 గా తీసుకుంటాం.

**సోపానం 3** రెండవ సమూహము 17 ను తీసుకొనుము.

2 యొక్క ఘనం 8 మరియు 3 యొక్క ఘనం 27. 8 మరియు 27 మధ్యలో 17 ఉండును.

2 మరియు 3 లలో కనిష్ఠ సంఖ్య 2.

2 యొక్క ఒకట్ల స్థానంలోని అంకె కూడా 2, కావున 17526 ఘనమూలం యొక్క పదుల స్థానంలో 2 ను తీసుకుంటాం.

ఆవిధంగా, $\sqrt[3]{17576} = 26$ (సరిచూడండి!)

## అభ్యాసం 7.2

1. ప్రధాన కారణాంక పద్ధతి ద్వారా దిగువ సంఖ్యల ఘన మూలాలను కనుగొనండి.

   (i) 64 (ii) 512 (iii) 10648 (iv) 27000

   (v) 15625 (vi) 13824 (vii) 110592 (viii) 46656

   (ix) 175616 (x) 91125

2. సత్యమో అసత్యమో తెల్పండి.

   (i) బేసి సంఖ్య యొక్క ఘనము సరి సంఖ్య

   (ii) ఒక పరిపూర్ణ ఘనం చివరి రెండు సున్నాలతో అంతము కాదు.

   (iii) ఒక సంఖ్య యొక్క వర్గము 5తో అంతం అయినచో దాని ఘనము 25 తో అంతం అవుతుంది.

   (iv) 8తో అంతం అగు పరిపూర్ణ ఘన సంఖ్య లేదు.

   (v) రెండంకెల సంఖ్య ఘనము మూడు అంకెల సంఖ్య అవ్వవచ్చు.

   (vi) రెండంకెల సంఖ్య ఘనములో 7 లేదా అంతకంటే ఎక్కువ అంకెలు ఉండవచ్చు.

   (vii) ఒక ఒక అంకె సంఖ్య యొక్క ఘనం కూడా ఒక అంకె సంఖ్య అవ్వవచ్చు.

